సూర్య
17వ వసంతంలోకి...
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

సోమవారం | 15 ఏప్రిల్ 2024 | విజయవాడ

సంపుటి 17 | సంచిక 170
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...
APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, చైత్ర మాసం శుద్ధ సప్తమి మ.3.48, పునర్వసు పూర్తి వర్జ్యం సా.5.38 నుంచి 7.18 వరకు
రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు, దుర్ముహూర్తం మ.12.24 నుంచి 1.14 వరకు తిరిగి 2.53 నుంచి 3.43

## సామాన్యుడిపై ఎన్డీయే
# వరాలజల్లు

- 2047 నాటికి వికసిత భారత్ థీమ్‌తో బీజేపీ సంకల్ప పత్ర
- విడుదల చేసిన ప్రధాని మోడీ
- 14 అంశాలతో రాజ్ నాథ్ సింగ్ నేతృత్వంలో రూపకల్పన
- ఐదేళ్లు ఉచిత రేషన్, ముద్ర లోన్ రూ.20 లక్షలకు పెంపు
- పేదలకు మరో 3 కోట్ల ఇళ్ల నిర్మాణం
- పైప్‌లైన్ ద్వారా ఇంటింటికీ వంట గ్యాస్




వివరాలు-6లో

*త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలు 2024కు గానూ భారతీయ జనతా పార్టీ కీలకమైన నాలుగు అంశాల ఆధారంగా మేనిఫెస్టో సంకల్ప పత్రను తయారు చేసినట్లు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. అన్నదాత, నారీశక్తి గరీబ్, యువశక్తిని దృష్టిలో ఉంచుకొని బీజేపీ మేనిఫెస్టో రూపొందించింది. మోదీ గ్యారెంటీ, 2047 నాటికి వికసిత భారత్ థీమ్ తో మొత్తం 14 అంశాలతో మేనిఫెస్టోను రూపొందించారు. కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ నేతృత్వంలోని 27 మంది సభ్యుల కమిటీ ఈ సంకల్ప పత్రాన్ని విడుదల చేశారు.*

## రాహుల్ గాంధీ
# రాయల్ మెజీషియన్
### ఇండియా కూటమిది బాధ్యత లేని మేనిఫెస్టో

- ఆ మేనిఫెస్టోతో దేశం దివాళా తీయడం ఖాయం
- దేశం తగులబడుతోందంటూ కాంగ్రెస్ బెదిరిస్తోంది
- హొసంగాబాద్ ఎన్నికల ర్యాలీలో ప్రధాని మోడీ విసుర్లు
- మరోమారు అధికారం అందగానే దక్షిణ భారతావనిలో బులెట్ రైళ్లు
- దేశంలోని ప్రతి మూలకూ వందేభారత్ రైలు సర్వీసుల విస్తరణ




6లో



## ఇజ్రాయేల్‌కు కవచంలా మేమున్నాం

- అన్ని రకాలుగా అండగా నిలుస్తామన్న అమెరికా
- ఇరాన్ డ్రోన్, బాలిస్టిక్ క్షిపణుల దాడుల వేళ బైడెన్ ప్రకటన
- 70కిపైగా డ్రోన్లను కూల్చేసిన అగ్రరాజ్యం

వివరాలు-6లో

## సీఎం రమేశ్‌కు ఢిల్లీ బాగా తెలుసు

- అవతలి వ్యక్తికి ఢిల్లీ వీధులు చూడాలంటే ఐదేళ్లు పడుతుంది
- విశాఖ జిల్లా పాయకరావుపేటలో ప్రజాగళం సభ
- హాజరైన చంద్రబాబు
- అనకాపల్లి ఎంపీగా సీఎం రమేశ్‌ను, పాయకరావుపేట నుంచి అనితను గెలిపించాలని పిలుపు



2లో

సూర్య వెబ్‌సైట్
సూర్య ఈ - పేపర్

## బాబుపైకి రాయి విసిరిన
# ఆగంతుకుడు

- విశాఖపట్నంలో చంద్రబాబు పర్యటన
- గాజువాకలో చంద్రబాబు ప్రజాగళం సభ
- వాహనం వెనుక నుంచి చంద్రబాబుపైకి రాయి విసిరిన ఆగంతుకుడు
- రాయి విసిరిన వ్యక్తి కోసం పోలీసుల గాలింపు

టీడీపీ అధినేత చంద్రబాబు గాజువాక ప్రజాగళం సభలో ప్రసంగిస్తుండగా అనూహ్య సంఘటన చోటుచేసుకుంది. ఓ వ్యక్తి ప్రజాగళం వాహనం వెనుక వైపు నుంచి చంద్రబాబుపైకి రాయి విసిరి పారిపోయాడు. రాయి విసిరిన ఆగంతుకుడి కోసం పోలీసులు గాలిస్తున్నారు. దీనిపై చంద్రబాబు స్పందించారు.



2లో

## దార్శనికుడు
# అంబేద్కర్



6లో

- దేశ భవిష్యత్తును ముందే ఊహించిన ప్రపంచ మేధావి
- వినుతికెక్కిన భారత రాజ్యాంగ ఘనత
- తెలంగాణ రాష్ట్ర జవజీవానికి స్ఫూర్తి నింపిన రాజ్యాంగం : రేవంత్ రెడ్డి

## రంగంలోకి దిగిన
# క్లూస్ టీమ్

- సీఎం జగన్‌పై రాయిదాడి అక్కడి నుంచే?
- వివేకానంద స్కూల్ బిల్డింగ్ మీద నుంచి దాడి జరిగి ఉండొచ్చని అనుమానాలు
- సీసీ ఫుటేజీలను పరిశీస్తున్న పోలీసులు
- పలువురు అనుమానితులను పరిశీలిస్తున్నట్టుగా సమాచారం

ఏపీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై శనివారం రాత్రి విజయవాడలో జరిగిన రాయిదాడి ఘటనపై దర్యాప్తును పోలీసులు ముమ్మరం చేశారు. క్లూస్ టీమ్ రంగంలోకి దిగింది.



2లో

## అంతా ఇంతే!




ఎందుకైనా మంచిది ప్రచారానికి హెల్మెట్ పెట్టుకొని వెళ్లండి

## ఆర్థిక భారం
# లేకుండా వైద్యసేవలు

- దశలవారీగా యూనివర్సల్ హెల్త్ కేర్ విధానం అమల్లోకి తెస్తాం
- ఖాళీగా ఉన్న డాక్టర్లు, వైద్యసిబ్బంది పోస్టులను భర్తీచేస్తాం
- డాక్టర్లతో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ ముఖాముఖి

రాష్ట్రంలో ప్రతి పౌరుడికి ఆర్థిక భారం పడకుండా, మెరుగైన వైద్యసౌకర్యం కల్పించాలన్నది తెలుగుదేశం పార్టీ విధానం. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దశలవారీగా యూనివర్సల్ హెల్త్ కేర్ విధానాన్ని అమల్లోకి తెస్తామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు.



2లో

## మాపై విమర్శలా?



6లో

- విద్యుత్ వ్యవస్థలో అల్లకల్లోలం
- చేవెళ్ల సభలో కేసీఆర్ పచ్చి అబద్ధాలు
- ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విమర్శ

విద్యుత్ రంగాన్ని భ్రష్టు పట్టించిన కేసీఆర్.. చేవెళ్ల సభలో పచ్చి అబద్ధాలు మాట్లాడారని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విమర్శించారు.

## సీబీఐ ఆఫీస్‌లో కేటీఆర్

- కవితను కలిసేందుకు సీబీఐ కార్యాలయానికి చేరుకున్న కేటీఆర్, భర్త అనిల్ కుమార్
- ఢిల్లీ లిక్కర్ స్కాంలో కవితకు సీబీఐ కస్టడీ
- ఈ నెల 15 వరకు కవితను విచారించనున్న సీబీఐ
- న్యాయవాది, కుటుంబ సభ్యులను కలిసేందుకు కవితకు కోర్టు అనుమతి

మద్యం కుంభకోణంలో అరెస్టయిన సోదరి, ఎమ్మెల్సీ కవిత కోసం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ ఢిల్లీ వెళ్లారు. సీబీఐ ప్రధాన కార్యాలయంలో కవితను కలిశారు. కవితను కలిసిన వారిలో కేటీఆర్ తో పాటు కవిత భర్త, న్యాయవాది మోహిత్ రావు ఉన్నారు. కవితను కేటీఆర్ ఎందుకు కలిశారో తెలియరాలేదు.



6లో



● సింగ్ నగర్ వద్ద రాయితో దాడి... సీఎం జగన్ కంటి పైభాగంలో గాయం ● చేతితో విసిరి ఉంటే రాయి అంత బలంగా తగలదన్న సజ్జల

# రాయి కొంచెం పక్కకి తగిలి ఉంటే ప్రాణం పోయేది : సజ్జల

అమరావతి నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : సీఎం జగన్ పై గత రాత్రి విజయవాడ సింగ్ నగర్ వద్ద రాయితో దాడి జరగడం, సీఎం జగన్ కు ఎడమ కంటి పై భాగంలో గాయం కావడం తెలిసిందే. దీనిపై రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి స్పందించారు. రాయి చేతితో విసిరి ఉంటే అంత బలంగా తగలదని, బహుశా ఎయిర్ గన్ వంటిది ఉపయోగించి ఉంటారన్న అనుమానాలు కలుగుతున్నాయని అన్నారు. రాయి కొంచెం పక్కకి తగిలి ఉంటే ప్రాణం పోయేది... కొంచెం కిందికి తగిలి ఉంటే కన్ను పోయేది అని సజ్జల తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఏదేమైనా, ఇది ఆకతాయిలు చేసిన పని మాత్రం కాదని, పక్కా ప్లాన్ తో చేసిన హత్యాయత్నం అని ఆరోపించారు. కానీ, టీడీపీ నేతలు ఇదంతా డ్రామా అంటున్నారని, భద్రతా వైఫల్యం అని పచ్చ మీడియా అంటోందని మండిపడ్డారు. వారు కడుపుకు అన్నం తింటున్నారా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం జగన్ చేపట్టిన మేమంతా సిద్ధం బస్సు యాత్రతో టీడీపీ దిక్కుతోచని స్థితిలో పడిపోయిందని, అందుకే చంద్రబాబు కొట్టండి అంటూ రెచ్చగొట్టే ధోరణిలో మాట్లాడుతున్నారని సజ్జల విమర్శించారు. చంద్రబాబు అల్లర్లు ఎలా సృష్టిస్తారో దగ్గుబాటి వెంకటేశ్వరరావు ఒక పుస్తకంలో రాశారని వివరించారు. సానుభూతి కోసం ప్రయత్నించాల్సిన అవసరం జగన్ కు లేదని, గతంలో అలిపిరి ఘటన తర్వాత చంద్రబాబు సానుభూతి కోసం ఎలా నటించాడన్నది ఇంకా ఎవరూ మర్చిపోలేదని అన్నారు.

# ఆర్థిక భారం లేకుండా వైద్యసేవలు

● దశలవారీగా యూనివర్సల్ హెల్త్ కేర్ విధానం అమల్లోకి తెస్తాం ● ఖాళీగా ఉన్న డాక్టర్లు, వైద్యసిబ్బంది పోస్టులను భర్తీచేస్తాం

● డాక్టర్లతో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ ముఖాముఖి

అమరావతి నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : రాష్ట్రంలో ప్రతి పౌరుడికి ఆర్థిక భారం పడకుండా, మెరుగైన వైద్యసౌకర్యం కల్పించాలన్నది తెలుగుదేశం పార్టీ విధానం. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దశలవారీగా యూనివర్సల్ హెల్త్ కేర్ విధానాన్ని అమల్లోకి తెస్తామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. ఇందుకోసం ఇతర దేశాలు, పొరుగురాష్ట్రాల్లో హెల్త్ కేర్ విధానాలను అధ్యయనం చేసిన మెరుగైన వైద్యసేవలను ప్రజలకు అందుబాటులోకి తెస్తామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా వైద్యులు ఎదుర్కొంటున్న సమస్యలపై వారితో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా యువనేత లోకేష్ ఆదివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ డాక్టర్లు అహర్నిశలు ప్రజలకు సేవలందిస్తున్నారు. కరోనా సమయంలో డాక్టర్లు ప్రాణాలకు తెగించి ప్రజలకు అద్భుతమైన సేవలందించారు, ఎపికి కరోనాతోపాటు జగనోరా వైరస్ వచ్చింది. జగన్ విధ్వంసక విధానాలు కళ్లారా చూశాం. ఈ ప్రభుత్వం వల్ల అన్నివర్గాలు తీవ్రంగా నష్టపోయాయి. ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ పేరును హఠాత్తుగా మార్పుచేశారు. రాజశేఖర్ రెడ్డికి కూడా ఎన్టీఆర్ అంటే గౌరవం. జగన్ మాత్రం కక్షపూరితంగా వ్యవహరించి పేరు మార్చేశారు. హెల్త్ యూనివర్సిటీ నిధులను పక్కదారి పట్టించారు. జగన్ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కింద 1400కోట్ల బకాయిలు పెట్టింది. వాలంటీర్లతో మెసేజ్ లు పెట్టి మరీ ఆసుపత్రుల యాజమాన్యాలను ఇబ్బంది పెట్టడం దారుణం. కరోనా సమయంలో మాస్క్ అడిగినందుకు డాక్టర్ సుధాకర్ ను వేధించి చంపారు. ఎయిమ్స్ లో కనీసం తాగునీటి పైప్ లైన్ వేయలేని అసమర్థ ప్రభుత్వమిది.

***కేరళ తరహాలో నర్సింగ్ విద్యను ప్రోత్సహిస్తాం!***

ప్రజలకు ఆరోగ్యంపై చైతన్యం తీసుకువస్తాం. కేరళ తరహాలో నర్సింగ్ విద్యను ప్రోత్సహిస్తాం. మహిళల ఉన్నత విద్యాభ్యాసం, స్కిల్ అప్ గ్రేడేషన్ కి కలలకు రెక్కల పేరుతో వడ్డీలేని రుణాలు అందించాలని నిర్ణయించాం. ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీరు అందిస్తాం. ఎన్నివేల కోట్లయినా ఫర్వాలేదు. రాష్ట్రవ్యాప్తంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణం చేపడతాం. ఆసుపత్రుల నిర్వహణ భారం పెరిగిపోయింది. అధికారంలోకి వచ్చాక అయిదేళ్లు కరెంటు ఛార్జీలు పెంచం, రెన్యువబుల్ ఎనర్జీని ప్రోత్సహించి కరెంటు ఛార్జీలు తగ్గించడానికి చర్యలు తీసుకుంటాం. గత ప్రభుత్వ హయాంలో విశాఖకు మెడికల్ డివైజ్ మ్యానుఫ్యాక్చరింగ్ పరిశ్రమలను తీసుకొచ్చాం. కల్తీమద్యం అత్యంత ప్రమాదకరమైంది. లివర్ సిరోసిస్ బారిన పడుతున్నారు. గంజాయి విపరీతంగా పెరిగిపోయింది. సిఎం ఇంటిచుట్టూ గంజాయి విచ్చలవిడిగా లభిస్తోంది. గంజాయివల్ల ఒకతరం నాశనమవుతోంది. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మొదటి వందరోజుల్లో అరికడతాం. ప్రపంచవ్యాప్తంగా తెలుగుప్రజలు నెం.1గా ఉండాలన్నదే టిడిపి లక్ష్యం. ఆ దిశగా మా కృషి నిరంతరం కొనసాగుతూనే ఉంటుంది. ఈ ఎన్నికల్లో ప్రతి ఓటు కీలకమైంది. ప్రజలను చైతన్యవంతం చేయడంలో డాక్టర్లది కీలకపాత్ర వహించాలి. మా ప్రథమ ప్రాధాన్యత ఉద్యోగాల కల్పన. 20లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యానికి చేరకుంటే ఎపి ఎకానమీ రెండున్నర రెట్లు పెరుగుతుంది. రాష్ట్రాన్నిట్రలియన్ డాలర్ ఎకానమీ తీర్చిదిద్దాలన్నది మా సంకల్పం. ఈ లక్ష్యానికి చేరుకోగలిగితే కోటి ఉద్యోగాలు లభిస్తాయి, తద్వారా ప్రజలకు మెరుగైన విద్య, వైద్యసౌకర్యాలు కల్పించడానికి అవకాశమేర్పడుతుందని లోకేష్ తెలిపారు.

***హెల్త్ బడ్జెట్ పెంచేందుకు చర్యలు తీసుకోండి***

ఐఎంఎ ఎలక్ట్ ప్రెసిడెంట్ డాక్టర్ నందకిషోర్ మాట్లాడుతూ యూనివర్సల్ హెల్త్ కవరేజి సౌకర్యం కల్పించాలన్నారు. హెల్త్ బడ్జెట్ ను పెంచాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ పేరు మార్చడం విచారకరం. 300 కట్ల వర్సిటీ నిధులు దారిమళ్లించారు. రాష్ట్రంలో వ్యవస్థలన్నీ భ్రష్టు పట్టిపోయాయి. ప్రభుత్వాల మీద నమ్మకం పోయే పరిస్థితి నెలకొంది. 1500 కోట్ల ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించకుండా ఇబ్బంది పెడుతున్నారన్నారు. టిడిపి డాక్టర్ సెల్ అధ్యక్షుడు డాక్టర్ శివప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో అయిదేళ్లుగా ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందని ఆందోళన వ్యక్తంచేశారు. తెలుగుదేశం పార్టీ విద్య, వైద్యం, ఉపాధి రంగాలకు ప్రాధాన్యత నిస్తోందని చెప్పారు. రాష్ట్రం ఏవిధంగా నష్టపోయిందో డాక్టర్లు ప్రజలను చైతన్యవంతం చేయాలని డాక్టర్ శ్రీదేవి విజ్ఞప్తిచేశారు. ఇండియన్ డెంటల్ అసోసియేషన్ రాష్ట్రశాఖ కార్యదర్శి డాక్టర్ అజయ్ బెనర్జీ మాట్లాడుతూ యువడాక్టర్లకు భరోసా కల్పించాలని కోరారు. ఈ జూమ్ సమావేశంలో డాక్టర్ రాకేష్, డాక్టర్ సురేష్, డాక్టర్ రవిరామ్, డాక్టర్ నూతక్కి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

***యువనేత దృష్టికి డాక్టర్ల సమస్యలు***

ఈ సందర్భంగా పలువురు వైద్యులు వారు ఎదుర్కొంటున్న సమస్యలను లోకేష్ దృష్టికి తెచ్చారు. డాక్టర్ కొండమూరి సత్యనారాయణ (కాకినాడ) మాట్లాడుతూ 80శాతానికి పైగా ప్రజలకు సేవలందిస్తున్న చిన్న, మధ్యతరహా ఆసుపత్రుల లైసెన్సింగ్ విధానాన్ని సరళీకరించాలని కోరారు. ప్రతి ఆసుపత్రి నుంచి 10వేలనుంచి 50వేలవరకు చెత్తపన్ను పేరుతో భారం మోపుతున్నారన్నారు. డాక్టర్ సిరాజ్ (నెల్లూరు) మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలల్లో పారామెడిక్, నర్సింగ్ సిబ్బంది కొరత అధికంగా ఉంది. ప్రభుత్వ మెడికల్ కాలేజిల్లో ఫ్యాకల్టీ కొరత అధికంగా ఉంది. స్పెషలిస్ట్ డాక్టర్లు, పారా మెడికల్ సిబ్బంది నియామకం చేపట్టాలని కోరారు. డాక్టర్ రాజకుమార్ (ఏలూరు) మాట్లాడుతూ కోవిడ్ పాండమిక్ సెకండ్ వేవ్ లో వైద్యంపై అవగాహన లేని ఐఎఎస్ ల జోక్యం కారణంగా అధిక ప్రాణనష్టం జరిగింది. వైద్యశాఖ అడ్మినిస్ట్రేటివ్ పోస్టులకు ఎంబిబిఎస్ విద్యార్హత ఉన్నవారిని నియమించాలని సూచించారు. డాక్టర్ చంద్రహాస్ (విజయవాడ) మాట్లాడుతూ అల్పాదాయ వర్గాలకు ఆయుష్మాన్ భారత్, ఆరోగ్యశ్రీ ఉన్నాయి. మధ్యతరగతి ప్రజల హెల్త్ కేర్ కోసం ప్రత్యేక ఇన్సూరెన్స్ అమలు చేయాలని విజ్ఞప్తిచేశారు. నారా లోకేష్ స్పందిస్తూ ఇతర రాష్ట్రాల్లో విధానాలను అధ్యయనం చేసి సులభతరమైన లైసెన్సింగ్ విధానం తెస్తామని చెప్పారు. ఆసుపత్రుల్లో ఖాళీగా ఉన్నస్పెషలిస్టు వైద్యులు, సిబ్బంది పోస్టులను భర్తీచేస్తామని తెలిపారు. డాక్టర్లకు ఎటువంటి వేధింపులు లేకుండా స్వేచ్ఛగా సేవచేసే అవకాశం కల్పిస్తామని భరోసా ఇచ్చారు.

***లోకేష్ సమక్షంలో బెజవాడ నేతలు చేరిక***

జగన్ అరాచక పాలనలో ధ్వంసమైన రాష్ట్ర పునర్నిర్మాణం కోసం అందరూ కలసి రావాలన్న టిడిపి అధినేత చంద్రబాబునాయుడు పిలుపుతో వివిధవర్గాల నుంచి పెద్దఎత్తున స్పందన లభిస్తోంది. విజయవాడ నగరానికి చెందిన ప్రముఖులు చెన్నుపాటి శ్రీనివాస్, పరమేష్ (పెనమలూరు)లు టిడిపి ఎంపి అభ్యర్థి కేశినేని చిన్ని నేతృత్వంలో ఆదివారం మధ్యాహ్నం టిడిపిలో చేరారు. ఉండవల్లి నివాసంలో వారిద్దరికీ యువనేత లోకేష్ పసువు కండువాకప్పి సాదరంగా ఆహ్వానించారు. రాష్ట్ర భవిష్యత్ కోసం కలసి వచ్చే నాయకులందరికీ టిడిపి ద్వారాలు తెరిచే ఉంటాయని లోకేష్ పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో విజయవాడ నగరంలో పార్టీ విజయం కోసం పనిచేయాలని, ఎన్నికల తర్వాత తగిన గుర్తింపునిస్తామని చెప్పారు.





# బాబుపై కూడా రాళ్ల దాడి

● విశాఖపట్నంలో చంద్రబాబు పర్యటన ● గాజువాకలో చంద్రబాబు ప్రజాగళం సభ

● వాహనం వెనుక నుంచి చంద్రబాబుపైకి రాయి విసిరిన ఆగంతుకుడు ● రాయి విసిరిన వ్యక్తి కోసం పోలీసుల గాలింపు

గాజువాక నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : టీడీపీ అధినేత చంద్రబాబు గాజువాక ప్రజాగళం సభలో ప్రసంగిస్తుండగా అనూహ్య సంఘటన చోటుచేసుకుంది. ఓ వ్యక్తి ప్రజాగళం వాహనం వెనుక వైపు నుంచి చంద్రబాబుపైకి రాయి విసిరి పారిపోయాడు. రాయి విసిరిన ఆగంతుకుడి కోసం పోలీసులు గాలిస్తున్నారు. దీనిపై చంద్రబాబు స్పందించారు. నిన్న సీఎం జగన్ పై చీకట్లో గులకరాయి పడిందని, ఇవాళ తనపై కరెంటు ఉన్నప్పుడే రాయి పడిందని అన్నారు. గంజాయి బ్యాచ్, బ్లేడ్ బ్యాచ్ రాళ్లు వేస్తున్నారని చంద్రబాబు ఆరోపించారు. విజయవాడలో జరిగిన డ్రామా గురించి కూడా తేలుస్తా అని హెచ్చరించారు. ఇవాళ తెనాలిలో పవన్ కల్యాణ్ పై కూడా చేతకాని పిరికిపందులు రాళ్లు వేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఎన్నికలప్పుడు నాపై కూడా రాళ్లు వేశారు అని చంద్రబాబు వెల్లడించారు. నిన్న జగన్ సభ సమయంలో కరెంట్ పోయింది. సీఎం సభలో కరెంట్ పోతే ఎవరు బాధ్యత వహించాలి? జగన్ ఒకప్పుడు కోడికత్తి డ్రామా ఆడారు. బాబాయ్ హత్యను నాపైకి నెట్టాలని ప్రయత్నించారు అంటూ చంద్రబాబు ధ్వజమెత్తారు. కాగా రాయి పడడంతో చంద్రబాబు ప్రసంగం ఆపారు. వాళ్లు దొరికితే తరిమి తరిమి కొడతారు అంటూ హెచ్చరించారు. పోలీసులు ప్రజాగళం వాహనం వెనుక వైపునకు వెళ్లి వెదుకుతుండగా, దొరికాడా లేదా అని చంద్రబాబు అడిగారు. క్లేమోర్ మైన్స్ కే భయపడలేదు... ఈ రాళ్లకు భయపడతానా? అని వ్యాఖ్యానించారు.





# రంగంలోకి దిగిన క్లూస్ టీమ్

● దాడి జరిగింది అక్కడి నుంచే? ● వివేకానంద స్కూల్ బిల్డింగ్ మీద నుంచి దాడి జరిగి ఉండొచ్చని అనుమానాలు ● సీసీ ఫుటేజీలను పరిశీస్తున్న పోలీసులు ● పలువురు అనుమానితులను పరిశీలిస్తున్నట్టుగా సమాచారం

అమరావతి నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఏపీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై శనివారం రాత్రి విజయవాడలో జరిగిన రాయిదాడి ఘటనపై దర్యాప్తును పోలీసులు ముమ్మరం చేశారు. క్లూస్ టీమ్ రంగంలోకి దిగింది. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం అజిత్ సింగ్ నగర్‌లోని వివేకానంద స్కూల్ దగ్గర ఈ దాడి జరగడంతో స్కూల్ బిల్డింగ్ పైనుంచి దాడి జరిగి ఉండొచ్చని పోలీసులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చినట్టు తెలుస్తోంది. ఈ మేరకు ఘటనా స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఆ ప్రాంతంలో అమర్చిన సీసీఫుటేజ్‌లను చెక్ చేస్తున్నారు. కాగా వివేకానంద స్కూల్‌కు, గంగానమ్మ గుడికి మధ్య ఉన్న చెట్ల ప్రాంతం నుంచి దాడి చేసి ఉండొచ్చని అనుమానిస్తున్నారు. కుడివైపు ఇళ్లు ఉండడంతో ఎడమవైపు ఉన్న స్కూల్, గంగానమ్మ గుడి మధ్య ప్రాంతాన్ని ఎంచుకొని ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు. రాత్రి సమయం కావడంతో నిందితుడు ఎవరికీ కనిపించలేదు. 30 అడుగుల దూరం నుంచి ఆగంతకుడు దాడి చేసి ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. మరోవైపు పలువురు అనుమానితులను పోలీసులు విచారిస్తున్నారని తెలుస్తోంది. ఘటనా స్థలంలో వేలిముద్రలు కూడా సేకరించినట్టు తెలుస్తోంది.కాగా వైద్యుల సూచన మేరకు సీఎం జగన్ శనివారం రాత్రి హాస్పిటల్‌లో చేరి చికిత్స తీసుకున్నారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

## జగన్‌కు శ్రీలంక అధ్యక్షుడికి పట్టిన గతే



తెనాలి: అధికార గర్వం ఉన్న వారిని ప్రజలు వెంటపడి తరుముతారని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గుంటూరు జిల్లా తెనాలిలో నిర్వహించిన వారాహి యాత్రలో పవన్ ప్రసంగించారు. రైతుల పాస్‌పుస్తకాలు, సరిహద్దు రాళ్లపై కూడా జగన్ బొమ్మలు వేస్తున్నారని మండిపడ్డారు. ఒక ఆశయం కోసం వచ్చిన నాకు ఓటమి బాధ ఎలా ఉంటుందో మీకు తెలుసు. రెండు చోట్లా ఓడిపోయినా తట్టుకుని ముందుకెళ్తున్నా. ప్రజలు మోసం చేశారని నేనేమీ వెనక్కి తగ్గలేదు. రాష్ట్రం కోసం, ప్రజల కోసం మళ్లీ జనం మధ్యకు వచ్చా. వకీల్ సాబ్ చెప్పినట్టు నేను మీ కూలీని. అధికారం ఇస్తే సంతోషంగా పనిచేస్తా. ఒక కులాన్ని నమ్ముకుని రాజకీయాలు చేయట్లేదు. కూటమి ప్రభుత్వం రాగానే ఉద్యోగులకు 5వ తేదీలోపు జీతాలు ఇస్తాం. వ్యాపార వర్గాలకు అండగా ఉంటాం. ప్రతిభ ఉన్న వారిని ప్రోత్సహించే విధంగా పథకాలకు రూపకల్పన చేస్తాం. కేవలం కులగణనే కాదు.. ప్రతిభను గణించి మహిళలను ప్రోత్సహిస్తాం. ప్రతి మహిళ ఏదో ఒక నైపుణ్యం పెంచుకోవాలి. కౌలు రైతులకు జనసేన చేస్తున్న సాయం చూసి స్పందించిన అన్నయ్య చిరంజీవి రూ.5కోట్లు విరాళం ఇచ్చారు. సాయం చేయాలని రామ్‌చరణ్‌కు కూడా చెప్పారు. కౌలు రైతుల కోసం నేను చేసిన ప్రయత్నం ఆయన్ను కదిలించింది. ప్రజల కోసం బలంగా నిలబడ్డానని నన్ను ప్రశంసించారు. దోపిడీ దౌర్జన్యాలు ఇలాగే కొనసాగిస్తే శ్రీలంక అధ్యక్షుడికి పట్టే గతే జగన్‌కూ పడుతుంది. తాడేపల్లి ప్యాలెస్‌లోకి కూడా జనం చొచ్చుకెళ్లే రోజు దగ్గర్లోనే ఉంది. జగన్‌కు అధికార గర్వం తలకెక్కింది, అందరినీ తన బానిసలుగా భావిస్తున్నారు అని పవన్ దుయ్యబట్టారు.

# సీఎం రమేశ్‌కు ఢిల్లీ బాగా తెలుసు

● అవతలి వ్యక్తికి ఢిల్లీ వీధులు చూడాలంటే ఐదేళ్లు పడుతుంది ● విశాఖ జిల్లా పాయకరావుపేటలో ప్రజాగళం సభ ● హాజరైన చంద్రబాబు ● అంబేద్కర్ సిద్ధాంతాల ప్రాతిపదికనే టీడీపీ ఆవిర్భవించిందని వెల్లడి ● అనకాపల్లి ఎంపీగా సీఎం రమేశ్ ను, పాయకరావుపేట నుంచి అనితను గెలిపించాలని పిలుపు

విశాఖ : విశాఖ జిల్లా పాయకరావుపేటలో టీడీపీ అధినేత చంద్రబాబు ప్రజాగళం సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ, ఇవాళ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. అంబేద్కర్ సిద్ధాంతాల ప్రాతిపదికగానే తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందని తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఇవాళ మోదీ సంకల్ప్ పత్ర పేరుతో మేనిఫెస్టో విడుదల చేసిందని అన్నారు. మేం ఇప్పటికే ఏపీలో సూపర్-6 పేరుతో మేనిఫెస్టో తీసుకువచ్చాం... మిత్రుడు పవన్ కల్యాణ్ 6 కాదు సార్ 10 ఇద్దాం అని అన్నాడు... నేను ఓకే అన్నాను... ఇప్పుడు మేమిచ్చే పథకాలు, కేంద్రం ఇచ్చే పథకాలు కలువుకుంటే ఆకాశమే హద్దుగా అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుందని చంద్రబాబు వివరించారు. మనం మహాలక్ష్మి పథకం అన్నాం... వారు నారీ శక్తి అన్నారు... ఈ రెండు కలువుతాం అన్నారు. ఆడబిడ్డలకు నెలకు రూ.1500 ఇస్తామని, ఇద్దరుంటే రూ.3000, ముగ్గురుంటే రూ.4500 ఇస్తామని తెలిపారు. జగన్ ఎంతమంది ఉన్నా అమ్మఒడి ఇస్తామని చెప్పి ఒక్కరికే ఇస్తున్నాడని మండిపడ్డారు. కానీ తాము తల్లికి వందనం కింద, ఎంత మంది ఉన్నా రూ.15 వేల చొప్పున ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఇద్దరుంటే రూ.30 వేలు, ముగ్గురుంటే రూ.45 వేలు, నలుగురు ఉంటే రూ.60 వేలు కూడా ఇచ్చే బాధ్యత తమది అని స్పష్టం చేశారు. నాడు దీపం పథకం తానే తీసుకువచ్చానని, ఇప్పుడు రేట్లు పెరగడంతో వాడకం మానేశారని, తాము అధికారంలోకి వస్తే ఏడాదికి 3 ఉచిత సిలిండర్లు ఇస్తామని తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని చెప్పారు. ఆడబిడ్డలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాం కాబట్టి ఆటోడ్రైవర్లకు కూడా సమాన ప్యాకేజి కల్పిస్తాం... త్వరలోనే దీనిపై ప్రకటన చేస్తామని చంద్రబాబు వివరించారు. కేంద్రం యువశక్తి పథకం తీసుకువస్తోంది, మనది యువగళం... ఈ రెండు కలువుతాం... 20 లక్షల ఉద్యోగాలు మీకిచ్చే బాధ్యత మాది... నిరుద్యోగులకు రూ.3 వేల భృతి ఇప్పిస్తాం అని చంద్రబాబు హామీ ఇచ్చారు. మేం అధికారంలోకి వస్తే నెలకు రూ.4 వేల పెన్షన్ ను మీ ఇంటి వద్దకే అందిస్తా... మేం అధికారంలోకి వచ్చేది జూన్ లో... కానీ ఏప్రిల్, మే నెల పెన్షన్లను కూడా కలిపి జూన్ లో అందిస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. గరీబ్ యోజన కింద కేంద్రం ఇచ్చే 5 కేజీల బియ్యం పథకాన్ని కూడా కొనసాగిస్తామని వెల్లడించారు. జగన్ ఏమీ ఇవ్వకుండా, కేంద్రం ఇచ్చేవాటికి తన స్టిక్కర్లు వేసుకుంటున్నాడని విమర్శించారు. వాలంటీర్లకు కూడా ఇప్పటికే చెప్పాం... గౌరవ వేతనం రూ.5 వేల నుంచి రూ.10 వేలకు పెంచుతాం అని హామీ ఇచ్చారు. పారాచ్యూట్ వేసుకుని వచ్చాడు! మొన్నటివరకు ఇక్కడొక ఎమ్మెల్యే ఉండేవాడు. ఏమీ మిగల్చకుండా మొత్తం పాయకరావు పేటను ఊడ్చేశాడు. ఇప్పుడు ఇంకొక ఎమ్మెల్యే ఇక్కడికి అభ్యర్థిగా ఎక్కడ్నించో వచ్చాడు... పారాచ్యూట్ వేసుకుని దిగాడు. అతడు ఆల్రెడీ అక్కడ చెత్త... అతడ్ని తీసుకువచ్చి పాయకరావుపేటలో పడేశారు.



## సిఎం జగన్ దాడి ఘటనపై సిబిఐ విచారణకు ఆదేశించాలి



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : నిన్న రాత్రి సింగ్ నగర్లో ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మీద, పశ్చిమ నియోజక వర్గం ఎంఎల్ఏ వెలంపల్లి శ్రీనివాసరావు మీద జరిగిన దాడి అమానుషమని, ప్రజా స్వామ్య వాదులు వాదులు ఖండించాలని వైఎస్ఆర్ సీపీ సీనియర్ నాయకుడు ఆకుల శ్రీనివాస కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం ఎంఎల్ఏ ఇంటికి వెళ్ళి పరామర్శించారు. 2019 ఎన్నికల ముందు ఇలాగే విశాఖ ఎయిర్ పోర్టు లో దాడి జరిగిందన్నారు. మూడు శాఖలకు మంత్రిగా చేసిన లోకేష్ వైఎస్ఆర్ పార్టీ కార్యకర్తల్లో భావోద్వేగాలు రెచ్చ గొట్టేలా ట్విట్ చేయటం జరిగిందని, అది ఆయన రాజకీయ అజ్ఞానానికి నిదర్శనమన్నారు. జగన్ మోహన్ రెడ్డి మీద జరిగిన దాడిని స్వయానా దేశ ప్రధాన మంత్రి మోడీ తీవ్రంగా ఖండించారన్నారు. జగన్ మోహన్ రెడ్డి మీద జరిగిన దాడి విషయంలో కుట్ర కోణం దాగి ఉందని, దోషులు తేలాలంటే సిబిఐ విచారణకు ఆదేశించాలని కోరారు. ఎంఎల్ఏ వెలంపల్లి శ్రీనివాసరావుని పరామర్శించిన వారిలో వైఎస్ఆర్ పార్టీ నాయకులు పొదిలి చంటి బాబు, పెద్దిరెడ్డి వెంకట శివారెడ్డి, కొప్పిసెట్టి దుర్గారావు, న్యాయవాది ఒగ్గు గవాస్కర్ మేళం చిన్నా తదితరులు ఉన్నారు.

## ఈసారి కూడా జగన్ వస్తే ఇంకేమీ మిగలదు : బాలకృష్ణ



పుట్టపర్తి : టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కదిరి నుంచి స్వర్ణాంధ్ర సాధికార యాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో బాలకృష్ణ ప్రసంగిస్తూ సీఎం జగన్ పై ధ్వజమెత్తారు. విర్రవీగకు జగన్... నీ పొగరు అణచివేసే సమయం వచ్చిందని హెచ్చరించారు. నీ అహంకారపు నరాలు తెగిపడే రోజు వచ్చిందని అన్నారు. టీడీపీ రాయలసీమలో సాగునీరు పారించి బీడుభూములను సస్యశ్యామలం చేస్తే, వైసీపీ ముఠాకక్షలను పెంపొందించి రక్తపుటేరులు పారించిందని విమర్శించారు. నవరత్నాలు అంటూ సీఎం జగన్ ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. జగన్ వచ్చాక పరిశ్రమలు రాష్ట్రం నుంచి పారిపోతున్నాయని అన్నారు. జగన్ మళ్లీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో ఇంకేమీ మిగలదని బాలకృష్ణ స్పష్టం చేశారు. సొంత బాబాయ్ ని చంపిన నిందితులను జగన్ కాపాడుతున్నారని ఆరోపించారు.

## జగన్ భద్రతపై నిఘా విభాగం సూచనలు



అమరావతి : సీఎం జగన్ పై రాయి దాడి ఘటన నేపథ్యంలో ఆయన భద్రతపై నిఘా విభాగం కీలక సూచనలు చేసింది. గుత్తిలో జగన్ కాన్వాయ్ పై చెప్పులు.. ఇప్పుడు రాళ్లు విసరడంతో హైఅలర్ట్ ప్రకటించింది. సభల్లో ర్యాంప్ వాక్ చెయ్యొద్దని జగన్ కు భద్రతాపరమైన సూచనలు చేసింది. జగన్ బస్సు పరిసరాల్లోకి అనుమతిపై ఆంక్షలు విధించనున్నారు. జగన్ కు, జనానికి మధ్య బారికేడ్లు ఉండాలని భద్రతా సిబ్బందికి నిఘా వర్గాలు సూచించాయి. క్రేన్లు, ఆర్చులు, భారీ గజమాలలు తగ్గించాలని.. వీలైనంత వరకూ బస్ లో కూర్చునే రోడ్ షోలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశాయి. జగన్ బస్సుకు వంద మీటర్ల పరిధిలో జన ప్రవేశం నిషిద్ధం విధించాలని పేర్కొన్నట్లు తెలుస్తోంది. మరీ అవసరమైతేనే జగన్ బస్సుకు దగ్గరగా నేతలు, కార్యకర్తలను అనుమతించాలని చెప్పింది. ఇకపై జగన్ పర్యటనలు, రోడ్ షోలు, పాల్గొనే సభల్లో భద్రతా వైఫల్యాలు లేకుండా చూడాలని సిబ్బందికి స్పష్టం చేసింది.

మరోవైపు, సీఎం జగన్ పై దాడి ఘటనపై కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్ర ప్రభుత్వాన్ని వివరాలు కోరింది. వీఐపీల భద్రతలో వైఫల్యాలపై ఆందోళన వ్యక్తం చేసింది. ఎన్నికల సమయంలో రాజకీయ హింస పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించింది. ఇటీవల చిలకలూరిపేటలోని ప్రధాని సభ, ఇప్పుడు సీఎం రోడ్ షోలో భద్రతా వైఫల్యంపై ప్రశ్నలు సంధించింది. అప్పుడు ప్రధాని సభలో భద్రతా వైఫల్యంపైనా ఆగ్రహం వ్యక్తం చేసిన సీఈసీ.. ఇప్పటికే ఐజీ, ఎస్పీలపై బదిలీ వేటు వేసింది. తాజాగా, సీఎం జగన్ రోడ్ షోలో జరిగిన ఘటనపైనా సంబంధిత అధికారులపై చర్యలు తీసుకునే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది.

## తెనాలిలో పవన్ కల్యాణ్‌పై రాయి విసిరిన వ్యక్తి



తెనాలి : జనసేనాని పవన్ కల్యాణ్ వారాహి విజయభేరి సభ కోసం తెనాలి చేరుకున్నారు. కాగా, పవన్ వారాహి యాత్రలో రాయి కలకలం రేగింది. తెనాలిలో పవన్ కల్యాణ్ పై ఓ వ్యక్తి రాయి విసిరాడు. అయితే ఆ రాయి పవన్ కు తగలకుండా దూరంగా పడింది. రాయి విసిరిన వ్యక్తిని పట్టుకున్న జనసైనికులు అతడిని పోలీసులకు అప్పగించారు. తెనాలి వచ్చిన పవన్ కు జనసేన శ్రేణులు ఘనస్వాగతం పలికాయి. పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్, తెనాలి జనసేన అభ్యర్థి నాదెండ్ల మనోహర్... జనసేనానికి ఆత్మీయ స్వాగతం పలికారు. హెలిప్యాడ్ వద్ద పవన్ కు స్వాగతం పలికిన వారిలో గుంటూరు పార్లమెంటు స్థానం టీడీపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ కూడా ఉన్నారు.

## పరాకాష్టకు చేరిన వైసీపీ సర్కార్ ఆకృత్యాలు



అమరావతి: వైసీపీ సర్కార్ ఆకృత్యాలు పరాకాష్టకు చేరాయని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పై రాళ్లదాడి పిరికిపంద చర్య అని చెప్పారు. ఈ దాడులను తీవ్రంగా ఖండించారు. ఆదివారం నాడు టీడీపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ...నిన్న జగన్ రెడ్డి సానుభూతి డ్రామా విఫలమవడంతో దుర్మార్గాలకు తెగబడ్డారని మండిపడ్డారు. వ్యవస్థలను గుప్పెట్లో పట్టుకొని ప్రజాస్వామ్యాన్ని ప్రమాదంలోకి నెట్టారని అన్నారు. తప్పులు చేసిన వారు వడ్డీతో సహా మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. మీ దాడులకు టీడీపీ భయపడబోదన్నారు. ఈ ఎన్నికల్లో ప్రజలు వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని ఓటుతో కొట్టి తగిన బుద్ధి చెబుతారని దేవినేని ఉమ హెచ్చరించారు.

## బాబాసాహెబ్ డా.బి.ఆర్ అంబేద్కర్‌కు
# పవన్ పుష్పాంజలి

గుంటూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : బాబా సాహెబ్ డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆదివారం మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో అంబేద్కర్ చిత్ర పటానికి పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పుష్పాంజలి ఘటించారు.



## జగన్‌కు శ్రీలంక అధ్యక్షుడికి పట్టిన గతే

- ప్రజలు వెంటపడి తరుముతారు
- జనసేన అధినేత పవన్ కళ్యాణ్

తెనాలి: అధికార గర్వం ఉన్న వారిని ప్రజలు వెంటపడి తరుముతారని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గుంటూరు జిల్లా తెనాలిలో నిర్వహించిన వారాహి యాత్రలో పవన్ ప్రసంగించారు. రైతుల పాస్పుస్తకాలు, సరిహద్దు రాళ్లపై కూడా జగన్ బొమ్మలు వేస్తున్నారని మండిపడ్డారు. ఒక ఆశయం కోసం వచ్చిన నాకు ఓటమి బాధ ఎలా ఉంటుందో మీకు తెలుసు. రెండు చోట్లా ఓడిపోయినా తట్టుకుని ముందుకెళ్తున్నా. ప్రజలు మోసం చేశారని నేనేమీ వెనక్కి తగ్గలేదు. రాష్ట్రం కోసం, ప్రజల కోసం మళ్లీ జనం మధ్యకు వచ్చా. వకీల్ సాబ్ చెప్పినట్లు నేను మీ కూలీని. అధికారం ఇస్తే సంతోషంగా పనిచేస్తా. ఒక కులాన్ని నమ్ముకుని రాజకీయాలు చేయట్లేదు. కూటమి ప్రభుత్వం రాగానే ఉద్యోగులకు 5వ తేదీలోపు జీతాలు ఇస్తాం. వ్యాపార వర్గాలకు అండగా ఉంటాం. ప్రతిభ ఉన్న వారిని ప్రోత్సహించే విధంగా పథకాలకు రూపకల్పన చేస్తాం. కేవలం కులగణనే కాదు.. ప్రతిభను గణించి మహిళలను ప్రోత్సహిస్తాం. ప్రతి మహిళ ఏదో ఒక నైపుణ్యం పెంచుకోవాలి. కౌలు రైతులకు జనసేన చేస్తున్న సాయం చూసి స్పందించిన అన్నయ్య చిరంజీవి రూ.5కోట్లు విరాళం ఇచ్చారు. సాయం చేయాలని రామ్చరణ్కు కూడా చెప్పారు. కౌలు రైతుల కోసం నేను చేసిన ప్రయత్నం ఆయన్ను కదిలించింది. ప్రజల కోసం బలంగా నిలబడ్డానని నన్ను ప్రశంసించారు.



## జగన్‌పై రాయి దాడి డ్రామా కేసు
# సీబీఐకి అప్పగించాలి

### ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేసిన టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య

వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి: జగన్ పై రాయి దాడి కేసు సీబీఐకి అప్పగించాలని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ఆదివారం ఎలక్షన్ కమిషన్ ను కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వర్ల రామయ్య మాట్లాడుతూ నదిలో కొట్టుకుపోయేవాడు తన ప్రాణాలను రక్షించుకోవడం కోసం ఏది కనపడినా దాన్ని ఆసరాగా తీసుకొని బయట పడి ప్రాణాలు రక్షించుకోవాలని ప్రయత్నం చేస్తాడు. అదే పరిస్థితి మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లో కనిపిస్తోంది. తాను అధికారాన్ని కోల్పోతున్నానని జగన్ కు అర్థమైంది. కూటమి సహాయంతో చంద్రబాబు మరలా అధికారంలోకి రాబోతున్నట్లు జగన్ తెలుసుకున్నాడు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేయబోతున్నారని జగన్మోహన్ రెడ్డికి సుస్పష్టంగా అర్థమైంది. అందుకే ఏదో ఒక రకంగా తన అధికారాన్ని నిలబెట్టుకోవడం కోసం ప్రజల్ని మాయ చేసో, మభ్య పెట్టో, భ్రమలో పెట్టాలని ప్రయత్నిస్తున్నాడు. అందుకోసం మొక్కని గడప లేదు, పడని అగచాటు లేదు. ఇందులో భాగమే నిన్న తనపై ఎవరో రాయి వేసి తనను చంపాలని చూశారని, తనపై హత్యాయత్నం జరిగిందని ఒక స్టేజి డ్రామా క్రియేట్ చేశారు. ఇది జగన్మోహన్ రెడ్డి, వారి బృఎందం ఆడిన డ్రామా అని ప్రజలందరికి తెలిసిపోయింది. ఎవరైనా చిన్న గులకరాయి తోటి అందులో సీఎం అంతటి వ్యక్తిని అంత భద్రత ఉన్నప్పుడు చీకట్లో రాయి ఎవరు విసిరారో తెలియనప్పుడు హత్యా ప్రయత్నం చేస్తారా? హత్య చేయాలంటే గొడ్డళ్లు, కత్తులు, తుపాకులు ఉపయోగిస్తారు. చిన్న గులకరాయితోటి జగన్ లాంటి వ్యక్తిని చంపడానికి ఎవరైనా బుద్ధున్నవాడు ప్రయత్నం చేస్తారా? అదంతా ఒక నాటకం. జగన్ ఆడిన రంగస్థల నాటకం. ఇటువంటి డ్రామాలాడి ప్రజల్ని మభ్య పెట్టాలనే ఆలోచన మానుకోవాలి. 5 సంవత్సరాల క్రితం ఇలాగే కోడికత్తి డ్రామా ఆడారు. హాఫ్ సెంటీమీటర్ బ్లేడ్ తో కుడి భుజం మీద గుచ్చితే ఎవరైనా చస్తారా? అది హత్యాయత్నం ఎలా అవుతుంది? ఈ మధ్య ఫన్నీ పోలీసులు తయారయ్యారు. హాస్యాస్పదంగా వ్యవహరించే పోలీసులే ఎక్కువగా కనపడుతున్నారు. చంద్రబాబునాయుడుపై అనేకసార్లు దాడులు జరిగాయి. ఎప్పుడూ హత్య యత్నం కేసు రిజిష్టర్ చేయలేదు. జగన్ పైన చిన్న గులక రాయి పడితే హత్యా యత్నం కేసు రిజిష్టర్ చేశారు. ఆ వంకతో తెలుగుదేశం పార్టీ కార్యకర్తల్ని ఇబ్బంది పెట్టాలని ప్రయత్నం చేస్తున్నారు. ఎవరినైనా ఇబ్బంది పెట్టాలని ప్రయత్నిస్తే తెలుగుదేశం పార్టీ చూస్తూ ఊరుకోదు. జగన్ కింద పనిచేస్తున్న ఈ లోకల్ పోలీస్ లతో దర్యాప్తు చేయిస్తే ఈ గులకరాయి భాగోతం బయటకు రాదు.

జగన్ డ్రామా బయటపడదు. అందుకే నేడు ఎలక్షన్ కమిషన్ ను కలిశాం, ఛీఫ్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్ ను కలిశాం. కేసు సీబీఐ దర్యాప్తుకు ఇవ్వండి.. సీబీఐ దర్యాప్తు చేస్తేనే ఈ జగన్మోహన్ రెడ్డి డ్రామా బయట పడుతుంది. చిన్న రాయితోటి జగన్ ను చంపాలని ఎవరూ హత్యా యత్నం చేయరు. ఈ రాయి జగన్ కు తగిలి పక్కన ఉన్న వెల్లంపల్లికి కూడా తగిలిందట. అక్కడున్న సెక్యూరిటీవారికి తగలలేదే? కేవలం ఒకరికి తగిలి జారి పడుతుంది అంతే. తలకు తగిలి మళ్లీ వేరే వారికి కూడా అదే చోట ఎలా తగులుతుంది? ఇది హాస్యాస్పదం. అలా సాధ్యంకాదు. ఇది సరైన పద్ధతి కాదు. భద్రతా సిబ్బంది అంతా కూర్చున్నారు. జగన్ ఒక్కడే నిలబడి ఉన్నాడు. చీకటిలో సెక్యూరిటీ ఆఫీసర్ తల మీద చేయిపెట్టి కిందకు వంచి కూర్చో బెడతాడు. కరెంటు పోయినప్పుడు కూర్చో బెట్టి రాయి పడేవరకు ఉంచారు. రాయి పడుతుందని సెక్యూరిటి ఆఫీసర్లకు, వారి బృఎందానికి, జగన్మోహన్ రెడ్డికి ముందే తెలుసు. జగన్ తలకు తగిలి ఇటు వస్తుందని వెల్లంపల్లికి కూడా తెలుసు. నేను వెల్లంపల్లికి హెచ్చరించాను. వెల్లంపల్లికి కన్ను పోయే ప్రమాదం ఉందని చెప్పాను. ఈ నాటకాన్ని రక్తి కట్టించడం కోసం నీ కన్ను కూడా పీకేసే ప్రమాదముంది. జాగ్రత్తగా చూసుకోమని కూడా చెప్పాను. బాబాయిని వేసేసినవారికి ఇదొక లెక్కా? వెల్లంపల్లి కన్ను పోతే ఒక లెక్కా? అందుకే వెల్లంపల్లికి కన్ను కాపాడుకోమని చెప్పాను. ఈ డ్రామాలన్నీ బయటకు రావాలి, ఇది కూడా కోడికత్తి డ్రామాలాంటిదేనని ప్రజలకు తెలుసు. గులకరాయితో హత్య యత్నం కూడా ఒక డ్రామానే. ప్రజలు ఇటువంటి డ్రామాలను నమ్మొద్దు. జగన్ మోసపు ఉచ్చులో, భ్రమలో మీరు పడొద్దు. ఇది తప్పకుండా డ్రామానే. రాయి పడిన పది నిమిషాలకే నారాసుర రాక్షసుడు అనే ప్లకార్డులతో ధర్నా చేశారు. దీన్ని బట్టి ధర్నాకు ముందే రెడీ అయ్యారని తెలుస్తోంది. నారా సుర రాక్షసుడు అని రాయాలంటే ఎంత టైమ్ పడుతుంది. గంటా, రెండు గంటలు పడుతుంది. ఆర్డరివ్వాల, దాని ప్రూఫ్ చూడాలి,వెళ్లి తీసుకురావాలి. పది నిమిషాల్లో 10 ప్రెస్ మీట్ లు పెట్టారు అంటే ఇది జరుగుతుందని వారికి ముందుగానే తెలుసు.

ఈ నాటకమంతా బయట పడాలంటే సీబీఐ దర్యాప్తే ఏకైక మార్గం. సీబీఐ దర్యాప్తు జరిపించాలి. ఢిల్లీలో ఛీఫ్ ఎలక్షన్ కమిషన్ కు కూడా ఫిర్యాదు ఇస్తున్నాం. నాలుగు రోజుల క్రితం అవుతు శ్రీధర్ రెడ్డి అనే ఒక సంఘ విద్రోహ శక్తి జడ్జీలను తిట్టిన కేసులో 90 రోజులు జైల్లో ఉన్నాడు. నాలుగు రోజుల్లో రాష్ట్రంలో పెద్ద సంచలనమైన సంఘటన జరగబోతోంది అని ఒక ట్వీట్ పెట్టాడు. ఒక నేరస్థుడు ఇలాంటి ట్వీట్ పెట్టినపుడు డీజీ సీతారామాంజనేయులు పట్టుకొని ఏం జరగబోతోందో అడగాలి. ఇంటలిజెన్స్ కళ్లు తెరచి జాగ్రత్తగా దర్యాప్తు చేసి వుంటే ఇది జరిగేది కాదు. నాలుగు రోజుల్లో జరగబోయే ఆ సంఘటన ఇదే. జగన్ ఒంటిపై రాయి దాడి డ్రామా. ఈ డ్రామా అవుతు శ్రీధర్ రెడ్డి కి ముందే తెలుసు. అందుకనే ఇది ప్రీ ప్లాన్డ్ డ్రామా అని ముందే తెలుసు కనుక ఈ డ్రామా బయటకు రావాలంటే సీబీఐ దర్యాప్తు జరగాలని డిమాండ్ చేస్తున్నాం. అదైతేనే జగన్ కోడికత్తి డ్రామా, ఈ గులకరాయి డ్రామా బయటకు వస్తాయి. జగన్ ఆడిన ఈ డ్రామా అంతా బట్టబయలవ్వాలి. ప్రజలకు తెలియాలి. అందుకే సీబీఐ దర్యాప్తు కోరుతున్నాం. జనసేన, బీజేపీ అందరం కోరుకునేది ఇదే. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు, తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాసులరెడ్డి, ఎన్నారై వింగ్ ప్రెసిడెంట్ కోమటి జయరాం, అధికార ప్రతినిధులు పిల్లి మాణిక్య రావు, పాతర్ల రమేష్, బ్రాహ్మణ సాధికార సమితి అధ్యక్షులు బుచ్చి రాంప్రసాద్, టీడీపీ నేతలు మక్కెన సుబ్బారావు, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాతూరి నాగభూషణం, జనసేన నేత గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్ ఉంటే తమకు పుట్టగతులు ఉండవనే
# చంద్రబాబు ఈ దారుణానికి పాల్పడ్డారు

- జగన్పై దాడికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు
- పుత్తూరులో అంబేద్కర్ విగ్రహం వద్ద మంత్రి రోజా నిరసన
- చంద్రబాబు దౌర్జన్యం నశించాలని నినాదాలు



వుత్తూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : జగన్ మేమంతా సిద్ధం యాత్రలకు వస్తున్న ఆదరణ చూడలేకే దాడులన్న రో ఎన్నికల ప్రచారంలో ఉన్న ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై జరిగిన రాయి దాడికి నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ నేతలు నిరసనలకు దిగారు. ఈ క్రమంలో నగరి నియోజక వర్గంలోని వుత్తూరులో అంబేద్కర్ విగ్రహం వద్ద మంత్రి ఆర్కే రోజా నిరసనకు దిగారు. జగన్పై దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. చంద్రబాబు దౌర్జన్యం నశించాలని నినాదాలు చేశారు. జగన్ చేస్తున్న మేమంతా సిద్ధం బస్సు యాత్రకు వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకే ఈ ఘటనకు పాల్పడ్డారని ఆరోపించారు. జగన్ అనేవాడు ఉంటే మనకు డిపాజిట్లు కూడా రావని తెలిసి చంద్రబాబు నాయుడే ఈ పనికి పాల్పడ్డారని, జగన్పై హత్యాయత్నం చేయించారని ఆరోపించారు. ఈ ఘటనను ఈసీ సీరియస్గా తీసుకుని వెంటనే కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు ఎవరెవరితో ఈ తప్పు చేయించారో అందరి మీద కేసులు నమోదు చేసి అందరినీ అరెస్ట్ చేయాలని కోరారు. ప్రజాస్వామ్యంలో తాము ఏం చేశామో ప్రజలకు చెప్పి అధికారంలోకి రావాలి కానీ, ఇలా దాడులు చేసి అధికారంలోకి రావాలని చూడడం సరికాదని పేర్కొన్నారు. చంద్రబాబు, లోకేశ్, పవన్ కల్యాణ్ తమ ప్రసంగాల ద్వారా తప్పుదారి పట్టిన యువతను రెచ్చగొడుతున్నారని రోజా ఆరోపించారు.

# పుట్టపర్తిలో వైసిపికి బిగ్ షాక్... టిడిపిలోకి కీలక నేత

### యువనేత లోకేష్ సమక్షంలో రెస్కో మాజీ చైర్మన్ చేరిక

గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : వుట్టపర్తి అసెంబ్లీ నియోజక వర్గంలో వైసిపికి భారీ షాక్ తగిలింది. వైసిపికి చెందిన కీలకనేత, రెస్కో మాజీ చైర్మన్ శెట్టివారి రాజశేఖర్ మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, టిడిపి అభ్యర్థి పల్లె సింధూర నేతృఎత్వాన టిడిపిలో చేరారు. హైదరాబాద్ లోని నివాసంలో యువనేత నారా లోకేష్ సమక్షంలో రాజశేఖర్ తో పాటు 100మంది ముఖ్యనేతలు, మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు టిడిపి తీర్థం వుచ్చుకున్నారు. వారందరికీ లోకేష్ పసువు కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. వుట్టపర్తిలో కావుసామాజికవర్గ బలమైన నేతగా ఉన్న రాజశేఖర్ 1999లో ఇండిపెండెంట్ గా పోటీచేయగా, 13,800 ఓట్లు వచ్చాయి.

ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు కోసం చంద్రబాబు నాయుడు నేతృఎత్వంలో కలిసి పనిచేసేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి వివిధ పార్టీల ముఖ్యనేతలు పెద్దఎత్తున తరలివస్తున్నారని తెలిపారు. వుట్టపర్తిలో టిడిపి జెండా ఎగురవేసేందుకు అందరూ కలసికట్టుగా పనిచేయాలని, ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వారి సేవలను వినియోగించుకుంటామని చెప్పారు. రాజశేఖర్ మాట్లాడుతూ ధ్వంసమైన రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టాలంటే విజనరీ లీడర్ చంద్రబాబుతోనే సాధ్యమని, ఆయన నేతృఎత్వంలో తామంతా కలసి పనిచేస్తామని తెలిపారు.



## ఈ రాయి డ్రామాకు
# ఏ దళితుడిని బలి చేస్తారో

### టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు



గుంటూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : సీఎం జగన్ది మరో కోడికత్తి డ్రామా అని టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు ధ్వజమెత్తారు. కొత్త నాటకానికి ఆయన తెరలేపారని విమర్శించారు. విజయవాడలో సీఎం జగన్పైకి గుర్తు తెలియని వ్యక్తి రాయి విసరడంతో ఆయన నుదుటిపై గాయమైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో గుంటూరులో ఆనందబాబు మీడియా సమావేశం నిర్వహించారు. గత ఎన్నికలకు ముందు ఆడిన కోడికత్తి నాటకం ఫలితంగా అమాయక దళిత యువకుడు ఐదేళ్లు జైలులో ఉన్నాడన్నారు. ఇప్పుడు ఈ రాయి డ్రామాకు ఏ దళితుడిని బలి చేస్తారోనని వ్యాఖ్యానించారు. ఐ ప్యాక్ డైరెక్షన్లో ఇంకా ఎన్ని డ్రామాలు చూడాలోనని ఆయన ఎద్దేవా చేశారు.

రాష్ట్రానికి రక్షణ కల్పించాల్సిన సీఎంకే భద్రత లేదంటే అది జగన్ చేతకానితనమన్నారు. ఇది ముమ్మాటికీ ఐ ప్యాక్ ఆధ్వర్యంలో పథకం ప్రకారం జరిగిన దాడిగా ఆయన అభివర్ణించారు. గత ఎన్నికల సమయంలో బాబాయ్ని చంపించి చంద్రబాబు మీద దుష్ప్రచారం చేసి లబ్ధి పొందారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వివేకా రక్తపు వునాదుల మీద జగన్ ప్రభుత్వం ఏర్పడిందని సొంత చెల్లెళ్లే చెబుతున్నారన్నారు. ఈ ఘటనతో తమకు సంబంధమేంటని నిలదీశారు. ఎన్నికల్లో లబ్ధికి వైసీపీ ఆడుతున్న నాటకాలను ప్రజలంతా గమనిస్తున్నారన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

### అంబేద్కర్ జయంతి సభలో పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి



గుంటూరు జిల్లా నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహేబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు వైయస్సార్ సిపి కేంద్ర కార్యాలయంలో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సజ్జల రామకృఎష్ణారెడ్డితోపాటు ఎంఎల్సిలు లేళ్ళ అప్పిరెడ్డి, పోతుల సునీత పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృఎష్ణారెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రచించి భిన్న సంస్కృఎతులకు వేదికగా ఉన్న భారతదేశాన్ని సమైక్యంగా ఉంచడంలో అంబేద్కర్ కృఎషి మరవలేనిదన్నారు. ఆయన కలలుగన్న ప్రజాస్వామ్య, సామ్యవాద సమాజాన్ని నిర్మించేదిశగా జగన్ గారు పరిపాలన సాగిస్తున్నారని అన్నారు. వైయస్సార్ సిపి అధికారంలోకి వచ్చాక ఆచరణలో పేదరిక నిర్మూలన దిశగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. కీలకరంగాలపై దృఎష్టిపెట్టి ఐదేళ్ళలో ఎంతో అభివృఎద్ధి సాధించారన్నారు.పార్టీ,ప్రభుత్వం పేదల జీవితాలలో వెలుగులు నింపేలా పనిచేశాయన్నారు. మాటల్లోనే కాదు ఆచరణలో చేసి చూపిన ఘనత జగన్ దన్నారు. మూస ధోరణిలో సాధారణ రాజకీయనేతల వలే కాకుండా విశ్వసనీయతే ప్రాతిపదికగా విప్లవాత్మకమైన మార్పులు దిశగా అడుగులు వేశారన్నారు. ముఖ్యంగా బడుగు,బలహీన వర్గాలు తమ నిర్ణయాలు తాము తీసుకుని వారి కాళ్ళపై వారు నిలబడేలా చేశారన్నారు. శాసనమండలి విప్ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన ఘనత వైయస్ జగన్ దన్నారు.కేవలం జయంతులు, వర్ధంతులు సమయంలో విగ్రహాలకు దండలు వేసి మొక్కుబడిగా కాకుండా అంబేద్కర్ ఆశయాలను తూచతప్పకుండా అమలు చేస్తున్న నాయకుడు జగన్ అన్నారు. మాజి మంత్రి రావెల కిషోర్ బాబు మాట్లాడుతూ అంబేద్కర్ చూపిన బాటలో నడుస్తున్న వైయస్ జగన్ కి అందరూ అండగా నిలబడాలని కోరారు. పలు దేశాల రాజ్యాంగాలను పరిశీలించి భారతదేశానికి దశ,దిశ చూపేలా రాజ్యాంగాన్ని అందించిన ఘనత అంబేద్కర్ దని అన్నారు. కార్యక్రమంలో పార్టీ నేతలు కాకుమాను రాజశేఖర్, కనకారావు మాదిగ, బత్తుల బ్రహ్మానందరెడ్డి, నవరత్నాల నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ పశ్చిమలో సుజనా సుడిగాలి పర్యటన



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి: విజయవాడ పశ్చిమ నియోజక వర్గం ఎన్డీఏ అభ్యర్థి యలమంచిలి సత్యనారాయణ చౌదరి (సుజనా చౌదరి) సుడిగాలి ప్రచారం చేస్తున్నారు. ఆదివారం 48, 49వ డివిజన్లలో పర్యటించారు. మొదట చిట్టినగర్ అమ్మవారి గుడికి వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. చిట్టినగర్ సెంటర్, అచ్చాయమ్మ వీధి, తమ్మిన పాపయ్య వీధి, ఆంజనేయ వాగు మూడో సందు, బంగారు కొట్టు సందు, కటికల మస్తాన్ వీధి, వైశ్య కాలనీలో పర్యటించారు. ప్రజల కష్ట సుఖాలను అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత 49వ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కార్యకర్తలు, నాయకులు సుజనాకు ఘన స్వాగతం పలికారు. 49వ డివిజన్ లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చిట్టినగర్ మసీదు సందు, కేటీ రోడ్డు, జోడు బొమ్మలు రోడ్డు, సచివాలయం రోడ్డు, పెనుమాక దేవదాసు వీధి, ఫైజర్ పేట చర్చి మీదుగా ప్రచారం సాగింది. అధికారంలోకి రాగానే సమస్యలు పరిష్కరిస్తామని తగు న్యాయం చేస్తామని సుజనా హామీ ఇచ్చారు. విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాద్ (చిన్ని ), పశ్చిమ నియోజకవర్గం అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి యలమంచలి సుజనా చౌదరికి మద్దతుగా మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న , పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, టీడీపీ అధికార ప్రతినిధి నాగుల్ మీరా, ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, గొలగాని రవి కృఎష్ణ తదితరులు పాల్గొన్నారు. ఆయా డివిజన్ల అధ్యక్షులు పేరాబత్తుల రమణ, బడుగు వెంకన్న ఈ ప్రచారంలో పాల్గొన్నారు.

## సీఎం జగన్‌పై హత్యాయత్నం ఘటనపై
# ఈసీకి వైఎస్సార్సీపీ ఫిర్యాదు



విజయవాడ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డిపై జరిగిన హత్యాయత్నం ఘటనపై వైఎస్సార్సీపీ నేతలు రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. సీఈఓతో వైఎస్సార్సీపీ పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృఎష్ణారెడ్డి, మల్లాది విష్ణు సహా వైఎస్సార్సీపీ నేతలు భేటీ అయ్యారు. సీఎం వైఎస్ జగన్పై జరిగిన దాడి వెనుక కుట్ర కోణం ఉందని ఈసీకీ వైఎస్సార్సీపీ నేతలు ఫిర్యాదు చేశారు. అనంతరం సజ్జల రామకృఎష్ణారెడ్డి మీడియాతో మాట్లాడారు. సీఎం జగన్పై జరిగిన దాడి ఘటనపై ఈసీకి ఫిర్యాదు చేశాం. సీఎం జగన్ ఎడమ కన్నుపై దాడి జరిగింది. ఈ ఘటనను ప్రధాని మోదీ సహా అందరూ ఖండించారు. రాజకీయాలకు అతీతంగా పలు రాష్ట్రాల నేతలు కూడా ఖండించారు. విపక్ష నేతలు రాక్షసుల్లా ప్రవర్తిస్తున్నారు. దాడిపై ఘటనపై టీడీపీ నేతల వ్యాఖ్యలు హేయమైనవి. దాడిలో పవర్ఫుల్ ఆయుధం వాడారు. షార్ప్ షూటర్తో దాడి చేసినట్లు ఉంది. చంద్రబాబు రెచ్చగొట్టే విధంగా మాట్లడుతున్నారు. రాజకీయాల్లో ఇలాంటి వ్యాఖ్యలు చేయకూడదు. చంద్రబాబు, టీడీపీ నేతలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయకుండా.. నియంత్రించాలని ఈసీని కోరాం. ఈ దాడి పథకం ప్రకారమే జరిగినట్టు స్పష్టం అవుతోంది. దాడికి ఉపయోగించిన ఆబ్జెక్ట్ చాలా వేగంతో సీఎం జగన్ కంటిపై తగిలి వెల్లంపల్లి కంటికి తగిలింది. కొంచెం ఉంటే వెల్లంపల్లి కన్నుపోయేది అని సజ్జల అన్నారు.

## కూటమి విసిరిన రాళ్ళే
# రేపటి టిడిపికి సమాధి రాళ్ళు

- పేదల పక్షాన పోరాడుతున్న జగనన్నకు అండగా నిలబండి
- నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతునే ఎన్నికల ప్రచారం
- యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య, ధర్మాన రామలింగం నాయుడు



పోలాకి, సూర్య బ్యూరో ప్రతినిధి : పేదల పక్షాన పోరాడుతున్న జగన్మోహన్ రెడ్డి పై .. కూటమి పెత్తందారులు విసిరిన రాళ్ళే రేపటి తెలుగుదేశం పార్టీ సమాధి రాళ్ళుగా మారుతాయని, రాష్ట్ర బీసీ సెల్ జోనల్ ఇంచార్జ్ డాక్టర్ ధర్మాన కృఎష్ణ చైతన్య, ధర్మాన రామలింగం అన్నారు. ఆదివారం పోలాకి మండలం రెహమాన్ వురం పంచాయతీలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ధర్మాన కృఎష్ణదాస్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొని మీరు మాట్లాడారు. ప్రజల్లో జగన్మోహన్ రెడ్డికి ప్రజల నుండి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక పెత్తందారుల కూటమి నాయకులు ఇలాంటి దాడులు చేయిస్తున్నారని వీరు ఆరోపించారు. పేదలకు అండగా నిలబడిన జగన్మోహన్ రెడ్డి కి ప్రజలే అండగా ఉండి కాపాడుకుంటారని స్పష్టం చేశారు. రానున్న ఎన్నికల్లో పెత్తందారుల కూటమికి తగిన బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రెహమాన్ వురం పంచాయతీ గ్రామాల్లో పర్యటించినప్పుడు అధిక సంఖ్యలో మహిళలు, యువకులు పాల్గొన్నారు. అడుగడుగునా యువ నాయకులకి అపూర్వ స్వాగతం పలికారు. నుదుట కుంకుమలు కర్పూర హారతులతో ముంచెత్తారు. కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు ఎంపీపీ ముద్దాడ బైరాగి నాయుడు ఏఎంసీ చైర్మన్ దుంపల భాస్కరరావు వైస్ ఎంపీపీలు తాతారావు, అప్పారావు, స్థానిక సర్పంచ్ సోమేశ్వర రావు, మండల పార్టీ సర్పంచులు, ఎంపీటీసీలు వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాలంటీర్లతో వైకాపా అభ్యర్థి రహస్య సమావేశం

పార్వతీపురం: పార్వతీపురంలో వైకాపా అభ్యర్థి జోగారావు తన నివాసంలో వాలంటీర్లతో రహస్య సమావేశం నిర్వహించారు. విషయం తెలిసి తెదేపా అభ్యర్థి విజయ్చంద్ర.. జోగారావు ఇంటికి వెళ్లారు. తెదేపా శ్రేణుల రాకను గమనించిన వాలంటీర్లు అక్కడి నుంచి పరారయ్యారు. విజయ్చంద్ర, ఆయన అనుచరులను వైకాపా శ్రేణులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. వాలంటీర్లు పారిపోతుండగా తెదేపా కార్యకర్తలు వీడియో తీయడంతో వారి ఫోన్లను వైకాపా నాయకులు లాక్కున్నారు. విజయ్చంద్ర కారును అడ్డుకోవడంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడింది. సమాచారం తెలుసుకుని ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు ఇరువర్గాలను సముదాయించారు. వైకాపా నాయకులు లాక్కున్న ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.

# అధికారులను మార్చండి

- సీఎం జగన్‌పై జరిగిన దాడి ఘటనకు బాధ్యులైన వారిని గుర్తించాలి
- నిష్పక్షిక విచారణ జరిపించాలి
- కేంద్ర ఎన్నికల కమిషన్‌కు తెలుగుదేశం పార్టీ లేఖ
- ఈ ఘటనకు డీజీపీ ఇంటిలిజెన్స్ డీజీ , విజయవాడ సీపీ బాధ్యులు

ఢిల్లీ: సీఎం జగన్ పై జరిగిన దాడి ఘటనకు బాధ్యులైన వారిని గుర్తించేందుకు నిష్పక్షిక విచారణ జరిపించాలని కేంద్ర ఎన్నికల కమిషన్ను తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత కనకమేడల రవీంద్ర కుమార్ కోరారు. ఈ మేరకు ఆదివారం నాడు ఈసీకి లేఖ రాశారు. ఈ దాడి ఘటనకు సంబంధించి డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి, ఇంటిలిజెన్స్ డీజీ సీతారామాంజనేయులు, విజయవాడ సీపీ కాంతిరాణా టాటాపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సీబీఐ లేదా ఎన్ఐఏ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారించాలని కోరారు. సీఎం జగన్ నిన్న(శనివారం) విజయవాడలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారని ఈ సమయంలో ఆయనకు తగిన భద్రత కల్పించడంలో ఉన్నత స్థాయి పోలీసు అధికారులు డీజీపీ, ఇంటిలిజెన్స్ డీజీ, విజయవాడ సీపీ పూర్తిగా విఫలం అయ్యారు. గత 5 ఏళ్లలో రాష్ట్రంలో పోలీసులు తమ విశ్వాసనీయత, నిష్పాక్షికత కోల్పోయారు. గతంలో టీడీపీ నేతలపై దాడులు జరిగాయి. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు కాన్వాయ్పై రాళ్లు రువ్వడం ప్రజాస్వామ్య హక్కని అప్పటి డీజీపీ సమర్థించి దోషులను వదిలేశారు. మంగళగిరిలో టీడీపీ కార్యాలయంపై 2021లో దాడి జరిగినా ఒక్క నిందితుడిని కూడా పట్టుకోకుండా.. పోలీసులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరించారు. చిత్తూరు జిల్లా అంగళ్లు, కుప్పంలో రాళ్లదాడి జరిగినప్పుడు పోలీసులు మౌనంగా ప్రేక్షకపాత్ర వహించారు. ప్రకాశం జిల్లాలోని యర్రగొండ పాలెంలో వైసీపీ మంత్రి చంద్రబాబుపై దాడికి పాల్పడ్డారు. గత నెల 17వ తేదీన చిలకలూరిపేటలో ఎన్డీఏ ఎన్నికల ర్యాలీలో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ కార్యక్రమానికి తగిన భద్రత ఏర్పాట్లు చేయడంలో కూడా రాష్ట్ర పోలీసు శాఖ ఘోరంగా విఫలమైంది. ఈ ఘటనపై విచారణ జరిపిన పోలీసు యంత్రాంగం ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ప్రస్తుతం జగన్పై రాయి దాడి ఘటనకు ప్రాథమిక విచారణ చేయక ముందే టీడీపీ, చంద్రబాబు బాధ్యులంటూ ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృఎష్ణారెడ్డి నేరుగా దుష్ప్రచారం చేయడం దారుణం. ఇది వైసీపీ మోసపూరిత చర్య.

## డ్రామాకు తాడేపల్లి ప్యాలెస్‌లో ముందే స్క్రిప్ట్ రాశారు



అమరావతి, సూర్య బ్యూరో ప్రతినిధి : సీఎం జగన్పై జరిగిన రాయి దాడి డ్రామాకు తాడేపల్లి ప్యాలెస్లో ముందే స్క్రిప్ట్ రాశారని టీడీపీ నేత కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ఆరోపించారు. ఈ డ్రామాలో హీరో జగన్, సైడ్ హీరో ఎమ్మెల్యే వెలంపల్లి అని ఎద్దేవా చేశారు. ఎవరి పాత్రలను వారు అద్భుతంగా పోషించారన్నారు. ఆదివారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో సానుభూతి పొందేందుకు దాడి చేయించుకుని తెదేపాపై బురదజల్లుతున్నారని మండిపడ్డారు. ప్రజల ఛీత్కారాలతో ఎన్నికల్లో ఓటమి తప్పదని గ్రహించే సానుభూతి కోసం కోడికత్తి తరహాలో డ్రామా ఆడారు. సీఎం కాన్వాయ్లో అంబులెన్స్ ఉన్నప్పుడు అక్కడికి తీసుకెళ్లకుండా బస్సులో ఎందుకు తీసుకెళ్లారు?. అందులో కూర్చోబెట్టి ప్లాస్టర్ వేస్తున్న దృఎశ్యాలను ప్రసారం చేశారు కానీ అంబులెన్స్ను ఎందుకు ఉపయోగించుకోలేదు? దీనికి సమాధానం చెప్పాలని పట్టాభి డిమాండ్ చేశారు.

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక
# అక్షరం
4 సోమవారం 15 ఏప్రియల్ 2024
suryaeditpage@gmail.com

# మాళవ గుప్త, రాజపుత్రస్థాన ఘూర్జర, నందిపురి ఘూర్జర వంశాలు



వనం జ్వాలా నరసింహారావు
80081 37012

## మాళవ గుప్త వంశం

గుప్త చక్రవర్తుల సామంతులుగా మాళవ గుప్తులు వ్యవహరించబడ్డారు. గుప్తరాజ్య పతనానంతరం ఈ వంశీయులు స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకున్నారు. అప్షద్ శాసనం వల్ల వీరు నృపశబ్ద వాచ్యులని అర్థమవుతున్నది. ఈ వంశీయుల వారైన కృష్ణగుప్త, హర్షగుప్త, జీవితగుప్తులు గుప్త చక్రవర్తుల సామంతులుగా వుండి, అనేక యుద్ధాలను చేశారు. ఈ వంశీయులలో నాల్గవ వాడైన కుమారగుప్తుడు అతి బలసంపన్నుడు. గొప్ప విజేత. అతడు మౌఖరి ఈశానవర్మను యుద్ధంలో ఓడించి విజయుడై, ఈ వంశ విజయానికి, అభ్యుదయానికి తోడ్పడ్డాడు.

కుమారగుప్తుడి అనంతరం అతడి కుమారుడు దామోదర గుప్తుడు మౌఖరులను ఓడించాడు. ఆ తరువాత మౌఖరి ప్రభువులు ఇతడిని ఓడించారు. దామోదర గుప్తుడి కుమారుడు మహాసేన గుప్తుడు. ఇతడు పాలనా బాధ్యతలు వహించే నాటికి మాళవ గుప్త రాజ్యం తూర్పు మాళవం దాకా అనగా లోహితీ నది పర్యంతం వ్యాపించినది. ఈ వంశీయులు సుస్థిరవర్మను ఓడించి కామరూప రాజ్యాన్ని ఆక్రమించారు. మహాసేన గుప్తుడు దండయాత్రలు నిర్వహించి విజయాలు సాధించినప్పటికీ, చాలాకాలం జయించిన భూ భాగాలను నిల్పుకోలేకపోయాడు. వల్లభిరాజు మొదటి శిలాదిత్యుడు దండయాత్ర నిర్వహించి పశ్చిమ మాళవ రాజ్యాన్ని జయించాడు. కాలచురి శంకర గణరాజు ఉజ్జయినీ నగరాన్ని క్రీస్తుశకం 595 లో జయించాడు. ఇదే సమయంలో మహాసేన గుప్తుడు మాళవ రాజ్యం మీద తన అధీనాన్ని కోల్పోయాడు. అతడి సామంతుడైన శశాంకుడు వంగ దేశంలోని ఉత్తర, పశ్చిమ ప్రాంతాలలో స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకున్నాడు. మహాసేన గుప్తుడి ఇద్దరు కుమారులు కుమార గుప్తుడు, మాధవ గుప్తుడు రాజ్యంలేక స్థానేశ్వర ప్రభువైన ప్రభాకరవర్మ శరణుజొచ్చారు. మహాసేన గుప్తుడి సోదరి మహాసేన గుప్త ప్రభాకర వర్ధనుడి మాతృమూర్తి. కుమార గుప్తుడికి, మాధవ గుప్తుడికి ఆమె మేనత్త. మాధవ గుప్తుడు స్తానేశ్వరంలో పెరిగి పెద్దవాడయ్యాడు. అతడి కుమారుడు ఆదిత్య గుప్తుడు. ఆదిత్య సేనుడి పినతండ్రి కుమారుడు దేవగుప్తుడు. ప్రభాకర వర్ధనుడి సహాయంతో తన పూర్వుల రాజ్యాన్ని సాధించాడు.

ఇదిలా వుండగా దేవగుప్తుడు మాళవ రాజ్యాన్ని ఆక్రమించి పాలించాడు. కాకపోతే సంపూర్ణంగా జయించలేదు. దేవగుప్తుడు శశాంకుడి స్వాతంత్ర్యాన్ని అంగీకరించి అతడితో స్నేహంగా వుండేవాడు. మహాసేన గుప్తుడి మనుమడు, మాధవ గుప్తుడి కుమారుడు ఆదిత్యగుప్తుడు , దేవగుప్తుడి తరువాత మాళవ రాజ్యాన్ని ఆక్రమించి మగధను సాధించి, గుప్త వంశపు కీర్తిని పునరుద్ధరించాడు.

మహాసేన గుప్తుడి వరకు ఈ రాజ వంశీయులు మాళవ రాజ్య పాలకులుగా వుండేవారు. తరువాత మగధ రాజ్యాన్ని ఏలారు. మహాసేన గుప్తుడు మగధ, గౌడ రాజ్యాలను జయించి పాలించాడు. అతడు తన రాజ్యంలోని ప్రాగ్భాగాలను కోల్పోయినప్పటికీ, వున్న మగధ రాజ్యాన్ని పాలించాడు. ఆదిత్యగుప్తుడి అనంతరం అతడి కుమారుడు, ఆ తరువాత అతడి కుమారుడు రెండవ జీవిత గుప్తుడు మాళవ గుప్త రాజ్యాన్ని పాలించారు.

### రాజపుత్రస్థాన ఘూర్జర వంశం

క్రీస్తుశకం ఆరవ శతాబ్ది ఉత్తరార్ధంనుండి ఘూర్జరులు ప్రసిద్ధికెక్కారు. వీరు గుప్త రాజ్య పతనానంతరం విజృంభించి రాజ్యస్తాపన చేశారు. పూర్వకాలంలో గుజరాత్ ఘూర్జర దేశంగా పరిగణించబడింది. గుజరాత్ ప్రాంతాన్ని ఏలడం



వల్ల వీరు ఘూర్జరులు అని పిలువబడ్డారు. రాజాస్థాన్ లోని జోద్పూర్ ప్రాంతంలో ఘూర్జరుల రాజ్యం వర్ధిల్లినది. గుజరన్వాల, గుజరాత్, పంజాబ్ రాష్ట్రంలోని గుజర్ ఖాన్, గుజరాత్ గా వ్యవహరించబడ్డ సహరాన్పూర్ జిల్లా ఘూర్జరుల ఆవాస స్థలాలుగా పరిగణించబడ్డాయి.

ఘూర్జరులు అనేక ప్రదేశాలలో రాజ్యాలను నెలకొల్పి పాలించారు. వీరు మొదట్లో హిమాలయా పర్వత పశ్చిమ భాగాలలోనూ, పంజాబ్, ఉత్తర ప్రదేశ్, పశ్చిమ రాజస్థాన్, సింధు రాష్ట్రంలో వున్న కొండ ప్రదేశాలలో నివసించారు. భారతావని మీద దండయాత్రలు చేసిన హూణుల వెంట ఘూర్జరులు వచ్చి, పంజాబ్, రాజపుత్ర స్థానం, గుజరాత్ ప్రాంతాలలో నివసించినట్లు చారిత్రక ఆధారాలున్నాయి. గుజరాత్ ప్రదేశంలో వున్న అనేక ప్రదేశాల పేర్లు ఘూర్జర నామ సామ్యాన్ని కలిగి వున్నాయి. ఘూర్జరులు భారతీయులే అని, వారు గుజరాత్ రాష్ట్ర వాసులని, విదేశీయులు కానేకారని పలు ఆధారాలున్నాయి.

ఘూర్జర వంశ స్థాపకుడు హరిశ్చంద్రుడు. ఇతడు గుప్త సామ్రాజ్య పతనానంతరం రాజపుత్ర స్థానమండలి జోధ్పూర్ నగరాన్ని రాజధానిగా ఘూర్జర రాజ్యాన్ని స్థాపించాడు. హరిశ్చంద్రుడు సమరశూరుడు. బ్రాహ్మణుడు. వేదాధ్యయనం చేసినవాడు. అతడు వాకాటక, విష్ణుకుండిన, కదంబాది బ్రాహ్మణ వంశీయుల లాగానే క్షత్రియ ధర్మం అవలంభించి సైన్యాన్ని సమకూర్చుకుని, క్రీస్తుశకం 550 లో జోధ్పూర్ నగరాన్ని ఆక్రమించి, ఘూర్జర రాజ్య స్థాపన చేసి, పరిసర భూభాగాలను జయించాడు. హరిశ్చంద్రుడు వేదవిదుడై అనేక శాస్త్రాలను అభ్యసించాడు.

హరిశ్చంద్రుడికి ఇద్దరు భార్యలు. ఒకరు కులస్త్రీ కాగా, వేరొకరు క్షత్రియ వంశ సంజాత. బ్రాహ్మణ స్త్రీ వల్ల కలిగిన సంతతి ప్రతీహార బ్రాహ్మణులు అని పిలవబడ్డారు. క్షత్రియ వనిత వల్ల కలిగిన సంతానం ప్రతీహార రాజవంశం వారైనారు. గుప్తరాజ్యం పతనావస్థలో వున్న సమయంలో హరిశ్చంద్రుడు మిహిరకులుడిని, యశోధరుడిని ఎదిరించి రాజ్యస్థాపన చేశాడు. హరిశ్చంద్రుడు తాను స్థాపించిన ఘూర్జర రాజ్యాన్ని క్రీస్తుశకం 550 నుండి క్రీస్తుశకం 565 వరకు 15 సంవత్సరాలు పాలించాడు.

హరిశ్చంద్రుడికి క్షత్రియ రాణి భద్రాదేవి వల్ల నలుగురు కుమారులు పుట్టారు.

## బ్రాహ్మణ రాజులు - 13, 14, 15

ఈ నలుగురు వేర్వేరు రాజ్యాల పాలకులుగా వుండేవారు. ఒక కుమారుడు రజ్జల రాజు మాండవ్యపుర రాజ్యాన్ని 25 సంవత్సరాలు పాలించిన తరువాత అతడి కుమారుడు నరభట రాజ్యాదిపత్యాన్ని వహించాడు. ఇతడి పాలనాకాలం క్రీస్తుశకం 590 నుండి క్రీస్తుశకం 620 వరకు, సుమారు 30 సంవత్సరాలు. నరభట అనంతరం అతడి కుమారుడు నాగభట మాండవ్యపుర రాజ్య సింహాసనం అధిష్టించాడు. ఇతడి రాజధాని జోధ్పూర్ పట్టణానికి దగ్గరలో వున్న మెడంతకం. నాగభట ఘూర్జర రాజ్యాన్ని క్రీస్తుశకం 620 నుండి క్రీస్తుశకం 640 వరకు సుమారు 20 సంవత్సరాలు పాలించాడు. నాగభట తరువాత ఇతడి వంశానికి చెందిన 8 తరాల వారు, 10 మంది రాజులు సుమారు 200 సంవత్సరాలు ఘూర్జర రాజ్యాన్ని ఏలారు.

### నందిపురి ఘూర్జర వంశం

నందిపురి ఘూర్జర వంశపు రాజులు, రాజస్థాన ఘూర్జర స్థాపకుడైన హరిశ్చంద్రుడి సంతతివారు. హరిశ్చంద్రుడికి నలుగురు కుమారులు. భోగభట, కక్క, రజ్జిల, దద్ద అనే ఆ నలుగురిలో మొదటి ఇద్దరికీ పాలనా విషయాలు అంతగా తెలియదు. కాని రజ్జల మాండ్యపుర రాజ్యాన్ని పాలించగా, దద్ద నందిపురి రాజ్యపాలనా బాధ్యత వహించాడు.

ఘూర్జర వంశీయుడైన మొదటి దద్దరాజు క్రీస్తుశకం 575 లో రాజ్యాదిపత్యాన్ని వహించాడు. ఇతడి వంశీయులు భరుకచ్చం రాజ్యానికి తోడుగా అవంతీనగరం రాజధానిగా కల రాజ్యాన్ని సైతం పాలించారు. వీరు ప్రతీహారులుగా పరిగణింపబడినారు. శాసనాల ఆధారంగా నందిపురి ఘూర్జర రాజ వంశీయులు క్రీస్తుశకం 575 నుండి క్రీస్తుశకం 641 వరకు పాలించారు.

మొదటి దద్దరాజు బలపరాక్రమ సంపన్నుడు. ప్రజ్ఞాశాలి. ఇతడు భరుకచ్చం రాజ్య సరిహద్దులలో వున్న నాగ రాజులను ఓడించి, వారి రాజ్యాలను స్వాధీనపర్చు కున్నాడు. మొదట్లో దద్దరాజు వంశేయులు రాజస్థాన ఘూర్జర రాజుల సామంతులుగా వుంది, తరువాత బాదామీ చాళుక్యుల విధేయ సామంతులుగా మారారు. దద్దరాజు స్వతంత్ర పాలకుడిగా క్రీస్తుశకం 575 నుండి క్రీస్తుశకం 600 వరకు సుమారు 25 సంవత్సరాలు ఘూర్జర రాజ్యాన్ని పాలించాడు.

మొదటి దద్దరాజు కుమారుడు జయభటరాజు. ఇతడు తండ్రితో కలిసి అనేక యుద్ధాలు చేశాడు. ఇతడి పాలనాకాలం 15 సంవత్సరాలు (క్రీస్తుశకం 600–క్రీస్తుశకం 615). జయభటరాజు కుమారుడు రెండవ దద్దరాజుతండ్రి అనంతరం బ్రోచ్ రాజ్య సింహాసనాన్ని అధిష్టించాడు. ఇతడి రాజ్యానికి ఉత్తరాన మహీనది, దక్షిణాన కిమ్, పడమర సముద్రం, తూర్పున మాళవ, ఖాందేశ్ రాజ్యాలున్నాయి. నందిపురం ఈ వంశీయుల రాజధాని. నందిపుర నగరమే బ్రోచ్ లేక భరుకచ్చం. రెండవ దద్దరాజు నందిపుర రాజ్యాన్ని క్రీస్తుశకం 615 నుండి క్రీస్తుశకం 635 వరకు 20 సంవత్సరాలు ప్రశాంతంగా పాలించాడు.

రెండవ దద్దరాజు కాలం నుండి ఈ వంశీయులు కాలచురి రాజ వంశీయులతో వైరం కలిగి వున్నారు. రెండవ దద్దరాజు బాదామీ చాళుక్యుల సామంతుడు. ఇతడు, ఇతడి వంశీయులు రెండవ పులకేశికి, కాలచురి రాజులతో జరిగిన సంగ్రామాలలో సహాయపడ్డారు. కాలచురి రాజ్యాన్ని జయించిన చాళుక్యులు ఆ రాజ్యాన్ని తమ రాజ్యంతర్భాగంగా గ్రహించారు. రెండవ దద్దరాజు తరువాత అతడి కుమారుడు రెండవ జయభట, అతడి వంశీయులైన మూడవ దద్దరాజు, మూడవ జయభట, ఆహిరోల, నాలగవ జయభట నందిపురి రాజ్యాన్ని పాలించారు.

(స్వర్గీయ బిఎన్ శాస్త్రి గారి బ్రాహ్మణ రాజ్య సర్వస్వం ఆధారంగా)

## రండీ!కదలిరండి!!



మూఢనమ్మకాలను మూటగట్టి మూలనేసి,
అభ్యుదయభావాలతో
అందరిలో తేజం నింపి,
ఆ పూదోట ఫలాలను
ప్రజలకు అందించిన కారణజన్ముడు
కందుకూరి వీరేశలింగం.
సామాజిక రుగ్మతలు రూపుమాప
మానవత్వం,ఆత్మవిశ్వాసాలతో బలిష్టుడై,
అభ్యుదయరచనలకు వారధియై
కలం కదిలించి,
అక్షరాలలో ప్రాణం నిలుపుకొని
వాటితో సావాసం చేసిన
ఆత్మవిశ్వాసపు అణువతడు.
స్త్రీజాతి బతుకులు ఛిద్రం చేస్తున్న
బాల్యవివాహ వ్యవస్థకు
భరతవాక్యం పలికి,
మహిళాభ్యున్నతికి పెద్దపీటవేసిన
కలియుగ వామనుడు ఈతడు.
మూఢాచారాలను దునుమాడ
నడుంబిగించిన నవతేజం,
సతీసహగమనాన్ని కాలరాయగ
యముడై అవతరించిన ధీరతేజమూఈతడే.
అక్షరాలు సంధించడమే కాదు
ఆచరణలో పెట్టిన కార్యశీలీ
ఓ కందుకూరీ!
అందుకోవయ్యా నా అక్షర నివాళులు.
ఓ నా తెలుగు ప్రజల్లారా!
తెలుగు అక్షరవనంలో సిరిమల్లి,
తెలుగు వెలుగు,సామ్యవాది
కందుకూరి అడుగు జాడల్లో నడుద్దాం
నవ లోకం నిర్మిద్దాం.
రండీ,కదలి రండి.

వేమూరి శ్రీనివాస్
9912128967

## ఎలక్టోరల్ బాండ్లు




మనిషికి మనిషి దూరమైనట్టు
పైసాకు మనిషి దగ్గరైనట్టు
పార్టీలు ప్రజలకు దూరమైనవి
ఓటరు కోటరుకు అమ్ముడైనట్టు
నోటుకు మరికాస్త దగ్గరైనట్టు
ప్రగతికి చాలా దూరమైతుండు
ప్రజాస్వామ్య దేశంలో
రాజకీయ పార్టీలన్నీ
ఎలక్టోరల్ బాండ్లకు దగ్గరైనవి
ఆశ్రిత పెట్టుబడుదారులకు
ఆదుకునే అన్నలైనవి
ఎంత పార్టీకి అంత అన్నట్టు
అందిన కాడికి అందుకొని
గుట్టు చప్పుడు లేకుండా గమ్మగున్నవి
ప్రగతి కాముకులు కటకటాల పాలైనట్టు
ప్రజాద్రోహులంతా ప్రముఖులవుతున్నారు
అవినీతిపరులంతా అపరకుబేరులై
గుప్త దానాలకు గురువులౌతున్నారు
భూరి విరాళాలతో భారిగా
పార్టీల బొక్కసాలు నింపుతున్నారు
భారతదేశం ఏమవుతుందోనని
మేధావులంతా బిక్కుబిక్కుమంటూ
హెచ్చరికలు జారీ చేస్తున్నరు
బ్యాంకులు భయపడేటట్టు
కోర్టులు నిజమేమిటంటు మందలిస్తున్నవి
జనమంతా ఏమి జరగనట్టు
ఓటుకు నోటు కై నోరు తెరిచి
చూస్తున్నారు.....!

డా.ఎడ్ల కల్లేశ్
9866765126

## బావిలోకి తొంగిచూసిన పులి



అద్దంలో తనను తాను చూసుకుంటాడు
అందంగా ఉన్నానా లేదా తెలుసుకుంటాడు
మెరుగులు దిద్దుకుంటే మంచిదే!
ఎవరు ఏమి చేస్తున్నారో
తెలుసుకోవాలనుకోవడం
ఏమి మాట్లాడుతున్నారో
వినాలనుకోవడం
ఆసక్తినా,అది బలహీనతనా!
ఎవరి జీవితంలోకో తొంగి
చూడాలనుకోవడం
తలుపు సందులోంచి చూసి
వారి తలపులలో ఏముందో తెలుసుకోవడం
సబబా?
నీ అంతరంగంలోకి తొంగిచూడు
ఎదలోని గదుల్లో వెదుకులాడు
నీకు తెలియని నిన్ను తెలుసుకో
తెలుసుకోని మిన్నగా మసులుకో!
నీవు బలంగా ఉంటే భయమెందుకు
నిషేదపు నిశీధిలో విహారాలెందుకు?
రహస్యాలు తెలుసుకోవాలని
హాస్యపుపాలు కావడమెందుకు?
బావిలోకి తొంగిచూసిన పులి
బలి అయిన కథ తెలియదా?!

జగ్గయ్య.జి
9849525802

## నానీల తీరాన.. వాస్తవస్థితి సాక్షాత్కారం

తెలుగులో ఎన్ని కవితా ప్రక్రియలు కొత్తగా వచ్చినా నాని ప్రవాహానికి ఏ విధమైన అడ్డు లేని ప్రవాహంగా సాగుతోంది. గతంలో 'అక్షర నేత్రాలు' అనే కవిత సంపుటి వెలువరించిన లహరి ఇప్పుడు 'నానీల తీరాన' చేరారు. వాస్తవం, హాస్యం, వ్యంగం మేళవింపుతో చక్కని నానీలే వెలయించారు. **"మా ఊర్లో వానొస్తే/కాగితం పడవలు/మరి పట్నంలో/ కార్లే పడవలు"** పట్టణంలో **'ఉన్నతస్థితిని నానీలో చూపించారు కవయిత్రి. "గులాబీని చూసి/ నేర్చుకో ఓ మహిళా!/చుట్టూ ఓ/ముళ్ళ కంచ కూర్చుకో"** అందమైన పువ్వుకి రక్షణగా ముళ్ళు ఎలా ఉంటాయో, నేటి మహిళ కూడా ఆ విధంగా జాగ్రత్త పడమని చెప్పి హెచ్చరికలు చేస్తారు.

**"గుడిసెలో/ కొలువైన సరస్వతి/ లక్ష్మీ కటాక్షం లేక/ బడి మానేసింది"** డబ్బు లేకపోతే ఎంత సరస్వతి అయినా ఇంట్లో కూర్చోవాల్సిందే అన్న సత్యాన్ని, డబ్బు అవసరాన్ని, పేదరిక పతనాన్ని ఒక్క లైన్ లో ఎత్తి చూపింది కవయిత్రి. **"ఆటలాడితే/ ఆరోగ్యం మెరుగు/ మొబైల్ గేమ్స్ తో/ కంటి చూపు తరుగు "** నేడు జనజీవనాన్ని ప్రభావితం చేసే సెల్ ఫోన్ కలిగించే నష్టాన్ని, ఆట వల్ల ప్రయోజనాన్ని చిన్న నాని లో చెప్పడం అద్భుతం అనిపిస్తుంది . **"తినీ తినక/ కూడబెట్టుకున్నాడు/ ఇప్పుడు తినాలని,/ కానీ అరగదు"** కఠోరమైన




వాస్తవమిది. అందుకే ఏ వయసులో జరగాల్సిన ముచ్చట ఆ వయసులోను జరగాలి. వయసు ముదిరాక తినాలనుకున్నా రోగాలు, రొష్టులతో తినలేని పరిస్థితి.. తిన్నా ఆరగించుకోలేని దుస్థితి.

**"టమాటో నేడు/ చుక్కల్లో వేగుచుక్క/ రేపటికి అన్నాథలా రోడ్డు పక్క"** ధర పెరిగినప్పుడు, గిట్టుబాటు ధర దొరక్క రోడ్డున వృధాగా పడివేసే చిత్రాన్ని బొమ్మ కట్టి చూపించింది ఈ నాని. **"నక్షత్రాల హొటల్లో/ టిప్పు సుల్తాన్లు/ కూరలవ్వతో/ కొసరి బేరాలు"**

**"బట్టలు చిరిగిపోతే/ పేదరికం/ బట్టలు చింపుకుంటే ఫ్యాషనిజం"** నేటి ఫ్యాషన్ ప్రపంచ వికృత పోకడలని సూటిగా ఎండగట్టిన.. ఇటువంటి చాలా నానీలు పాఠకుడిని ఆలోచింప చేసి, సామాజిక మార్పుకు దోహదపడే నానీలు ఈ 'నానీల తేరాన' చదివి సేద తీరవచ్చు, చదివించి మనసుల్ని మార్చవచ్చు, మనకు మనం మార్చుకోనూ వచ్చు.

నానీల తీరాన (నానీల సంపుటి ) , రచన: ఎన్.లహరి , పేజీలు : 90, వెల: 150 /–, ప్రతులకు: ఎన్ లహరి, ఫ్లాట్ నెం.301, శ్రీరామ్ హోమ్స్, హెచ్.ఐ.జి. 96, ఫేస్–iv కాలనీ, వనస్థలిపురం, హైదరాబాద్ – 500070

–చలపాక ప్రకాష్ 9247475975

## అంతరంగిక భావాల సమాహారం " కొత్త చిగురు" కవిత్వం

కవిత్వం ఒక సృజనాత్మక సాహితీ ప్రక్రియ. సమాజ శ్రేయస్సును కాంక్షిస్తూ, ఆలోచింపచేస్తుంది. మనలోని ఆలోచనలకు, అనుభూతులకు అక్షర రూపం దాలుస్తుంది. అలా తన అంతరంగిక భావాల సమాహారమే శ్రీమతి "వైద్య సుజాత" గారి తొలి కవితా సంపుటి "కొత్త చిగురు". "సాహిత్యాభిరుచికి కారణం పుట్టింటివారైతే, మెట్టినింట్లో భర్త శ్రీ 'అల్లాడి శ్రీనివాస్' గారి ప్రోత్సాహంతో సాహిత్యం వైపు అడుగులు పడినాయంటారు" వైద్య సుజాత గారు. అనారోగ్యపు సమాజ మానసిక స్థితిని, కలమనే గళంతో వినిపించ డానికి, సంకల్పం చేసుకున్నారు. ఈ కవితా సంపుటిని పరిశీలిస్తే, ఇందులో వాస్తవిక పరిశీలనా దృష్టి, ప్రకృతి పట్ల అపారమైన ప్రేమ, మాతృభూమి పట్ల మమకారం, బాల్యం పట్ల స్పృహ, స్త్రీవాద అంశాలు ప్రస్ఫుటమవుతాయి.

"యత్ర నార్యస్తు పూజ్యంతే, రమంతే తత్ర దేవతాః" అన్నారు పెద్దలు. అలాంటి భారతీయ సంస్కృతికి నిలువెత్తు దర్పమైన ఆమెను 'ఆమెగా' చూడాలన్న కాంక్ష తో కూడిన "కుంకుమ పువ్వుల కన్నీరు" కవిత ఆలోచింపజేస్తుంది. మాతృభాషపై మమకారంతో కూడిన చక్కటి పదపరిమళాలు ఆకట్టుకుంటాయి. గడచిన కాలాన్ని జ్ఞాపకాలమూటలో భద్రపరచుకొని, గమ్యం వైపు అడుగులు వేసే దిశగా.. రేపటి ఉషోద యానికి స్వాగతం పలికే తీరు బాగుంది. ఆకలి కేకలు, బాధ్యతల నడుమ, అడుగులు తడబడుతున్న బాల్యాన్ని చూసి ఆవేదన చెందుతారు. "సరిజోడునెంచుకో.." కవితలో 'పరిణతి చెందని వ్యామోహాలు వద్దు' అంటూ.. ఆడపిల్లలకు హితవు చెబుతారు. అకాల వర్షం కర్షకుల కన్నీటి వానకు కారణమైందని దుఃఖించే కవిత "కన్నీటి వాన". నీలోకి నీవు తొంగి చూసినప్పుడే విజయానికి మార్గం సుగమవుతుందని "నిన్ను నీవు చదువుకో" కవితలో ప్రబోధిస్తారు. మనుషుల మనసుల్లో మార్పు వచ్చినప్పుడే స్వతంత్ర భారతికి నిజమైన అమృతోత్సవమని ఆకాంక్షిస్తారు. **"నాకు గుర్తు" కవితలో ఈ మసిపట్టిన గోడలన్నింటికీ/ నిస్వార్థపు సున్నం వేయిస్తే /మానవత్వపు చినుకులు వర్షిస్తాయే–ఏమో!!** అన్న కవితా వాక్యాలు ఆలోచింపచేస్తాయి. కాలాన్ని ఎదిరించి నిలబడే ప్రకృతి తత్వాన్ని "కొత్త చిగురు" లో చూస్తాము. "ఆయనో అక్షర బాణం గా తెలంగాణ యాసతో




కాళోజీని కొనియాడారు. "వృద్ధ వృక్షం" కవితలో ఆసరాగా నిలవాల్సిన వయస్సులో అందనంత దూరాన ఉన్న బిడ్డల గూర్చి తల్లిదండ్రులు పడే తపనకు కన్నీటి పర్యంతమవుతాము. నటనతో కాక, అంతరంగపు నవ్వుకు విలువనివ్వాలని "నవ్వు" కవిత చెబుతుంది. "మౌనం" కవితలో కలం కదలాలంటే.. మౌనం సిరాగా మారాలంటారు. "వెలుగు దివిటీ" కవిత అక్షరం ఔన్నత్యాన్ని తెలియజేస్తుంది.

తెలంగాణ సంస్కృతిని చాటి చెప్పేది, బతుకు చిత్రాల పాట నా బతుక మ్మ అంటూ.." నా బతుకమ్మ" కవితలో సంస్కృతి సాంప్రదాయాల పట్ల అవ్యాజమైన ప్రేమను వ్యక్తం చేస్తారు. కవిత్వాన్ని అమ్మ ప్రేమతో పోల్చు తారు. ఊసుల ఆర్ద్రత, వెచ్చని కలల కావ్యం, సంకల్పపు లంగరు, కలల సిరులు లాంటి పదాలు ఆకట్టుకుంటాయి. **ఉదయిస్తున్న ఆకాశానికి సింధూరాన్ని దిద్దిన సూర్యుడల్లే/ తల్లి పాలు తాగుతూ గెంతులేస్తున్న లేగ దూడల్లే..** లాంటి కవిత వాక్యాలు ఇట్టే చదివించుకుపోగలుగుతాయి. కుటుం బ సంబంధాల పట్ల ఆపేక్ష, దేశభక్తి, ఆధ్యాత్మికత, ప్రకృతి పట్ల పరిశీలన , ఎక్కువగా స్త్రీవాద ధోరణిలో వీరి కవిత్వం సులభశైలిలో పాఠకులను చదివిస్తూ, ఆలోచింపజేస్తుంది. 'కొత్త చిగురు' తన'సంకల్పం'గా నడకలు నేరుస్తున్న కలం పేరు సుజాత అంటూ శుభాకాంక్షలు తెలుపుతారు ముందుమాటలో "సుద్దాల అశోక్ తేజ" రచయిత్రి కవిత్వం "స్పష్టతతో, వస్తు వైవిధ్యంతో కూడి, పూర్తి అవగాహనతో కూడిన కవిత్వం" అని ముందుమాటలో డాక్టర్ ఎం వి పట్వర్ధన్ గారు అన్నట్లు ముమ్మాటికి నిజం.. చక్కటి ముఖచిత్రం, 72 కవితలతో కూడిన "కొత్త చిగురు" కవితా సంపుటి తప్పక చదవదగినది.

ప్రతులకు సంప్రదించవలసిన చిరునామా: వైద్య సుజాత, 3–408/16–12, రోడ్ నెంబర్: 17, హైటెక్ కాలనీ, మంచిర్యాల్ – 504208. లేదా పాలపిట్ట బుక్స్, హైదరాబాద్, సెల్ నెంబర్: 9848787284.

– లేదాళ్ళజయ, 8790182908

### తొల్త ముద్దెర కవితాసంపుటి ఆవిష్కరణ



మహబూబ్ నగర్ ఎం.వి.ఎస్. ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల విద్యార్థిని వల్లెకి శిరీష రచించిన "తొల్త ముద్దెర" కవితాసంపుటిని ఏప్రిల్ 6న కళాశాల ఆడిటోరియం లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా, ఆవిష్కర్తగా హాజరైన ప్రముఖ కవి ఉదయమిత్ర ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న వయసులోనే శిరీష కవితారచన చేయడం అభినందించదగ్గ విషయమన్నారు. విభిన్నమైన వస్తువులను తీసుకుని రాసిన కవితలు ఆలోచింపజేస్తాయన్నారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.పద్మావతి మాట్లాడు తూ తమ కళాశాల విద్యార్థులు కవిత్వం రాయడం, వారిని ప్రోత్సహిస్తున్న అధ్యాపకులను ఈ సందర్భంగా ఆమె అభినందించారు. గౌరవ అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ కాళోజీ అవార్డు గ్రహీత కోట్ల వేంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఎం.వి.ఎస్. డిగ్రీ కళాశాల నుంచి ఎంతోమంది కవులు ఉద్భవించారన్నారు. తొలి అడుగుతోనే శిరీష చక్కటి కవిత్వం ఆవిష్కరించిందన్నారు. విశిష్ట అతిథి డాక్టర్ బి.వెంకటయ్య మాట్లాడుతూ తన చుట్టూ ఉన్న సమాజాన్ని తనదైన శైలిలో శిరీష కవిత్వీకరించిందన్నారు. మరో విశిష్ట అతిథి డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ మాట్లాడుతూ కవిత్వం సమకాలీన సమాజాన్ని ప్రతిబింబించాలన్నారు.

## స్ఫూర్తి ప్రదాతలు అంటే ఎవరు?

### రజా హుస్సేన్ పుస్తకంపై సమీక్ష

అబ్దుల్ రజా హుస్సేన్ రాసిన 'స్ఫూర్తి ప్రదాతలు' పుస్తకం చదివే ముందు స్ఫూర్తి ప్రదాతలు అంటే ఎవరు అని ఆలోచించాను. స్ఫూర్తిగా నిలవడానికి గొప్పగొప్ప వ్యక్తులే కావలసిన అవసరంలేదు. అంబేద్కర్, లాల్ బహదూర్ శాస్త్రి, హిట్లర్ వంటివారితోపాటు అత్యంత సామాన్యమైన వ్యక్తులు కూడా నాకు స్ఫూర్తినిచ్చినవారిలో ఉన్నారు.ఒక్కసారిగా 50ఏళ్లు వెనక్కెళ్లాను. పొన్నూరు బస్టాండ్ లో మండుటెండలో ఓ 80 ఏళ్ల వృద్ధుడు బుట్టలో ముంజలు పెట్టుకుని అమ్ముతున్నాడు. మరోపక్క అన్ని అవయవాలు బాగానే ఉన్న ఓ వ్యక్తి అడుక్కుంటున్నాడు. ఆ అడుక్కుతినేవాడు గుర్తులేడుగానీ, ఆ వృద్ధుడు ఇప్పటికీ నా కళ్లలో మెదులుతాడు. ఎన్నో వందసార్లు నాకు గుర్తుకువచ్చాడు. ఆ వయసులో కూడా ఒకరిపై ఆధారపడ కుండా కష్టపడి ముంజలు అమ్ముతూ డబ్బు సంపాదించుకుం టున్నాడు. అతని నిజాయితీ, ఒకరిని యాచించ కుం డా ఆ కష్టపడేతత్వం నాకు బాగా నచ్చాయి. అతను నాకు స్ఫూర్తిగా నిలిచా డు. ఆ తర్వాత కూడా చాలా మంది అలాంటి వ్యక్తులు నాకు స్ఫూర్తి మంతులుగా కనిపించారు. నేను చిన్నప్పుడు ఓ తౌడు కొట్టులో పనిచేశారు. తౌడు కొనుగోలుకు తరచూ రైల్లో చెన్నై వెళ్లేవాడిని. ఆ రైల్లో ఓ అంధుడు స్కేళ్లు, పెన్నులు వంటివాటిని అమ్మేవాడు. అదే రైల్లో మరోపక్క కొందరు అంధులు పాటలు పాడుతూ అడుక్కునేవారు. స్కేళ్లు, పెన్నులు అమ్మే ఆ అంధుడు నాకు స్ఫూర్తి. వాస్తవానికి అతను అమ్మే వస్తువులు అవసరంలేకపోయినా, నేను వాటిని కొనేవాడిని. అలా నేను కొన్న ఇనప స్కేలు ఇప్పటికీ నా వద్ద ఒకటి ఉంది. అంబేద్కర్, లాల్ బహదూర్ శాస్త్రి వంటివారి పక్కన హిట్లర్ ఏంటని అనుకోవచ్చు. అంబేద్కర్, లాల్ బహదూర్ శాస్త్రి జీవితాలు నాకు స్ఫూర్తి. హిట్లర్ లక్ష్యం కోసం పట్టుదలగా పనిచేయడం నాకు స్ఫూర్తి. అతని లక్ష్యంవేరు. నా లక్ష్యం మాత్రం చదువు.నేను 7వ తరగతి మధ్యలో ఆర్థిక కారణాల వల్ల చదువు మానివేశాను. చాలా పనులు చేసి, చివరికి చేనేత కార్మికుడిగా నేత నేసేవాడిని. దాదాపు 8 ఏళ్ల తర్వాత మెట్రిక్ పరీక్షలు రాయాలనుకున్నాను. ఆ సమయంలోనే హిట్లర్ జీవిత చరిత్ర చదివాను. తన లక్ష్యం చేరుకోవడానికి హిట్లర్ కఠోర దీక్ష, పట్టుదలతో చేసిన ప్రయత్నం నాకు నచ్చింది. అనేక మందితోపాటు హిట్లర్ స్ఫూర్తితో అంతే పట్టుదలతో 7వ తరగతి మధ్యలో ఆపివేసిన నేను ఓ యజ్ఞంలా రాత్రి పగలు చదివి ఆరు నెలల్లోనే మెట్రిక్ పరీక్షలు రాసి, ఒకేసారి పాసయ్యాను.

అబ్దుల్ రజా హుస్సేన్ రాసిన 'స్ఫూర్తి ప్రదాతలు' విషయానికి వస్తే, ఇందులో 20 మంది ప్రముఖులు, సాధారణ వ్యక్తులు స్ఫూర్తి ప్రదాతలుగా ఎలా నిచిచారో చాలా చక్కగా తదైన శైలిలో వివరించారు. తెలుగులో ఎంఏ చేసి, డిగ్రీ కాలేజీలో తెలుగు అధ్యాపకులుగా, జర్నలిస్టుగా చేసిన అనుభవంతో చక్కటి తెలుగులో, పుస్తకం మొదలుపెడితే ఎక్కడా ఆగకుండా చదివే విధంగా రాశారు. పుట్టుకతోనే చూపులేని ఓ వ్యక్తి ప్రాథమిక విద్య నుంచి పీజీ వరకు ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణత సాధించారు. ప్రముఖ రచయిత అడవి బాపిరాజు నవలలపై పరిశోధన చేసి డాక్టరేట్ పొందారు. తాను చదివిన విశ్వవిద్యాలయంలోనే ఆచార్య పీఠాన్ని అలంకరించారు. ఆయనను వేలిపట్టుకుని ఆ స్థాయికి చేరుకునేవరకు నడిపించిన, ఆయన తండ్రి కూడా స్ఫూర్తిమంతులే. ఢిల్లీ ఐఐటీ విద్యార్థి, అమెరికాలోని ప్రతిష్ఠాత్మక హూస్టన్ విశ్వవిద్యాలయంలో డాక్టరేట్ పూర్తి చేశారు. ఆ తర్వాత పోస్ట్ డాక్టరేట్ కూడా పూర్తి చేసి, ఆయన చదివిన ఢిల్లీ ఐఐటీలోనే ప్రొఫెసర్ గా చేశారు. రిజర్వ్ బ్యాంక్ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ ఆయన శిష్యులే. అంతటి మహామనిషి ఇప్పుడు ఓ గిరిజన ప్రాంతంలో తలుపు కూడా లేని ఓ పూరి గుడిసెలో ఉంటూ గిరిజనాభివృద్ధికి పాటుపడుతున్నారు. గిరిజన పిల్లలకు చదువు చెబుతున్నారు. ఓ మూడు జతల దుస్తులు, ఓ టవల్, ఓ పాత సైకిల్ మాత్రమే ఆయన ఆస్తి. అంతటి చదువులు చదివి, అంత నిరాడంబరంగా జీవించేవాడే మనీషి. తెలుగు సాహిత్యంలో తళుక్కుమన్న మెరుపు తీగె ఆ చేనేత కార్మికుడు. 33 ఏళ్ల తర్వాత కంటిచూపు కోల్పోయారు. 1935–1975 మధ్య మన పరిసరాలలోని జీవితాలను కథలుగా రాసిన ఓ గొప్ప కథకుడు. అప్పటి ప్రఖ్యాత కథకులు తల్లావఝుల శివశం కర శాస్త్రి, మల్లాది రామకృష్ణ శాస్త్రిలు పూనుకొని ఆయన కథలను అచ్చు వేయించారు. ఆ కథలు, ఆ కథకుడు ఎంత గొప్పవారో మనం అర్థంచేసుకోవచ్చు.

ఓ రైస్ మిల్లు యజమాని 1944లోనే విద్య విలువ తెలుసుకుని తన స్వగ్రామంలో ఓ విద్యా సంస్థ నెలకొల్పేందేకు రూ.26వేల రూపాయలు ఇచ్చారు. ఆయన పేరుతోనే ఓ స్కూల్ ని ఇప్పటికీ నిర్వహిస్తున్నారు.ఈ పాఠశాలలో చదివిన అనేక మంది దేశవిదేశా లలో ఉన్నత స్థితిలో ఉన్నారు. అదే పాఠశాలలోని ఓ తెలుగు మాస్టార్ పద్య కావ్యాలు రాయడంలో, అవధానాలు చేయడంలో దిట్ట. జ్ఞానపీఠ అవార్డు గ్రహీతలు విశ్వనాథ సత్యనారాయణ, ప్రముఖ కవి డాక్టర్ సి.నారాయణ రెడ్డి ఇద్దరూ ఆయన అవధానాన్ని మెచ్చుకున్నారు. విశ్వనాథ సత్యనారాయణ గారైతే ఏకంగా ఆ మాస్టార్ కాలికి గండపెండేరం తొడిగారు.పుట్టుకతోనే అంధుడైన ఓ విజ్ఞాని గణిత శాస్త్రాన్ని ఔపోసనపట్టి గణితావధానం లో దిట్టగా నిలిచారు. అంకెలు ఎలా ఉంటాయో కూడా తెలియని ఆయన గణిత బ్రహ్మగా కీర్తి పొందారు. నాలుగు వేల ఏళ్లకు సరిపడా క్యాలండర్ ని తయారు చేశారు.ఆమెకు ఇప్పుడు 110 సంవత్సరాల వయసు. ఆమెకు చదువులేదు. తల్లిదండ్రులు దినసరి కూలీలు.పేదరికంలో జీవించింది. ఆమె శ్వాస, ధ్యాస, భాష, చివరికి ఆమె ఊపిరి కూడా చెట్లే. పర్యావరణ ప్రేమికురాలిగా కేంద్ర ప్రభుత్వం ఆమెని గుర్తించి 'పద్మశ్రీ'తో సత్కరించింది. సంకల్ప బలం ఉంటే ఎంత ఎత్తుకైనా ఎదగవచ్చని నిరూపించారు నటుడిగా, చేనేత కార్మికుడిగా జీవితాన్ని ప్రారంభించిన ఓ వ్యక్తి.




చేనేత కార్మికుడి నుంచి మాస్టర్ వీవర్ గా ఎదిగాడు. వస్త్రవ్యాపారిగా నాణ్యతకు ప్రాధాన్యత ఇస్తూ మంచి పేరు సంపాదించారు. పొట్ట కూటికోసం నేత నేసిన ఆ కార్మికుడు ఇప్పుడు వందల మందికి ఉపాధి కల్పిస్తున్నారు. కళాకారుడి నుంచి కళాపోషకుడిగా ఎదిగారు. నటుడు, కార్మికుడు, వ్యాపారవేత్త, సౌమ్యుడు, సహృదయుడు, కళాపోషకుడు..వంటి పార్శ్యాలున్న అరుదైన వ్యక్తి అతను. అతనికి కాళ్లు కదలవు, మెడ నిలవదు.చిత్రలేఖనే అతని ఆయుధం. 7వ తరగతి తర్వాత అతనికి కష్టాలు ప్రారంభమయ్యాయి. మొదట కాళ్లు, కీళ్ల నొప్పులు. తర్వాత మెడ నిలవని పరిస్థితి. తండ్రి నింపిన ధైర్యంతో గురువులు, శిక్షణ లేకుండానే చిత్రకారుడిగా ఎదిగారు. ఆమెకు రెండు చేతులూ లేవు. అయినా, అధైర్యపడలేదు. కాలి వేళ్లతోనే పెన్సిల్, కుంచె పట్టుకుని చిత్రాలు గీయడం మొదలుపెట్టింది. చిత్రకళా ప్రపంచంలో ఓ స్థానాన్ని సంపాదించుకుంది.

కళ కళ కోసం కాదు, సమాజం కోసం అని కళ్లకు కట్టినట్లు చూపిస్తు న్నారు ప్రముఖ చిత్రకారుడు మరొకరు. అబద్ధం ఆడనంటే ఓ బొమ్మ గీసిస్తారు. మందుకొట్టనంటే ఓ బొమ్మ, పొగతాగనంటే ఇంకో బొమ్మ గీసిస్తారు. ఇవన్నీ ఫ్రీగానే ఇస్తారు. అదే ఆయన ప్రత్యేకత. మరో ప్రకృతి ఆరాధకుడు, ప్రకృతి ఉపాధ్యాయుడు. మొక్కలు, పక్షులే అతని ప్రపంచం. వనమూలికా వైద్యం గురించి పుస్తకాలు రాశారు.పర్యావరణ పరిరక్షణ కోసం పోరాడిన తొలి ఉద్యమకారిణి. దోమలను సంహరించే డీడీటీం(Dichloro-Diphenyl-Trichloroethane) మందు వల్ల పర్యావరణానికి జరిగే హాని, మానవాళికి జరిగే నష్టం గురించి ఆమె ప్రపంచానికి చాటిచెప్పారు. వాస్తవ జీవితంలో ఎన్నో ఒడిదుడుకులతో వచ్చిన ఓ సునామీనే తట్టుకున్న నిజమైన మహిళాభ్యుదయవాది ఓ తల్లి. భర్త మానసికక పరిస్థితి బాగోలేక ఇల్లు వదిలివెళ్లిపోతే, పేదరికం అనుభవిస్తూ చెక్కుచెదరని ఆత్మవిశ్వాసంతో జీవితంలో ఆటుపోట్లను ఎదుర్కొంటూ, ఎంఏ పూర్తి చేసి, డీఎస్సీ రాశారు.ప్రభుత్వ టీచర్ ఉద్యోగం పొందారు. ఇద్దరు పిల్లలను ప్రయోజకులను చేశారు. ఓ సాధారణ పేద మహిళ ధీరవనితగా నిలిచారు. సంగీత లోకంలో ఓ వేగుచుక్క, ఫిడేలు వాయిద్య పరికరానికి ఓ రూపంగా నిలిచిన మన తెలుగువాడు, మరుగుజ్జు అయినా ఇస్లామిక్ సంస్కృతికి అద్దంపట్టే, ఆకాశాన్ని తాకే ఆలోచనలతో గొప్ప చిత్రాలను గీసిన మహాచిత్రకారుడు, 91 ఏళ్ల వయసులోనూ పేదల డాక్టర్ గా, మదర్ ఆఫ్ ఇండోర్ గా నిలిచి, పద్మశ్రీ అవార్డు అందుకున్న గైనకాలజిస్ట్ డాక్టర్, ఇంగ్లీష్ చానల్ ఈది, మెగల్లాన్ సంధిని దాటిన మగధీరుడు, మన మరో తెలుగువాడు... ఇలా వారంతా ఎలా స్ఫూర్తిమంతులుగా నిలిచారో రజాహుస్సేన్ పాఠకుల్ని ఆకట్టుకునే విధంగా రాసిన తీరు చాలా బాగుంది. తెలుగు భాషా సౌందర్యాన్ని ఒడిసిపట్టిమరీ ఈ పుస్తకాన్ని రాశారు. చదవడం వచ్చిన అన్ని వయసులవారు చదవదగిన పుస్తకం ఇది.

పుస్తకం పేరు : స్ఫూర్తి ప్రదాతలు, రచయిత : అబ్దుల్ రజా హుస్సేన్, పుస్తకం ధర : రూ.120, పుస్తకాలు లభించు చోటు: తిరంగా ముసల్మాన్ ప్రచురణలు, 11–5–410, ఫ్లాట్ నెం.402 లిలీ బ్లాక్, నయాముల్ కాసిం అపార్ట్ మెంట్స్, రెడ్ హిల్స్, హైదరాబాద్–50000

–శిరందాసు నాగార్జున, 9440222914

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com
SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

## భారత్‌లో 2 లక్షల ఖాతాలపై ఎక్స్ నిషేధం



ఎలాన్ మస్క్ నేతృత్వంలోని సోషల్ మీడియా ఫ్లాట్ఫామ్ ఎక్స్ పెద్ద సంఖ్యలో భారతీయుల ఖాతాలపై నిషేధం విధించింది. ఐటీ నియమాలు 2021 ఉల్లంఘన కారణంగా ఫిబ్రవరి 26 నుంచి మార్చి 25 మధ్య మొత్తం 2,12,627 ఖాతాలను తొలగించినట్లు పేర్కొంది. వీటిలో చిన్నారులపై లైంగిక వేధింపులను, నగ్న దృశ్యాలు ప్రోత్సహించే ఖాతాలు ఉన్నాయని తెలిపింది. కంపెనీ నెలవారీ నివేదికలో ఈ విషయాన్ని వెల్లడించింది. భారత్లోని యూజర్ల నుంచి 5,158 ఫిర్యాదులను స్వీకరించాం. వాటిలో 86 ఫిర్యాదుల్ని ప్రాసెస్ చేశాం. పరిశీలన అనంతరం వాటిలో 7 అకౌంట్లను రద్దు చేశాం అని ఎక్స్ తెలిపింది. భారత్ యూజర్ల నుంచి వచ్చిన ఫిర్యాదుల్లో వేధింపులు (3,074), ద్వేషపూరిత ప్రవర్తన (412), అడల్ట్ కంటెంట్ (953) వేధింపులు (359).. వంటి అంశాలకు సంబంధించినవి ఉన్నాయని పేర్కొంది. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించేలా ఉన్న 1,235 ఖాతాలను తొలగించినట్లు వెల్లడించింది. ఇదిలా ఉండగా.. జనవరి 26 నుంచి ఫిబ్రవరి 25 మధ్య 5,06,173 ఖాతాలను మైక్రో బ్లాగింగ్ సైట్ తొలగించిన విషయం తెలిసిందే.




## రూ.10 వేల కోట్ల ఎన్టీపీసీ గ్రీన్ ఐపీవో

ప్రస్తుతం, భారతీయ స్టాక్ మార్కెట్లో ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్లు (ఐపిఓ) ఒకదాని తర్వాత ఒకటి స్టాక్ మార్కెట్లోకి అడుగు పెడుతున్నాయి. పెద్ద, చిన్న కంపెనీలు ప్రైమరీ మార్కెట్ డోర్ బెల్ కొడుతున్నాయి. మార్కెట్లోకి ఏ కంపెనీ వచ్చినా.. పెద్ద, చిన్న తేడా చూపకుండా పెట్టుబడిదార్లు ప్రేమను కురిపిస్తున్నారు. ఇప్పుడు ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ కూడా ఐపిఓ ప్రవాహంలోకి దిగుతోంది. సుమారు 10 వేల కోట్ల రూపాయల విలువైన ఐపిఓతో ప్రైమరీ మార్కెట్ ముందుకు రాబోతోంది. 2022లో లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఐపిఓ తర్వాత, ఒక ప్రభుత్వ రంగ సంస్థ ప్రారంభిస్తున్న అతి పెద్ద ఇష్యూ ఇదే. ఈ ఐపిఓ ద్వారా వచ్చే డబ్బును సౌర శక్తి, గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా వంటి వాటిలో పెట్టుబడులకు ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ ఉపయోగిస్తుంది. ఈ భారీ ఐపిఓను నిర్వహించడానికి 4 పెట్టుబడి బ్యాంకులను కూడా కంపెనీ ఎంపిక చేసింది.

**క్యూలో నిలబడ్డ 12 ఇన్వెస్ట్మెంట్ బ్యాంకులు:** మనీ కంట్రోల్ నివేదిక ప్రకారం, దాదావు 12 ఇన్వెస్ట్మెంట్ బ్యాంకులు ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ పబ్లిక్ ఆఫర్ పట్ల ఆసక్తి కనబరిచాయి. వాటి నుంచి.. ఐడీబీఐ క్యాపిటల్ మార్కెట్స్ అండ్ సెక్యూరిటీస్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్, ఐఐఎఫ్ఎల్ సెక్యూరిటీస్, నువామా వెల్త్ మేనేజ్మెంట్ను ఎన్టీపీసీ గ్రీన్ ఎంచుకున్నట్లు మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. గోల్డ్మన్ సాక్స్, యాక్సిస్ క్యాపిటల్, ఐసీఐసీఐ సెక్యూరిటీస్, డామ్ క్యాపిటల్ వంటి పెద్ద పెట్టుబడి బ్యాంకులు కూడా ఈ రేసులో పాల్గొన్నాయి. ఎన్టీపీసీ గ్రీన్ అనేది ఎన్టిపిసి అనుబంధ సంస్థ. 2022 ఏప్రిల్లో ఈ కంపెనీని ఎన్టీపీసీ ఏర్పాటు చేసింది. దీనినిలో పూర్తి వాటా, అంటే 100 శాతం యాజమాన్య వాటా ఎన్టీపీసీదే. గతంలో, ఈ అనుబంధ సంస్థలో 20 శాతం వాటాను ఒక పెద్ద పెట్టుబడిదారుకు ఇవ్వడానికి ఎన్టీపీసీ ప్రయత్నించింది. మలేషియాకు చెందిన ప్రముఖ ఇంధన సంస్థ పెట్రోనాస్ ఈ వాటా కోసం సుమారు 460 మిలియన్ డాలర్లను ఆఫర్ చేసింది. అయితే, వాటాను విక్రయించకూడదని ఆ తర్వాత ఎన్టీపీసీ నిర్ణయించుకుంది.

**25 గిగావాట్ల సామర్థ్యంతో ప్లాంట్:** ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ సిఈఓ మోహిత్ భార్గవ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో.. కంపెనీ ఐపిఓ 2025 ఆర్థిక సంవత్సరంలో వస్తుందని చెప్పారు. ఎన్టీపీసీ గ్రీన్ ప్రస్తుతం 8 గిగావాట్ల సామర్థ్యం గల ప్లాంట్తో పని చేస్తోందని అన్నారు. దీనిని 25 గిగావాట్లకు పెంచాల్సి ఉందన్నారు. ఈ విస్తరణకు అవసరమైన మూలధనం కోసం వీలైనంత త్వరగా ఐపీఓ తీసుకురావాలని కంపెనీ భావిస్తోంది.

## భారత్‌లో టెస్లా షురూ




ప్రముఖ ఎలక్ట్రిక్ కార్ల దిగ్గజం టెస్లా భారత్లో తన మ్యాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ ఏర్పాటుపై కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ కీలక ప్రకటన చేశారు. టెస్లా అధినేత ఎలోన్ మస్క్ భారత్లో టెస్లా ఇకో సిస్టమ్ను ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. పియూష్ గోయల్ చెప్పిన దాని ప్రకారం..మస్క్ భారత్ ఆటోమొబైల్ రంగం లాభదాయకమైన మార్కెట్గా మాత్రమే కాకుండా ప్రపంచ మార్కెట్లకు సేవలందించే వ్యూహాత్మక ప్రదేశంగా భావిస్తున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మూడో సారి ప్రధానిగా బాధ్యతలు చేపడతారే నమ్మకం తమకు ఉందన్నారు. తద్వారా అన్ని ప్రధాన కంపెనీలు భారత్లో అడుగు పెట్టేందుకు ఆసక్తి చూపిస్తున్నాయని తెలిపారు. ఎలక్ట్రిక్ మొబిలిటీలో దేశం సాధించిన పురోగతిని ప్రపంచం గమనించిందని ఉద్ఘాటించారు.

## ధర తక్కువ... మైలేజీ ఎక్కువ

### మార్కెట్‌లో దుమ్మురేపుతున్న బైక్‌లు



ప్రస్తుతం మార్కెట్లో ఆటోమొబైల్స్ హవా నడుస్తోంది. వాహన ప్రియులు ముఖ్యంగా మంచి సామర్థ్యవంత మైన బైక్లను కొనేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. తక్కువ ధరలో మంచి శక్తివంతమైన పరిస్థితి, మైలేజీ కలిగిన బైక్లను కొనుక్కోవాలని ప్లాన్ చేస్తున్నవారు ఇక్కడ కొన్ని బైక్లను పరిశీలించవచ్చు. దాదావు 125 సీసీ సెగ్మెంట్లలో ఉన్న నాలుగు బైక్లు తక్కువ ధరలో అందుబాటులో ఉన్నాయి. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.

**టివిఎస్ రైడర్ 125**

ప్రస్తుతం టీవీఎస్ రైడర్ బైక్కు మార్కెట్లో సూపర్ డూపర్ డిమాండ్ ఉంది. ఈ టీవీఎస్ బైక్ 125 సిసి సెగ్మెంట్లో అందుబాటులో ఉంది. ఇది 124.8 సీసీ సామర్థ్యం గల ఇంజన్ను కలిగి ఉంది. 11.4 బిహెచ్పి, 11.22 న్యూటన్ మీటర్ టార్క్ ఉత్పత్తి చేస్తుంది. ఈ బైక్ ఒక లీటర్ పెట్రోల్తో దాదావు 67 కిలోమీటర్లు ప్రయాణం చేస్తుంది. దీని ధర రూ.95 వేల ఎక్స్-షోరూమ్ ధర నుండి మొదలవుతుంది. టాప్ వేరియంట్ను రూ.1.03 లక్షల ఎక్స్-షోరూమ్ ధరతో కొనుగోలు చేయవచ్చు.

**హీరో ఎక్స్ట్రీమ్ 125 ఆర్**

హీరో ఎక్స్ట్రీమ్ 125ఆర్ బైక్ అద్భుతమైన లుక్, డిజైన్తో వాహన ప్రియులను ఆకట్టుకుంటోంది. దేశంలోనే అతి పెద్ద ద్విచక్ర వాహన తయారీదారు హీరో మోటోకార్ప్ ద్వారా ఇది అందించబడుతుంది. ఈ బైక్లో అద్భుతమైన ఫీచర్లు ఉన్నాయి. ఇందులో 124.7 సిసి సింగిల్ సిలిండర్ ఇంజన్ను అమర్చారు. దీని కారణంగా బైక్ 10.5 న్యూటన్ మీటర్ల టార్క్తో సహా 11.4 బిహెచ్పిని పొందుతుంది. ఈ బైక్ లీటర్ పెట్రోల్తో దాదావు 66 కి.మీ మైలేజీని అందిస్తుంది. దీని ధర కూడా రూ.95 వేల నుంచి రూ.99,500 ఎక్స్ షోరూమ్ వరకు ఉంటుంది.

**బజాజ్ పల్సర్ ఎన్ఎస్ 125**

యూత్ని అట్రాక్ట్ చేయడంలో బజాజ్ పల్సర్ బైక్ ఎప్పుడూ ముందుంటుంది. అందువల్లనే కంపెనీ కొత్త కొత్త మోడల్ను తీసుకొస్తుంది. అయితే బజాజ్ పల్సర్ 125ని ఎన్సిరీస్లో అమ్మకానికి అందుబాటులోకి తెచ్చిన కంపెనీ. ఈ బైక్లో 124.45 సిసి సింగిల్ సిలిండర్ ఇంజన్ను అమర్చారు. దీని కారణంగా బైక్ 12 పిఎస్, 11 న్యూటన్ మీటర్ టార్క్ను ఉత్పత్తి చేస్తుంది. మైలేజీ పరంగా కూడా ఈ బైక్ దుమ్ముదులిపేస్తుంది. ఒక లీటర్ పెట్రోలుతో ఈ బైక్ దాదావు 65 కి.మీ ప్రయాణం చేస్తుంది. దీని ధర రూ.1లక్ష ఎక్స్ షోరూమ్గా ఉంది.

**హోండా ఎస్పి125**

125 సిసి సెగ్మెంట్లో ఎస్పి 125ని హుండా కూడా మార్కెట్లోకి తీసుకువచ్చింది. ఈ బైక్ లీటర్ పెట్రోల్కు 60 కి.మీ మైలేజీని అందిస్తుంది. ఇందులో కంపెనీ 123.94 సిసి ఇంజన్ను అందించింది. దీని కారణంగా ఇది 10.72 బిహెచ్పి, 10.9 న్యూటన్ మీటర్ టార్క్ను ఉత్పత్తి చేస్తుంది. కాగా దీని ధర రూ.86 వేల ఎక్స్ షోరూమ్ నుంచి స్టార్ట్ అవుతుంది. అందువల్ల తక్కువ ధరలో మంచి శక్తివంతమైన బైక్ను కొనుక్కోవాలని అనుకున్నట్లయితే వీటిని పరిశీలించవచ్చు.

# మనకి పెట్రోల్ ధరల బాదుడు

### ఇజ్రాయేల్ ఇరాన్ యుద్ధం ఎఫెక్ట్ ఖాయం



మధ్యప్రాచ్యంలో ఎప్పుడు ఎలాంటి ఉద్రిక్తతలు వచ్చినా వెంటనే అది పెట్రో ధరలపై ప్రభావం చూపిస్తుంది. ఇప్పుడు ఇజ్రాయేల్, ఇరాన్ యుద్ధంతో ఆ ఎఫెక్ట్ కనిపిస్తూనే ఉంది. ప్రస్తుతానికి అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు 1% మేర పెరిగాయి. ఇరాన్ రాయబార కార్యాలయంపై ఇజ్రాయేల్ యుద్ధ విమానం దాడి చేసిందన్న వివాదంతో మొదలైన ఈ యుద్ధం ఇప్పుడిప్పుడే తీవ్ర రూపం దాల్చుతోంది. అటు ఇరాన్ ఇజ్రాయేల్పై మిజైల్స్తో విరుచుకుపడింది. ఈ ఉద్రిక్తతల కారణంగా చమురు సరఫరాకి అంతరాయం కలిగే ప్రమాదముంది. ఇరాన్ దాడులు మొదలు పెట్టిన తరవాత చమురు ధరలపై కచ్చితంగా ప్రభావం ఉంటుందని అనలిస్టు చెప్పారు. అందుకు తగ్గట్టుగానే ఇప్పుడు ధరల్లో మార్పు మొదలైంది. సూయెజ్ కాలువని మూసేస్తామని ఎప్పటి నుంచో ఇరాన్ బెదిరిస్తోంది. అదే జరిగితే చమురు సరఫరాకి బ్రేక్ పడుతుంది. ధరలూ పెరిగిపోతాయి. నిజానికి...ఇజ్రాయేల్-గాజా యుద్ధంతోనే అంతర్జాతీయంగా చమురు ధరలపై ప్రభావం పడింది. ఇప్పుడు ఇరాన్ కూడా వచ్చి చేరడం వల్ల ధరలు మరింత పెరిగే అవకాశముంది. ప్రస్తుతానికి బ్యారెల్ క్రూడ్ ఆయిల్ ధర 80డాలర్లుగా ఉంది. అయితే...ఇరాన్ ఇజ్రాయేల్ యుద్ధం ముదిరితే మాత్రం దాదావు 100 డాలర్ల వరకూ ధరలు పెరిగే అవకాశముందని అంచనా వేస్తున్నారు. మార్కెట్లో స్థిరత్వం కోసం ఇప్పటికే ఓపిఈసి చమురు సరఫరాని కొంత వరకూ తగ్గించాయి. ధరల్లో పెద్దగా మార్పు లేకపోయినా...ఇప్పుడు ఇరాన్,ఇజ్రాయేల్ యుద్ధంతో కచ్చితంగా పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. చమురుని భారీ ఎత్తున దిగుమతి చేసుకుంటున్న భారత్లో ఈ ఎఫెక్ట్ గట్టిగానే కనిపించేలా ఉంది. ఇలాంటి టెన్షన్స్ ఎప్పుడు వచ్చినా భారత్ చమురు ధరలు మారుతూ ఉంటాయి. మధ్యప్రాచ్యంపైనే చమురు దిగుమతుల కోసం ఎక్కువగా ఆధార పడడం వల్ల ఇక్కడ ఎలాంటి ఇబ్బంది వచ్చినా ఇక్కడ ఇండియన్స్కి పెట్రోల్ డీజిల్ ధరలు మారిపోతున్నాయి. అయితే..కేవలం మధ్యప్రాచ్య దేశాలపైనే కాకుండా వేరే దేశాల నుంచీ దిగుమతి చేసుకునేందుకు ప్రయత్నాలు చేస్తోంది భారత్. రష్యా నుంచి 2023లో 35% మేర చమురు దిగుమతి చేసుకుంది. అప్పటికే రష్యా-ఉకయిన్ యుద్ధం కారణంగా అంతర్జాతీయంగా చమురు సరఫరాపై ప్రభావం పడింది. ఆ సమస్య రాకుండానే నేరుగా రష్యాతోనే ఒప్పందం కుదుర్చుకుని చమురు తెచ్చుకుంది. ఇప్పుడు కూడా మళ్లీ రష్యాపైనే ఆధారపడుతుందా అన్నదే కీలకంగా మారింది. ఇజ్రాయేల్, ఇరాన్ యుద్ధంపై ఇప్పటికే భారత్ స్పందించింది. రెండు దేశాలూ శాంతించాలని కోరింది. కవ్వింపు చర్యలు ఆపేయాలని విజ్ఞప్తి చేసింది. ప్రపంచ దేశాలూ ఈ యుద్ధంపై ఉత్కంఠగా ఉన్నాయి. ఎప్పుడు ఇది ఉద్రిక్తంగా మారుతుందోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇరాన్ దాడుల్ని ఖండించిన అమెరికా ఇజ్రాయేల్కి అన్ని విధాలుగా అండగా ఉంటామని ప్రకటించింది. అటు ఇజ్రాయేల్ ప్రధాని నెతన్యాహు ఎదురు దాడికి సిద్ధంగా ఉండాలంటూ సైన్యానికి ఆదేశాలిచ్చారు. ఫలితంగా రానున్న రోజుల్లో ఇది ఎటుకి దారి తీస్తుందోనన్న ఉత్కంఠ నెలకొంది.

# హియరింగ్ కేర్ ప్రొవైడర్ హెర్జాప్ 100వ స్టోర్



హైదరాబాద్ : అత్యుత్తమ వినికిడి సంరక్షణ పరిష్కారాలకు ప్రసిద్ధి చెందిన హర్జాప్, జూబ్లీ హిల్స్లో తన 100వ స్టోర్ను గ్రాండ్గా ప్రారంభించిన అద్భుతమైన విజయాన్ని జరుపుకుంది. 100 ఫ్లాగ్షిప్ స్టోర్ ప్రారంభోత్సవంతో, భవిష్యత్తులో ఆర్థిక ఏడాది2026 మరియు 500 నాటికి భారతదేశం అంతటా 250 స్టోర్లను ఏర్పాటు చేయాలని బ్రాండ్ లక్ష్యంగా పెట్టుకుంది. వినికిడి ఆరోగ్య సంరక్షణను అందరికీ అందుబాటులోకి తీసుకురావాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. హెర్జాప్ యొక్క 100వ ఫ్లాగ్షిప్ స్టోర్ని సీమెన్స్ హియరింగ్ ఇన్స్ట్రుమెంట్స్ మాజీ సిఈఓ ఎస్కె. శర్మ, హెర్జాప్ వ్యవస్థాపకుడు మరియు మేనేజింగ్ డైరెక్టర్ రాజా ఎస్ ఆరంభించిన సందర్భంగా వారు మాట్లాడుతూ 100 స్టోర్ల మైలురాయిని చేరుకోవడం భారతదేశంలో వినికిడి సంరక్షణలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి మా అచంచలమైన అంకితభావానికి మరియు నిబద్ధతకు నిదర్శనం. హర్జాప్ వద్ద మా లక్ష్యం వ్యక్తులకు జ్ఞానం మరియు సన్నద్ధం చేయడం. వారి వినికిడి ఆరోగ్యం మరియు మా అర్ధ శతాబ్దపు సుదీర్ఘ వారసత్వం బాధ్యత వహించాలనే విశ్వాసం మా వినియోగదారులకు సమగ్రమైన మరియు ఇంటరాక్టివ్ విధానాన్ని అందించడానికి మా వినికిడి అనుభవ దుకాణాలు రూపొందించబడ్డాయి. హై-ఎండ్ వినికిడి సంరక్షణ పరిష్కారాలను అందించడంలో 47 సంవత్సరాల వారసత్వంతో, హర్జాప్ యొక్క వినికిడి అనుభవ దుకాణాలు సాంప్రదాయ వినికిడి క్లినిక్లను పునర్నిర్వచించాయి. వారు సంపూర్ణ వాతావరణాన్ని అందిస్తారు, మెరుగైన వినికిడి ఆరోగ్యం కోసం వారి ప్రయాణంలో వ్యక్తులను శక్తివంతం చేస్తారు. ప్రతి స్టోర్ అసెస్మెంట్ల నుండి నెక్స్ట్-జెన్ హియరింగ్ ఎయిడ్స్ వరకు, ఆడియోలజిస్టతో వ్యక్తిగతీకరించిన సంప్రదింపుల వరకు సమగ్రమైన సేవలను అందిస్తుంది. బ్రాండ్ రిమోట్ డయాగ్నసిస్ మరియు వర్చువల్ షాపింగ్ కోసం డిజిటల్ సూట్ను కూడా అందిస్తుంది. దక్షిణ భారతదేశంలోని ఐదు రాష్ట్రాలు, ఆగ్నేయంలో ఛత్తీస్గఢ్, నైరుతిలో మహారాష్ట్ర మరియు తూర్పున పశ్చిమ బెంగాల్తో సహా ఎనిమిది రాష్ట్రాల్లోని 100 స్టోర్లలో 150 మందికి పైగా ఆడియోలజిస్ట బృందంతో, ఖాతాదారుల వినికిడి హెర్జాప్ ఖచ్చితమైన శ్రద్ధను నిర్ధారిస్తుంది అన్నారు.

# దేశంలో ఈ ఎలక్ట్రిక్ బైక్లకు పిచ్చ క్రేజ్



దేశంలో ఎలక్ట్రిక్ వాహనాలకు ఆదరణ పెరుగుతోంది. , డీజిల్తో నడిచే వాహనాలకు ప్రత్యామ్నాయంగా ప్రజలు ఈవీలపై మొగ్గు చూపిస్తున్నారు. ఈ ఎలక్ట్రిక్ స్కూటర్లకు భారత్లో డిమాండ్ అధికంగా ఉంటుంది.. ఎలక్ట్రిక్ బైక్లపై కూడా ప్రజలు మక్కువ చూపుతున్నారు. దేశంలో కొన్ని ప్రసిద్ధి పొందిన ఎలక్ట్రిక్ బైక్ (ఎలక్ట్రిక్ బైక్లు) వివరాలు . అల్ట్రావైయోలెట్ ఎఫ్ 77 భారత మార్కెట్లో మొట్టమొదటి ఎలక్ట్రిక్ సూపర్ బైక్ అల్ట్రావైయోలెట్ ఎఫ్ 77. ఈ బైక్ 10.5 కిలోవాట్ హెడ్జెస్ బ్యాటరీ ప్యాక్ను కలిగి ఉంటుంది. 27 కిలోవాట్ఎలక్ట్రిక్ మోటార్తో పనిచేస్తుంది. బెంగళూరుకు చెందిన అల్ట్రా వైలెట్ రూపొందించిన ఎఫ్77 బైక్ గ్లోబల్ మార్కెట్లోకి కూడా ప్రవేశించనుంది. ఈ ఎలక్ట్రిక్ బైక్లో అమర్చిన బ్యాటరీ ఫుల్ ఛార్జింగ్తో 307 కి.మీల రేంజ్ ఇవ్వగలదని సంస్థ గుర్తించింది. అల్ట్రావైయోలెట్ ఎఫ్ 77ఎలక్ట్రిక్ సూపర్ బైక్ యొక్క టాప్-స్పీడ్ గంటకు 147 కి.మీ వేగంతో ప్రయాణిస్తుంది. ఈ బైక్ 3 విభిన్న రైడింగ్ మోడ్లతో ప్రయాణిస్తుంది. గ్లైడ్, కంబాట్ మరియు బాలిస్టిక్ మోడ్లను కలిగి ఉంది. ఎఫ్77 ఎట్రిక్ బైక్ వివిధ కనెక్టివిటీ సౌకర్యాలు మరియు భద్రతా లక్షణాలను కలిగి ఉంది. గరిష్ఠంగా 36.2 బిహెచ్పి పవర్ మరియు 95 ఎన్ఎమ్ టార్క్ను ఉత్పత్తి చేస్తుంది. రివోల్ట్ ఆర్వి 400: పెట్రోల్ బైక్లకు ప్రత్యామ్నాయంగా ఎలక్ట్రిక్ బైక్ను కొనుగోలు చేసుకునే కస్టమర్లు ఓసారి రివోల్ట్ ఆర్వి 400 ఎలక్ట్రిక్ బైక్ను పరిశీలించవచ్చు. రివోల్ట్ ఆర్వి 400 ఎలక్ట్రిక్ బైక్పై సంస్థ దీర్ఘకాలిక వారంటీని అందిస్తుంది. ఈ బైక్ను ఒక్కసారి ఛార్జ్ చేస్తే 100 కి.మీ రేంజ్ను అందిస్తుంది. స్ప్లెండర్ బైక్ల మాదిరిగానే, రివోల్ట్ ఆర్వి 400 రోజువారీ ఉపయోగం కోసం 3.24 కిలోవాట్అవర్ బ్యాటరీ ప్యాక్తో పనిచేస్తుంది. ఈ సరసమైన ఎలక్ట్రిక్ బైక్ గరిష్ఠంగా 4.02 బిహెచ్పి శక్తిని మరియు 170 ఎన్ఎం టార్క్ను ఉత్పత్తి చేస్తుంది. అర్బన్ ప్రయాణికులకు సాఫీ ప్రయాణం కోసం రివోల్ట్ ఆర్వి 400: సరిపోతుంది. మేటర్ ఏరా 5000: 10 కిలోవాట్ ఎలక్ట్రిక్ మోటార్తో స్పోర్టీగా కనిపించే ఎలక్ట్రిక్ స్ట్రీట్-ఫైటర్ బైక్ మేటర్ ఏరా 5000 బైక్. ఇది 4-స్పీడ్ గేర్బాక్స్తో జత చేయబడి ఉంటుంది. అంటే, మ్యాటర్ ఏరా 5000 అనేది గేర్లతో కూడిన మొదటి ఎలక్ట్రిక్ బైక్ ఇ టార్క్ క్రాటోస్ ఆర్: టార్క్ క్రాటోస్ ఆర్ అనేది రీజెనరేటివ్ బ్రేకింగ్ సిస్టమ్ వంటి కొన్ని ప్రత్యేక ఫీచర్లతో కూడిన ఎలక్ట్రిక్ బైక్గా అందుబాటులో ఉంది. ఈ బైక్ వివిధ రైడ్ మోడ్లను కలిగి ఉంటుంది. ఈ ఎలక్ట్రిక్ బైక్లో అందించిన 4 కిలోవాట్ల ఎలక్ట్రిక్ మోటారు సహాయంతో, ఇది గరిష్ఠంగా 70 కి.మీ వేగంతో ప్రయాణిస్తుంది. ఒబెన్ రోర్: భారత్లో ప్రసిద్ధి పొందిన మరో ఎలక్ట్రిక్ బైక్ ఒబెన్ రోర్. ఈ ఎలక్ట్రిక్ బైక్లో 4.4 కిలోవాట్ హెడజ్ఎస్ బ్యాటరీ ప్యాక్ను మరియు 10కిలోవాట్ ఎలక్ట్రిక్ మోటారును అమర్చారు. ఇందులో ఒక సింగిల్ ఛార్జింగ్, ఎల్ఈడి లైట్లు మరియు స్మార్ట్ఫోన్ కనెక్టివిటీ ఉంటుంది. పూర్తి ఛార్జింగ్పై 200 స్థాయి రేంజ్ను అందిస్తుంది.

## సింగిల్ ఛార్జ్‌తో 150 కిమీ రేంజ్

# మహీంద్రా ఎలక్ట్రిక్ ఆటో



భారతీయ మార్కెట్లో ఎలక్ట్రిక్ కార్లు, బైకులకు మాత్రమే కాకుండా.. ఎలక్ట్రిక్ త్రీ వీలర్లకు డిమాండ్ పెరుగుతోంది. దీనిని దృష్టిలో ఉంచుకుని మహీంద్రా మరో ఎలక్ట్రిక్ ఆటో దేశీయ విఫణిలో లాంచ్ చేసింది. దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు ఈ కథనంలో చూసేద్దాం. ప్రీమియం ఎలక్ట్రిక్ త్రీ వీలర్ కంపెనీ మహీంద్రా లాస్ట్ మైల్ మొబిలిటీ లిమిటెడ్ ఎట్టకేలకు ఇండియన్ మార్కెట్లో ట్రియో ప్లస్ ఈ-ఆటో (మహీంద్రా ట్రియో ప్లస్ ఎలక్ట్రిక్ రిక్షా) లాంచ్ చేసింది. కంపెనీ లాంచ్ చేసిన ఈ ఆటో ధర రూ. 3.58 లక్షలు (ఎక్స్ షోరూమ్). ఇది దాని పూర్వ మోడల్ కంటే కూడా అప్డేట్ పొంది ఉండటం ఇక్కడ గమనించవచ్చు. మిస్ అవ్వకండి: ఫాస్ట్ ఛార్జింగ్ కెపాసిటీతో ఓఎస్ఎం స్ట్రీమ్ సిటీ క్విక్ ఎలక్ట్రిక్ ఆటో లాంచ్.. 126 కి.మీ రేంజ్ కస్టమర్ల నుంచి పొందిన ఫీడ్బ్యాక్ ఆధారంగా.. మహీంద్రా కంపెనీ ఈ ఎలక్ట్రిక్ ఆటో లాంచ్ చేసింది. ఇప్పటికే అత్యంత ప్రజాదరణ పొందిన ఈ ఎలక్ట్రిక్ ఆటో ఇప్పుడు బాడీ కలిగి ఉంది. వాహన వినియోగదారుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, మహీంద్రా కంపెనీ ఈ ఆటో లాంచ్ చేసింది. ఈ ఆటోను కొనుగోలుదారులకు మరింత చేరువ చేయడానికి మరియు మంచి ఫైనాన్సింగ్ ఎంపికలను కంపెనీ అందిస్తోంది. నిజానికి 2018లో కంపెనీ ఈ ఎలక్ట్రిక్ ఆటోను లాంచ్ చేసినప్పటి నుంచి సుమారు 50000 యూనిట్ల ట్రియోలు అమ్ముడయ్యాయి. ఈ వాహనాలు ఏకంగా 1.10 బిలియన్ల ప్రయాణం పూర్తి చేసే వాతావరణంలో 18500 మెట్రిక్ టన్నుల కార్బన్ డై ఆక్సైడ్ ఉద్గారాలను తగ్గించడానికి దోహదపడింది. ఎలక్ట్రిక్ ఆటో మహీంద్రా ట్రియో ఎలక్ట్రిక్ భారతదేశంలో 52 శాతం మార్కెట్ వాటితో అగ్రస్థానంలో నిలిచింది. మహీంద్రా కంపెనీ తన వినియోగదారులకు మంచి డ్రైవింగ్ అనుభూతిని అందించడం మాత్రమే కాకుండా.. అత్యుత్తమ ఆఫ్టర్ సేల్స్ మద్దతును కూడా అందిస్తోంది. ఇందులో భాగంగానే దేశంలో అతిపెద్ద సర్వీస్ నెట్వర్క్ను అందించడానికి సన్నద్ధమవుతోంది. పూర్తి బాడీ ట్రియో ప్లస్ 5 సంవత్సరాలు / 120000 కిమీ వారంటీని పొందుతుంది. ఇది వాహన వినియోగదారులకు చాలా అనుకూలంగా ఉంటుంది. కొత్త మహీంద్రా ట్రియో ప్లస్ ఎలక్ట్రిక్ ఆటో 10.24 కిలోవాట్ బ్యాటరీ ప్యాక్ పొందుతుంది. ఇది 42 టార్క్తో పాటు 8 కిలోవాట్ పవర్ అందిస్తుంది. ఇది ఒక ఫుల్ చార్జితో 167 కి రేంజ్ అందిస్తుందని ఎఆర్ఏఐ చేత ధృవీకరించబడింది. , వివిధ వాతావరణ పరిస్థితుల్లో ఈ ఎలక్ట్రిక్ ఆటో రేంజ్ 150 కిమీ కంటే ఎక్కువ అని తెలుస్తోంది. మిస్ అవ్వకండి: ఎంజీ హెక్టర్ బ్లాక్స్టార్మ్ ఎడిషన్ లాంచ్... ధర రూ. 21.25 లక్షలు మహీంద్రా ట్రియో ప్లస్ ఎలక్ట్రిక్ ఆటో 1073 మిమీ వీల్బేస్ పొందుతుంది. ఇందులో హిల్ హోల్డ్ అసిస్ట్ వంటి ఫీచర్లు కూడా ఉన్నాయి. ఫీచర్స్ అన్నీ కూడా వాహనానికి ఇలాంటి మంచి డ్రైవింగ్ అనుభూతిని అందిస్తాయి.

## బాలెనో లుక్‌తో మారుతి స్విఫ్ట్



భారతదేశంలో అతిపెద్ద వాహనాల తయారీ సంస్థల్లో మారుతి సుజుకి ఒకటి. కంపెనీ దేశంలోనే అత్యంత చౌకైన కార్లను అందిస్తోంది. ఇటీవలే సంస్థ సేల్స్లో కూడా అగ్రస్థానాన్ని ఆక్రమించింది. మారుతి సుజుకి లవర్స్ దేశంలో ఎక్కువగానే ఉంటారు. రోడ్డుపై ఎటుచూసిన ఈ కంపెనీకి చెందిన కార్లే దర్శనమిస్తాయి. ఈ నేపథ్యంలోనే కంపెనీ కీలక నిర్ణయం తీసుకుంది. అతిపెద్ద లాంచ్గా రాబోయే నెలల్లో కొత్త స్విఫ్ట్ను విడుదల చేయబోతున్నట్లు వెల్లడించింది. ఈ కారులో ఎన్నో అధునాతన ఫీచర్లు అందుబాటులో ఉండనున్నాయి. రాబోయే కొత్త జనరేష్ స్విఫ్ట్ ఇప్పటికే జపాన్, ఐరోపాలో అమ్మకానికి ఉంది. దీని ఇంటీరియర్ దేశంలోని బాలెనో, ఫ్రంట్ బ్రెజ్జా వంటి కొత్త మారుతి సుజుకి కార్లను పోలి ఉంటుంది. ఈ స్విఫ్ట్లో ఎల్ఈడి హెడ్లైట్లు టెయిల్-లైట్లు, ఎల్ఈడి డిఆర్ఎల్లు, 16-అంగుళాల అల్లాయ్ వీల్స్, ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్, ఎలక్ట్రికల్ అడ్జస్టబుల్, ఫోల్డబుల్ వింగ్ మిర్రర్స్, ఆటో హెడ్ల్యాంప్లు, వైర్లెస్ ఆపిల్ కార్ప్లే, ఆండ్రాయిడ్ ఆటోతో కూడిన ఫ్రీ-స్టాండింగ్ వంటి ఫీచర్లు ఉంటాయి. టచ్స్క్రీన్ ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్ కూడా ఉంది. అలాగే ఈ కొత్త రకం స్విఫ్ట్లో భద్రత కోసం ఇందులో ఆరు ఎయిర్బ్యాగ్లు, టైర్ ప్రెజర్ మానిటర్, ఈబిడి, బ్రేక్ అసిస్ట్తో కూడిన ఏబిఎస్ , ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ ప్రోగ్రామ్, హిల్ హోల్డ్ కంట్రోల్ అలాగే లేన్ కీపింగ్ అసిస్ట్, బ్లైండ్ స్పాట్ మానిటర్, అడాప్టివ్ క్రూయిజ్ కంట్రోల్, లేన్ డిపార్చర్ వార్నింగ్ వంటి ఏడాస్ ఫీచర్లు అందుబాటులో ఉన్నాయి. మారుతి సుజుకి కొత్త స్విఫ్ట్ కోసం అధికారిక లాంచ్ తేదీని వెల్లడించలేదు. అయితే ఇది కొన్ని నెలల్లో విడుదల కానుంది. కొత్త డిజైర్ కూడా లాంచ్ అయిన కొంత సమయం తర్వాత లాంచ్ అవుతుంది. అయితే కొత్త స్విఫ్ట్ అన్ని మార్పులు, కొత్త ఫీచర్ల కారణంగా కొంచెం ఖరీదైనదిగా చెప్పాలి. మారుతి స్విఫ్ట్ ప్రస్తుత ధర రూ.5.99 లక్షల నుండి రూ.9.03 లక్షల మధ్య ఉంది. దీని పోటీ హ్యుందాయ్ గ్రాండ్ ఐ10 నియోస్, టాటా టియాగోతో కొనసాగుతుంది.

## తక్కువ ధరలో మొబైల్ రీఛార్జ్ ప్లాన్స్




ప్రస్తుతం స్మార్ట్ఫోన్ వాడే వారందరికీ అన్లిమిటెడ్ డేటా కోసం, ఫ్రీ వాయిస్ కాల్స్తో ఇతర బెనిఫిట్స్ అందిస్తున్నాయి ఎయిర్ టెల్, జియో కంపెనీలు. ఈ రెండు దిగ్గజ కంపెనీలు రూ.250లోపు అపరిమిత వాయిస్ కాల్స్, రోజుకు 100 మెసెజెస్, అన్ లిమిటెడ్ డేటాను అందిస్తున్నాయి. అంతేకాదు యూట్యూబ్, ఫేస్బుక్ బేస్ కోసం ప్రత్యేక డేటాను అందిస్తున్నాయి. వీటన్నింటికి 28 రోజుల వరకు వ్యాలిడిటీ అందిస్తున్నాయి. ఈ సందర్భంగా ఎయిర్టెల్, జియో ఈ రెండింటినీ కంపేర్ చేస్తే, దేంట్లో ఎక్కువ ప్రయోజనాలు కలగనున్నాయనే పూర్తి వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం...

**ఫస్ట్ రీఛార్జ్ ప్లాన్ రూ.179:** జియో కంపెనీ రూ.179 ప్రారంభ రీఛార్జ్ ప్లాన్లో భాగంగా 24 రోజుల వ్యాలిడిటీతో రోజుకు 1 జిబి డేటాను అందిస్తోంది. అంతేకాదు అన్ లిమిటెడ్ వాయిస్ కాలింగ్, రోజుకు 100 మెసెజెస్ కూడా అందిస్తున్నాయి. జియో రెండో ప్రీపెయిడ్ ధర రూ.239. ఇటీవలే ప్రారంభించిన ఈ రీఛార్జ్ ప్లాన్లో భాగంగా రోజుకు 1.5 జిబి డేటా, రోజుకు 100ఎస్ఎంఎస్, అపరిమిత వాయిస్ కాలింగ్ పొందుతారు.

**మరో రెండు ప్లాన్లు:** రూ.250లోపు కంటే తక్కువగా మరో రెండు ప్రీపెయిడ్ ప్లాన్లు ఉన్నాయి. అయితే దీనికి 23 రోజుల వ్యాలిడిటీ లభిస్తుంది. అందులో ఒకటి రూ.199 రీఛార్జ్ ప్లాన్. ఇందులో భాగంగా ప్రతిరోజూ 1.5 జిబి డేటా పొందుతారు. మరొకటి రూ.249 ప్లాన్. ఈ ప్రీపెయిడ్ ప్లాన్లో భాగంగా రూ.2 డేటాను అందిస్తుంది. ఈ రెండు ప్లాన్లలోనూ అన్లిమిటెడ్ వాయిస్ కాలింగ్ ఆఫర్లు ఉన్నాయి.

**ఎయిర్‌టెల్ ఫస్ట్ ప్లాన్:** జియోకు పోటీగా ఎయిర్టెల్ కూడా తన ప్రారంభ రీఛార్జ్ ప్లాన్ రూ.179లో భాగంగా 28 రోజుల వ్యాలిడిటీ అందిస్తోంది. ఈ ప్లాన్లో భాగంగా 2 జిబి డేటా లభించనుంది. అంతేకాదు అన్లిమిటెడ్ వాయిస్ కాల్స్ సౌకర్యం కూడా అందుబాటులో ఉంది. దీంతో పాటు వైఫైని ఉపయోగించే వారికి ఇదొక గొప్ప ప్రయోజనంగా చేకూరుతుంది. మరో రీఛార్జ్ రూ.239లో భాగంగా రోజు 1 జిబి డేటా, రోజుకు 100 ఎస్ఎంఎస్, అపరిమిత వాయిస్ కాలింగుతో 24 రోజుల పాటు వ్యాలిడిటీని పొందొచ్చు.

**ఈ రెండింట్లో ఏది బెటరంటే:** డేటా పరంగా జియో కంపెనీ మంచి ఆఫర్లను ఇవ్వడంలో ముందు వరుసలో ఉంది. జియో కంపెనీ రూ.179 ప్లాన్లో భాగంగా మొత్తం 24 జిబి డేటాను అందించనుంది. అయితే ఎయిర్టెల్ మాత్రం మొత్తం 2 జిబి వరకు డేటాను అందించనుంది. మళ్లీ రూ.239 ప్లాన్లో భాగంగా ఎయిర్టెల్లో 24 జిబి డేటా, జియోలో 42 జిబి డేటా లభించనుంది. చూశారు కదా.. రెండింట్లో ఏయే అదనపు ప్రయోజనాలు ఉన్నాయో.. వీటిలో మీకు నచ్చిన రీఛార్జ్ ప్లాన్లను చెక్ చేసి డెసిషన్ తీసుకోండి. ఇవి ఎప్పటికప్పుడు అప్డేట్ అవుతూ ఉంటాయి.

## అదానీ స్టాక్స్‌లో ఎల్ఐసీ పెట్టుబడులు




ప్రభుత్వరంగ బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు అదానీ గ్రూప్లో ఉన్న పెట్టుబడుల విలువ గత ఆర్థిక సంవత్సరంలో 59 శాతం పుంజుకుంది. అమెరికన్ షార్ట్సెల్లర్ హిండెన్బర్గ్ ఆరోపణల తర్వాత అదానీ గ్రూప్ నమోదిత కంపెనీల షేర్ల విలువ భారీగా పతనమైన విషయం తెలిసిందే. ఫలితంగా ఎల్ఐసీ రాబడి సైతం అదే స్థాయిలో కుంగింది. ఎట్టకేలకు ఆయా కంపెనీల షేర్లు తిరిగి పుంజుకోవటంతో ఎల్ఐసీ పెట్టుబడులకు 2023-24లో మంచి ప్రతిఫలాలు దక్కాయి. అదానీ గ్రూప్ సంస్థల్లో ఎల్ఐసీ పెట్టుబడుల విలువ 2023 మార్చి 31 నాటికి రూ.38,471 కోట్లుగా ఉంది. స్టాక్ ఎక్స్ఛేంజీల డేటా ప్రకారం.. 2024 మార్చి 31 నాటికి అది రూ.61,210 కోట్లకు పెరిగింది. హిండెన్బర్గ్ నివేదిక తర్వాత అదానీ గ్రూప్పై అనేక ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. దీంతో ఆ కంపెనీల్లో పెట్టుబడులు పెట్టాలన్న ఎల్ఐసీ నిర్ణయంపైనా అనేక అనుమానాలు తలెత్తాయి. ఫలితంగా పలు నియంత్రణా సంస్థలు దీనిపై తనిఖీలు నిర్వహించాయి. తీవ్ర విమర్శల నేపథ్యంలో అదానీ గ్రూప్నకు చెందిన రెండు కీలక కంపెనీలైన అదానీ పోర్ట్స్, అదానీ ఎంటర్ప్రైజెస్ నుంచి ఎల్ఐసీ కొంతమేర పెట్టుబడులను తగ్గించుకుంది. ఆ రెండు కంపెనీల షేర్లు వరుసగా గత ఆర్థిక సంవత్సరంలో 83 శాతం, 68.4 శాతం పుంజుకోవడం గమనార్హం. అయినప్పటికీ.. మిగిలిన సంస్థల్లోని ఎల్ఐసీ పెట్టుబడులు 59 శాతం పుంజుకుంది. మరోవైపు అదానీ షేర్లు కుంగిన సమయంలో విదేశీ ఇన్వెస్టర్లయిన ఖతార్ ఇన్వెస్ట్మెంట్ అథారిటీ, అబుదాబి ఐహెచ్సీ, ఫ్రాన్స్ టోటల్ఎనర్జీస్, అమెరికా జీక్యూజీ ఇన్వెస్ట్మెంట్ కలిపి దాదావు రూ.45,000 కోట్లు పెట్టుబడిగా పెట్టాయి. అదానీ ఎంటర్ప్రైజెస్లోని ఎల్ఐసీ ( పెట్టుబడుల విలువ వార్షిక ప్రాతిపదికన రూ.8,495.31 కోట్ల నుంచి రూ.14,305 కోట్లకు చేరింది. అదానీ పోర్ట్స్ విషయంలో ఈ మొత్తం రూ.12,450.09 కోట్ల నుంచి రూ.22,776.89 కోట్లకు పెరిగింది. అదానీ గ్రీన్ విలువ ఏడాదిలోనే రెండింతలు పెరిగి రూ.3,937.62 కోట్లకు ఎగబాకింది. ఇదే తరహాలో అదానీ టోటల్ గ్యాస్, అంబుజా సిమెంట్స్, ఏసీసీ పెట్టుబడులు సైతం పుంజుకున్నాయి.

# స్వయంకృషితో, స్వీయ ప్రతిభతో ఎదిగిన అంబేద్కర్

## నివాళులు అర్పించిన మంత్రి జూపల్లి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:: భారతదేశంలో సమసమాజ స్థాపన కోసం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని యావత్తు ధారపోసినటువంటి మహనీయుడు డా. బీఆర్ అంబేద్కర్ అని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. కొల్లాపూర్ పట్టణంలో ఆదివారం నిర్వహించిన రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి జూపల్లి మాట్లాడుతూ అడుగడుగునా అవమానాలు ఎదురైనా ఆత్మన్యూనతకు, దుర్బలత్వానికి గురి కాలేదని, పేదరికాన్ని ఎదుర్కొంటూ స్వయంకృషి, స్వీయప్రతిభతో అంబేద్కర్ ఎదిగారని అన్నారు. తన జీవితాంతం అణగారివర్గాల గొంతుకను వినిపించి... వారి సాధికారికతకు అంబేద్కర్ పాటుపడ్డారని ఆయన చేసిన సేవలను కొనియాడారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కొందరివాడు కాదని.. అందరివాడని, ఆయన జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని, ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. విద్య ద్వారానే పేదరికాన్ని జయించవచ్చని, ఆర్థికంగా బలోపేతం అవుతామని మంత్రి తెలిపారు. గ్రామస్థాయిలోనే విద్యను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. కుల మతాలకు, పేద ధనిక అనే తారతమ్యం లేకుండా అందరికీ సమాన విద్యా అవకాశాలు ఉండాలి, కానీ ఉన్నవారికే కార్పొరేట్ విద్య అందుతుందని, అన్ని వర్గాల వారికి ఉచిత, నాణ్యమైన విద్యను అందించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయ పడ్డారు.



# రాహుల్ 'రాయల్ మెజీషియన్'



● 'ఇండియా' కూటమిది బాధ్యత లేని మేనిఫేస్టో ● ఆ మేనిఫెస్టోతో దేశం దివాళా తీయడం ఖాయం ● దేశం తగులబడుతోందంటూ కాంగ్రెస్ బెదిరిస్తోంది ● హెూసంగాబాద్ ఎన్నికల ర్యాలీలో ప్రధాని మోదీ విసుర్లు ● మరోమారు అధికారం అందగానే దక్షిణ భారతావనిలో బులెట్ రైళ్లు ● దేశంలోని ప్రతి మూలకూ వందే భారత్ రైలు సర్వీసుల విస్తరణ

జైపూర్.... దేశంలోని పేదరికాన్ని క్షణాల్లో నిర్మూలిస్తామని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ చేసిన వాగ్దానంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఛలోక్తులు విసిరారు. రాహుల్ని 'రాయల్ మెజీషియన్'గా అభివర్ణించారు. విపక్ష 'ఇండియా' కూటమి మేనిఫెస్టోలోని ప్రతి అంశం ఇండియాను ఆర్థికంగా దివాళా తీయించడం ఖాయమన్నారు. మధ్యప్రదేశ్ లోని హోసంగాబాద్లో ఆదివారంనాడు జరిగిన ఎన్నికల ర్యాలీలో మోదీ ప్రసంగిస్తూ, దేశంలోని పేదరికాన్ని క్షణాల్లో తరిమికొడతామంటూ కాంగ్రెస్ ప్రిన్స్ (రాహుల్) ఆశ్చర్యకరమైన హామీ ఇచ్చారని అన్నారు. యావద్దేశం ఆయన ప్రకటన చూసి ఆశ్చర్యానికి లోనైందని, ఈ 'రాయల్ మెజీషియన్' ఇన్నేళ్లు ఎక్కడ దాక్కున్నారని ప్రజలు ఆశ్చర్యపోతున్నారని తెలిపారు.

రాహుల్ గాంధీ గత వారంలో రాజస్థాన్లోని జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రసంగిస్తూ, సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిస్తే దేశంలోని పేదరికాన్ని క్షణాల్లో నిర్మూలిస్తామని అన్నారు. "మీరు పేదరికపు రేఖకు దిగువన ఉంటే ఏటా రూ.లక్ష ఇస్తాం. ఆ అమౌంట్తో దేశంలోని పేదరికాన్ని క్షణాల్లో నిర్మూలిస్తాం" అని చెప్పారు. 'మహాలక్ష్మి పథకం' కింద పేద కుటుంబాలకు చెందిన మహిళలకు ఏటా రూ.లక్ష సాయం అందిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ వాగ్దానం చేసింది.

బాధ్యత లేని మేనిఫెస్టో..

కాగా, 2014కు ముందు పదేళ్ల పాటు కాంగ్రెస్ రిమోట్ కంట్రోల్తో పాలన సాగించిందని, పేదలను పట్టించుకోలేదని అన్నారు. 'ఇండియా బ్లాక్' ఎన్నికల మేనిఫెస్టోలో ప్రజల పట్ల ఎలాంటి బాధ్యత కానీ, కమిట్మెంట్ కానీ లేవని హోసంగాబాద్ ర్యాలీలో మోదీ విమర్శించారు. మేనిఫెస్టోలో పలు ప్రమాదకరమైన వాగ్దానాలు చేశారని అన్నారు.

ఆ మేనిఫెస్టోతో దేశం దివాళా తీయడం ఖాయమన్నారు. మోదీ మూడోసారి ప్రధానమంత్రి అయితే దేశం తగులబడుతుందని కాంగ్రెస్ రాయల్ ఫ్యామిలీ బెదిరిస్తోందని, కేవలం అసూయతోనే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నరని అన్నారు. మోదీని 140 కోట్ల మంది ప్రజానీకం అభిమానించడమే వాళ్ల అసూయకు కారణమని మోదీ వివరించారు.అలాగే దేశంలో బుల్లెట్ రైళ్ల కు సంబంధించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక హామీ ఇచ్చారు. అహ్మదాబాద్-ముంబయి బుల్లెట్ రైలు పనులు శరవేగంగా కొనసాగుతున్నాయన్న ఆయన.. ఉత్తర, దక్షిణ, తూర్పు భారత్లకూ ఈ రైళ్ల సేవలు విస్తరిస్తామన్నారు. వీటికి సంబంధించిన అధ్యయనం కూడా త్వరలోనే మొదలు కానుందని చెప్పారు. సంకల్ప్ పత్ర పేరిట భాజపా ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేసిన అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు.

అహ్మదాబాద్-ముంబయి బుల్లెట్ రైలు పనులు శరవేగంగా సాగుతున్నాయి. దాదాపు ఇవి పూర్తి కావచ్చాయి. అదేవిధంగా తూర్పు, ఉత్తర, దక్షిణ భారత్కు ఒక్కోటి చొప్పున బుల్లెట్ రైలు రానుంది. ఇందుకు సంబంధించిన సర్వే పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయి అని ప్రధాని మోదీ తెలిపారు. ఇప్పటి వరకు సాధించిన అనుభవాలతో ఈ మూడు ప్రాంతాలకు బుల్లెట్ రైలు సేవలు అందుబాటులోకి తెచ్చేందుకు భాజపా కట్టుబడి ఉందన్నారు.

వందేభారత్ రైలు సర్వీసులను దేశంలోని ప్రతి మూలకూ విస్తరిస్తామని ప్రధాని మోదీ వెల్లడించారు.

వందేభారత్ స్లీపర్, ఛైర్కార్, మెట్రో అనే మూడు మోడళ్లలో దేశంలో ఇవి నడవనున్నాయని అన్నారు. వందేభారత్ సేవలు తొలిసారి ఫిబ్రవరి 2019లో ప్రారంభం కాగా.. ఇప్పటివరకు 51 రైళ్లు దేశవ్యాప్తంగా పరుగులు తీస్తున్నాయి. ఇక ముంబయి-అహ్మదాబాద్ మధ్య రూ.1.08లక్షల కోట్లతో బుల్లెట్ రైలు ప్రాజెక్టును చేపట్టారు.

నేషనల్ హైస్పీడ్ రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ దీనిని నిర్మిస్తోంది. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం ఎన్హెచ్ఎస్ఆర్సీఎల్కు రూ.10వేల కోట్లను అందిస్తోంది. గుజరాత్, మహారాష్ట్రలు రూ.5వేల కోట్లు చొప్పున చెల్లించనున్నాయి.

## సామాన్యుడిపై ఎన్డీయే

# వరాలజల్లు



● 2047 నాటికి వికసిత భారత్ థీమ్తో బీజేపీ సంకల్ప పత్ర ● విడుదల చేసిన ప్రధాని మోడీ ● 14 అంశాలతో రాజ్ నాథ్ సింగ్ నేతృత్వంలో రూపకల్పన ● ఐదేళ్లు ఉచిత రేషన్, ముద్రలోన్ రూ.20 లక్షలకు పెంపు ● పేదలకు మరో 3 కోట్ల ఇళ్ల నిర్మాణం ● పైప్ లైన్ ద్వారా ఇంటింటికీ వంట గ్యాస్ ● మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం

న్యూఢిల్లీ.. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలు 2024కు గానూ భారతీయ జనతా పార్టీ కీలకమైన నాలుగు అంశాల ఆధారంగా మేనిఫెస్టో సంకల్ప పత్రను తయారు చేసినట్లు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. అన్నదాత, నారీశక్తి గరీబ్, యువశక్తిని దృష్టిలో ఉంచుకొని బీజేపీ మేనిఫెస్టో రూపొందించింది.

మోదీ గ్యారెంటీ, 2047 నాటికి వికసిత భారత్ థీమ్ తో మొత్తం 14 అంశాలతో మేనిఫెస్టోను రూపొందించారు. కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ నేతృత్వంలోని 27 మంది సభ్యుల కమిటీ ఈ సంకల్ప పత్రాన్ని విడుదల చేశారు.

మరో ఐదేళ్లు దేశ వ్యాప్తంగా పేదలకు ఉచిత రేషన్ అందించనున్నారు. అర్హులైన పేదలకు మరో 3 కోట్ల ఇళ్ల నిర్మాణం చేపట్టి, లబ్ధిదారులకు అందజేయడం. పైప్ లైన్ ద్వారా ఇంటింటికీ వంట గ్యాస్ అందించాలని బీజేపీ మేనిఫెస్టోలో పేర్కొంది.

డెయిరీ సహకార సంఘాల సంఖ్యను పెద్ద ఎత్తున పెంచుతామన్న బీజేపీ. దాంతోపాటు మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహంలో భాగంగా దేశ వ్యాప్తంగా 3 కోట్ల మంది మహిళలను లక్షాధికారులుగా మార్చే ప్రణాళికలు తీసుకువస్తామని మేనిఫెస్టోలో బీజేపీ పేర్కొంది. కూరగాయల సాగు, నిల్వ కోసం కొత్త క్లస్టర్లు ఏర్పాటుకు హామీ ఇచ్చారు.

ఆయుష్మాన్ భారత్ లో భాగంగా 70 ఏళ్లు పైబడిన వృద్ధులకు రూ.5 లక్షల వరకూ ఉచిత వైద్యం అందిస్తామని బీజేపీ హామీ ఇచ్చింది. ట్రాన్స్ జెండర్లకు సైతం ఆయుష్మాన్ భారత్ సౌకర్యం కల్పించనున్నారు.

వ్యవసాయ మౌలికవసతుల మిషన్ ప్రారంభిస్తామని బీజేపీ హామీ ఇచ్చింది. ఎప్పటికప్పుడు పంటల మద్దతు ధర పెంపుతో పాటు చిన్నరైతుల లబ్ధి కోసం శ్రీఅన్న సాగు ప్రోత్సాహించనున్నారు. సేవారంగంతో స్వయం సహాయక సంఘాలను అనుసంధానం చేస్తామన్నారు.

వందే భారత్ విస్తరణ, విమానయాన రంగానికి ఊతం, రక్షణ, ఇంధన రంగాల్లో స్వయం సమృద్ధి సాధించడం. విద్యుత్తు వాహన రంగాన్ని మరింత అభివృద్ధి చేయడానికి పోత్సహిస్తామని మేనిఫెస్టోలో చేర్చారు ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ దివ్యాంగుల ప్రత్యేక అవసరాలకు అనుగుణంగా ఇళ్ల నిర్మాణం చేపట్టడంతో పాటు ప్రస్తుతం అందిస్తున్న ముద్ర రుణాల గరిష్ట పరిమితిని రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షలకు పెంచుతామని హామీ ఇచ్చారు. . వచ్చే ఐదేళ్లు కూడా ఉచిత రేషన్ అందజేస్తామని ప్రకటించారు. అంతకంటే ముఖ్యంగా 70 ఏళ్లు పైబడిన వృద్ధులకు రూ. 5 లక్షల వరకు ఉచిత వైద్యం ) అందిస్తామని ప్రకటించారు ముద్ర పథకం కింద కోట్లమందికి స్వయం ఉపాధి లభించింది. ముద్ర పథకం రుణ పరిమితిని రూ.20 లక్షలు చేస్తాం. చిరు వ్యాపారులకు వడ్డీల బాధ తొలగిస్తాం. దివ్యాంగుల కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాం. 10 కోట్ల మంది మహిళలు స్వయం సహాయ సంఘాల్లో చేరారు. మహిళలు పారిశ్రామికవేత్తలు కావాలని ప్రోత్సహిస్తున్నాం. వచ్చే ఐదేళ్లలో 3 కోట్ల మంది మహిళలను లక్షాధికారులు చేస్తాం. వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం పెంచుతాం. దేశాన్ని గ్లోబల్ న్యూట్రిషన్ హబ్గా మారుస్తాం. శ్రీఅన్న రకం పండించడం ద్వారా రైతులకు ఎంతో మేలు ఉంటుంది. సముద్ర నాచు, ముత్యాల సాగు దిశగా మత్స్యకారులను ప్రోత్సహిస్తాం. దేశాన్ని ఫుడ్ ప్రాసెసింగ్ హబ్గా మారుస్తాం. నానో యూరియా వినియోగం మరింత పెంచుతాం. అని ప్రధాని మోదీ అన్నారు.

బీజేపీ పాలనలో అభివృద్ధి, సంస్కృతి రెండింటికీ ప్రాధాన్యం ఉంది. ప్రపంచ పర్యాటక కేంద్రంగా భారత్ను మారుస్తాం. ఏజెన్సీలో పర్యాటకం ప్రోత్సహించి గిరిజనులకు మేలు చేస్తాం. సోషల్, డిజిటల్, ఫిజికల్ రంగాల్లో మౌలిక వసతులు పెంచుతాం. దేశంలో అనేకచోట్ల శాటిలైట్ పట్టణాలు నిర్మిస్తున్నాం. విమానయాన రంగాన్ని ప్రోత్సహించి ఉపాధి కల్పిస్తున్నాం. దేశంలో మూడు రకాల వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయి. వందే భారత్ స్లీపర్, వందే భారత్ మెట్రో రైళ్లు, బుల్లెట్ రైళ్లు. ముంబై-అహ్మదాబాద్ మధ్య బుల్లెట్ రైలు మార్గం పూర్తి కానుంది. ఉత్తర, దక్షిణ, తూర్పు వైపు కూడా బుల్లెట్ రైలు మార్గాలు వేస్తాం. ఈవీ మార్కెట్ దేశంలో శరవేగంగా దూసుకెళ్తోంది. బీజేపీ ఆలోచన ఎప్పుడూ దేశాభివృద్ధి కోసమే. మానవ కల్యాణం, ప్రపంచ హితం కోసం ఎప్పుడూ ముందుంటాం. అని ప్రధాని మోదీ చెప్పారు.యూనిఫామ్ సివిల్ కోడ్ తీసుకువస్తాం. వన్ నేషన్, వన్ ఎలక్షన్ దిశగా అడుగులు వేస్తాం. దేశాభివృద్ధికి అవినీతి ఆటంకంగా నిలిచింది. అవినీతిపై నిరంతరం యుద్ధం చేస్తామని గ్యారంటీ ఇస్తున్నా. అవినీతిపరులు ఎంతటివారైనా జైళ్లకు పంపిస్తాం. నాలుగు స్తంభాలతో సంకల్ప్ పత్రకు పునాదులు వేశాం. యువశక్తి, నారీశక్తి, గరీబ్, కిసాన్ను దృష్టితోనే సంకల్ప్ పత్ర. యువత ఆకాంక్షలను మా సంకల్ప్ పత్ర ప్రతిబింబిస్తోంది. 140 కోట్ల మందికి మోదీ కీ గ్యారంటీ రూపంలో హామీ ఇస్తున్నాం. అని ప్రధాని తెలిపారు.

# దార్శనికుడు అంబేద్కర్



● దేశ భవిష్యత్తును ముందే ఊహించిన ప్రపంచ మేధావి ● వినుతికెక్కిన భారత రాజ్యాంగ ఘనత ● తెలంగాణ రాష్ట్ర జవజీవానికి స్ఫూర్తి నింపిన రాజ్యాంగం ● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ● భారత రాజ్యా ంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్కు ఘనంగా నివాళులు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్::133వ జయంతి పురస్కరించుకొని ట్యాంక్ బండ్ లోని అంబేద్కర్ విగ్రహానికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఇతర నేతలు ఆమె ఘనంగా నివాళులర్పించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతికి చేసిన సేవ లను కొనియాడారు. రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పురస్కరించుకొని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా ఆయనను గుర్తు చేసుకున్నారు. బడుగు బలహీన వర్గాలు, మహిళల సాధికారతకు పాటు పడిన మహనీయుడు అంబేద్కర్ అని సీఎం కొనియాడారు. దేశ భవిష్యత్తును ముందుగానే ఊహించి దార్శనికతతో రాజ్యాంగాన్ని రూపొందించిన అంబేద్కర్ భావి తరాలకు స్ఫూర్తిగా నిలిచాడని అన్నారు. దేశ పురోగమనానికి పునాదులు వేసిన అంబేద్కర్ అందించిన సేవలను సీఎం స్మరించుకున్నారు. ప్రజల హక్కుల కోసం పోరాడి ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన అంబేద్కర్ ఆశయ సాధనకు అందరూ కట్టుబడి ఉండాలని అన్నారు. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగమే తెలంగాణ రాష్ట్రానికి జవజీవం పోసిందని గుర్తు చేసుకున్నారు.

ఆయన స్ఫూర్తితోనే ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి పాటు పడుతుందని అన్నారు. దళితుల అభ్యున్నతిలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా ఉండేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని అన్నారు. ఎస్సీ, ఎస్టీల సమగ్రాభివృద్ధికి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో అడుగులు వేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి తో పాటు ఈ కార్యక్రమంలో పలువురు మంత్రు లు, ఎమ్మెల్యే లు, ప్రజా ప్రతినిధులు, అధికారులు కూడా పాల్గొన్నారు.

## సీబీఐ ఆఫీస్‌లో కేటీఆర్

# సోదరి కవితను కలిసి పరామర్శ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: మద్యం కుంభకోణంలో అరెస్టయిన సోదరి, ఎమ్మెల్సీ కవిత కోసం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ ఢిల్లీ వెళ్లారు. సీబీఐ ప్రధాన కార్యలయంలో కవితను కలిశారు. కవితను కలిసిన వారిలో కేటీఆర్ తో పాటు కవిత భర్త, న్యాయవాది మోహిత్ రావు ఉన్నారు. కవితను కేటీఆర్ ఎందుకు కలిశారో తెలియరాలేదు. కవితను సీబీఐ అరెస్ట్ చేసిన అనంతరం కేటీఆర్ మొదటిసారి ఆమెను కలిశారు. సీబీఐ ఏం అడిగింది, ఏం సమాధానాలు చెప్పావు అని కేటీఆర్ కవితను అడిగినట్లు తెలిసింది.

అలాగే ఈ కేసుకు సంబంధించి న్యాయపరంగా గా ఎలా ముందుకు వెళ్లాలనే దానిపై కూడా వారు చర్చించినట్లు సమాచారం. కవితను సీబీఐ మూడు రోజుల పాటు కస్టడీకి తీసుకుంది. సీబీఐ కస్టడీ ఏప్రిల్ 15తో ముగుస్తుంది. ఆ తర్వాత కవిత ని కోర్టులో ప్రవేశపెట్టనున్నారు. అంతకు ముందు కవితను ఈడీ కూడా విచారించింది. లిక్కర్ స్కామ్ లో గోరంట్ల బుచ్చిబాబు ఇచ్చిన వాంగ్మూలంలో కవిత పేరు చెప్పినట్లు తెలిసింది. బుచ్చిబాబు వాట్సాప్ చాటింగ్ లో కవిత పేరు ఉండడంతో బుచ్చిబాబును ప్రశ్నించారు. దీంతో అతను కవిత పేరు బయట పెట్టినట్లు చెబుతున్నారు.

దీనిపై సీబీఐ కోర్టు ముందు వాదనలు వినిపించిన సంగతి తెలిసిందే.హవాలా రూపంలో డబ్బు మళ్లించినట్లు పలు పత్రాలు దొరికాయని సీబీఐ తెలిపింది. రూ.100 కోట్లను తరలించినట్లు పేర్కొంది. కవితకు ఇండో స్పిరిట్ హోల్ సేల్ లైసెన్స్లో భాగంఉందని వివరించింది. ఇదంతా బుచ్చిబాబు, కవితకు మధ్య జరిగిన ఫోన్ కాల్ ద్వారా బహిర్గతమైందని సీబీఐ స్పష్టం చేసింది. 2021 సెప్టెంబర్ 20న ఢిల్లీలోని హోటల్ తాజ్ మాన్ సింగ్లో ఫెర్నార్డ్ రికార్డు ఇండియా నిర్వహించిన మీటింగ్లో అరబిందో గ్రూప్కు చెందిన శరత్ చంద్రారెడ్డి, బుచ్చిబాబు, సమీర్ మహేంద్ర, అరుణ్ పిళ్లై, అభిషేక్ బోయినపల్లి పాల్గొన్నారని తెలిపింది.

ఈ మీటింగ్ కు సంబంధించిన ఫొటోలు ఫెర్నార్డ్ రికార్డు సంస్థకు చెందిన మనోజ్ రాజ్ మొబైల్ ఫోన్లో లభించాయని పేర్కొంది. అయితే కవిత మాత్రం తాను తప్పు చేయలేదని చెబుతున్నారు. లిక్కర్ స్కామ్ కేసు విచారణ సంవత్సరానికి పైగా కొనసాగుతోంది. ఈ కేసులో ఇప్పటికే చాలా మందిని అరెస్ట్ చేశారు.



# ఇజ్రాయెల్‌కు కవచంలా మేమున్నాం

● అన్ని రకాలుగా అండగా నిలుస్తామన్న అమెరికా ● ఇరాన్ డ్రోన్, బాలిస్టిక్ క్షిపణుల దాడుల వేళ బైడన్ ప్రకటన ● 70కిపైగా డ్రోన్లను కూల్చేసిన అగ్రరాజ్యం



వాషింగ్టన్ : ఇరాన్ -ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. దీంతో పశ్చిమాసియాపై యుద్ధ మేఘాలు ఉరుముతున్నాయి. ఇజ్రాయెల్కు రక్షణగా ఉంటామని అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ తాజాగా ప్రకటించారు. భీకర దాడులను ఎదుర్కొని శత్రువును ఓడించడంలో ఇజ్రాయెల్ అద్భుతమైన సామర్థ్యాన్ని చూపించిందని నేను నెతన్యాహుకు తెలిపాను. దీంతో శత్రువులు తనను ఏమీ చేయలేరని వెల్లడించినట్లైంది. మేం ఇజ్రాయెల్కు ఉక్కుకవచంలా ఉండటానికి కట్టుబడి ఉన్నాం. ఇరాన్ ప్రయోగించిన అన్ని డ్రోన్లు, క్షిపణులను కూల్చివేయడానికి సాయం చేశాం. మా సైనికులు అసాధారణ నైపుణ్యాలను ప్రదర్శించారు. భవిష్యత్తులో కూడా దీనిని కొనసాగిస్తాం. ఈ దాడులను నేను ఖండిస్తున్నాను అని పేర్కొన్నారు. అంతకు ముందే.. ఆయన ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుతో టెలిఫోన్లో మాట్లాడారు. దీంతోపాటు జీ7 దేశాధినేతలతో కూడా బైడెన్ సంభాషించనున్నారు. ఇరాన్ దాడిపై సమన్వయంతో దౌత్యమార్గంలో స్పందించే అంశంపై చర్చించే అవకాశం ఉంది. ఇజ్రాయెల్ నేతలతో తన బృందం సభ్యులు టచ్లో ఉంటారని పేర్కొన్నా రు. ఇరాన్ దాదాపు 300 డ్రోన్లు, క్షిపణులను ప్రయోగించిందని ఇజ్రాయెల్ పేర్కొంది. వాటిల్లో అతి స్వల్ప సంఖ్యలో మాత్రమే తమ భూభాగాన్ని తాకాయని వెల్లడించింది. ఈ దాడిలో దక్షిణ ఇజ్రాయెల్లోని ఐడీఎఫ్ స్థావరం తీవ్రంగా దెబ్బతినగా.. ఒక వ్యక్తి గాయపడ్డాడు. ఇరాన్ తన భూభా గంపై నుంచి నేరుగా ఇజ్రాయెల్పై దాడి చేయడం ఇదే తొలిసారి.తాజాగా ఇరాన్ దాడిపై ఐరాసలో ఆ దేశ శాశ్వత ప్రతినిధి అమీర్ సయీద్ ఇర్వానీ మాట్లాడుతూ అవసరమైన ప్రతిసారి మాకు ఉన్న ఆత్మ రక్షణ హక్కును వినియోగించుకుంటాం. ఇజ్రాయెల్ ప్రభుత్వం ఏదైనా సైనిక దుస్సాహసానికి పాల్ప డితే ఈ సారి స్పందన మరింత బలంగా ఉంటుంది అని హెచ్చరించారు. అమెరికా దళాలు ఇరాన్ ప్రయోగించిన దాదాపు 70కిపైగా డ్రోన్లు, మూడు బాలిస్టిక్ క్షిపణులను కూల్చివేశాయి. ఈ విషయా న్ని అమెరికా అధికారులు ధ్రువీకరించారు. మధ్యధరా సముద్రంలోని తమ యుద్ధ నౌకలు స్పందిం చాయని పేర్కొన్నారు. ఇరాన్ మొత్తం 100కుపైగా బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించిందన్నారు.

## విద్యుత్ వ్యవస్థను అల్లకల్లోలం చేసి..

# మాపై విమర్శలా?

● చేవెళ్ల సభలో కేసీఆర్ పచ్చి అబద్ధాలు ● ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విమర్శ



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: విద్యుత్ రంగాన్ని భ్రష్టు పట్టించిన కేసీఆర్.. చేవెళ్ల సభలో పచ్చి అబద్ధాలు మాట్లాడారని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విమర్శించారు. ఖమ్మంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మిగులు బడ్జెట్తో ఉన్న రాష్ట్రాన్ని రూ.7 లక్షల కోట్ల అప్పులపాలు చేశారని మండిపడ్డారు. అదనంగా ఎకరం భూమికి కూడా నీరు ఇవ్వని కాళేశ్వరానికి ఏడాదికి రూ.10 వేల కోట్ల విద్యుత్ బిల్లులు కట్టేలా చేశారని ఆరోపించారు. ఒక్క గంట కూడా కరెంట్ పోకుండా సరఫరా చేస్తున్నాం. యాదాద్రి, భద్రాద్రి విద్యుత్ ప్లాంట్లలో అవినీతికి పాల్పడ్డారు. కమీషన్ల కోసం కక్కుర్తిపడి విద్యుత్ రంగాన్ని భ్రష్టు పట్టించారు. విద్యుత్ వ్యవస్థను అల్లకల్లోలం చేసి.. తిరిగి మాపై విమర్శలు చేస్తారా అని మండిపడ్డారు. దేశ సంపదను బడాబాబులకు దోచిపెడుతున్న మోదీ హనుమకొండ: దేశ సంపద అంత బడాబాబులకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ దోచి పెడుతున్నారని టీజేఎస్ అధ్యక్షుడు కోదండరాం అన్నారు. దేశంలో 162 మంది సంపన్నులుంటే....జాతీ సంపద అంత 25 శాతం మంది గుప్పిట్లోనే ఉందన్నారు. ఆదివారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ..దేశంలో ప్రజాస్వామ్యం లేకుండా పోయిందన్నారు.దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం మోదీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని పిలుపుని చ్చారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో చట్టం అందరిని సమానంగా చూడాలని రాశారని గుర్తుచేశారు. ప్రజలందరూ సమానులేనని ప్రజల్లో అసమానతలు ఉండవద్దని రాశారని చెప్పారు.సమాజంలో అసమానతలు పెరిగి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అసమానతలను తొలింగించాల్సిన బాధ్యత పాలకులదేనని తెలిపారు. దేశంలో నిరుద్యోగ సమస్య పెరిగి పోతోందని కోదండరామ్ అన్నారు.

# కాంగ్రెస్, బీజేపీ మధ్య రహస్య ఒప్పందం



### హరీష్‌రావు హాట్ కామెంట్స్

సంగారెడ్డి జిల్లా: కాంగ్రెస్ , బీజేపీ పార్టీల మధ్య తమ అధికారం కాపాడుకోవటం కోసం రహస్య ఒప్పందం చేసుకున్నాయని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్రావు అన్నారు. ఆదివారం నాడు అందోలు మండలం తాడ్దాన్పల్లిలో ఈ నెల 16వ తేదీన బీఆర్ ఎస్ బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఈ సభకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో సభా స్థలిని హరీశ్రావు, జహీరాబాద్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ పరిశీలించారు.

ఈ సందర్భంగా హరీశ్రావుమాట్లాడుతూ... పార్లమెంట్ ఎన్నికల శంఖారావంలో భాగంగా జహీరాబాద్, మెదక్ పార్లమెంట్లకు సంయుక్తంగా 16 తేదీ జోగిపేట సమీపంలో కేసీఆర్ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ బహిరంగ సభకు అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. నాడు కేసీఆర్ ఎన్నికల్లో హామీ ఇవ్వకపోయినా రైతు బంధు, రైతు భీమా, మిసషన్ కాకతీయ వంటి పథకాలు తీసుకొచ్చి రైతులకు అండగా నిలబడ్డారని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రైతుల పరిస్థితి తిరోగమనం దిశగా సాగుతోందన్నారు. రాష్ట్రంలో వేల ఎకరాల్లో పంట ఎండిపోతోందని చెప్పారు.

## రేవంత్ సమర్థుడు..

# బీజేపీలోకి వస్తే స్వాగతిస్తాం

### ధర్మపురి అర్వింద్ సంచలనం

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రైతులు తమ వరి ధాన్యాన్ని తక్కువ ధరకే అమ్ముకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని చెప్పారు. ప్రభుత్వం మద్దతు ధరకు ధాన్యాన్ని కొనేలా తాము రైతులకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. బోనస్ ఇచ్చేలా ప్రభుత్వం మీద వత్తిడి తీసుకొస్తామని అవసరమైతే సచివాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ మీద వ్యతిరేకతతో బీజేపీకి ఓటు వేస్తే మళ్లీ మోసపోతామని ఆలోచించుకోని లోక్సభ ఎన్నికల్లో ఓటు వేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను గుర్తు చేసేలా పోస్ట్ కార్డ్ ఉద్యమం ప్రారంభించామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మర్చిపోయిన హామీలు గుర్తుకు వచ్చేలా రైతులు, యువకులు, మహిళలు, గొల్ల కురుమలు రేవంత్ రెడ్డికి పోస్ట్ కార్డులు రాయాలని హరీశ్రావు కోరారు.

## దేశ సంపదను బడాబాబులకు దోచిపెడుతున్న మోడీ

హనుమకొండ: దేశ సంపద అంత బడాబాబులకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ దోచి పెడుతున్నారని టీజేఎస్ అధ్యక్షుడు కోదండరాం అన్నారు. దేశంలో 162 మంది సంపన్నులుంటే....జాతీ సంపద అంత 25 శాతం మంది గుప్పిట్లోనే ఉందన్నారు. ఆదివారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ..దేశంలో ప్రజాస్వామ్యం లేకుండా పోయిందన్నారు.దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం మోదీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో చట్టం అందరిని సమానంగా చూడాలని రాశారని గుర్తుచేశారు. ప్రజలందరూ సమానులేనని ప్రజల్లో అసమానతలు ఉండవద్దని రాశారని చెప్పారు.సమాజంలో అసమానతలు పెరిగి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అసమానతలను తొలింగించాల్సిన బాధ్యత పాలకులదేనని తెలిపారు. దేశంలో నిరుద్యోగ సమస్య పెరిగి పోతోందని కోదండరామ్ అన్నారు.



# మజ్లిస్‌ది ఒంటరి పోరే

**తెలంగాణలో పొత్తులపై తేల్చేసిన అసదుద్దీన్ ఒవైసీ**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో పొత్తులపై తేల్చేశారు ఏఐఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ. తెలంగాణలో ఏ పార్టీలతోనూ తమకు ఎలాంటి పొత్తు లేదని హైదరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి అసదుద్దీన్ ఓవైసీ వెల్లడించారు. తాము ఒంటరిగానే పోటీ చేస్తున్నామని ఓవైసీ తెలిపారు. కాంగ్రెస్, బీజేపీలతో దేశానికి ఒరిగేదేమీ లేదన్నారు. కేంద్రంలో బీజేపీ తీసుకొచ్చిన పౌరసత్వ సవరణ చట్టం రాజ్యాంగానికి విరుద్ధమని అసదుద్దీన్ ఒవైసీ మండిపడ్డారు. పౌరసత్వ సవరణ చట్టం సమానత్వ హక్కుకు విరుద్ధమని, ఈ చట్టాన్ని తాను ఇప్పటికీ వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. ఉత్తర్రప్రదేశ్లోని పీడీఎం కూటమి ఏర్పాటు చేశామని, తమ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.హైదరాబాద్నియోజకవర్గంలోని బోగస్ఓట్లు ఉన్నాయన్న బీజేపీ అభ్యర్థి మాధవీలత ఆరోపణల గురించి ప్రశ్నించగా... వారు ఎన్నికల సంఘాన్ని దుర్వినియోగం చేస్తున్నారని అసదుద్దీన్ ఓవైసీ ఆరోపించారు. హైదరాబాద్ పాతబస్తీలోని బహదూర్పురా నియోజకవర్గంలోని ఎమ్మెల్యే మొహమ్మద్ ముబీన్కలిసి హాశమాబాద్, ఆల్ జుబైల్ కాలనీతో పాటు పలు ప్రాంతాల్లో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లతో ముచ్చటించారు. ఎంఐఎం పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అసదుద్దీన్ ఒవైసీ ప్రజలను కోరారు. కాగా, హైదరాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థిగా డాక్టర్ మాధవీలత పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. దీంతో ఈసారి హైదరాబాద్ ఎంపీ ఎన్నికలు ఆసక్తికరంగా మారాయి. కాగా, తమిళనాడులో పళనిస్వామి నేతృత్వంలోని ఏఐడీఎంకేకు తాము మద్దతు పలుకుతున్నట్లు అసదుద్దీన్ ఒవైసీ పేర్కొన్నారు.



# ఎస్సీ వర్గీకరణకు సానుకూలం

- రాజ్యసభ, ఎమ్మెల్సీ నామినేటెడ్ పోస్టులలో మాదిగ సామాజిక వర్గానికి ప్రాధాన్యతను కల్పిస్తాం
- కేంద్రంలో అధికారంలోకి రాగానే వర్గీకరణ బిల్లు
- మాదిగ సామాజిక వర్గానికి చెందిన కాంగ్రెస్ నేతలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ముఖ్యమంత్రిపై సంపూర్ణ విశ్వాసం ఉందని పేర్కొన్న నేతలు గజ్జెల కాంతం, పిడమర్తి రవి, ఊట్ల వర్రప్రసాద్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ :: తెలంగాణ రాష్ట్రంలో మాదిగ సామాజిక వర్గానికి సముచితమైన ప్రాధాన్యతను కల్పిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. రాజ్యసభ, శాసనమండలి తో పాటు నామినేటెడ్ పదవుల్లోనూ కచ్చితంగా ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు. పలువురు రాష్ట్ర కాంగ్రెస్ నేతలు మాదిగ సామాజిక వర్గానికి చెందినవారు పలువురు ఆదివారం ముఖ్యమంత్రితో భేటీ అయ్యారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన తమకు పూర్తి స్థాయిలో నమ్మకముందని మాదిగ సామాజిక వర్గానికి చెందిన కాంగ్రెస్ నేతలు స్పష్టం చేశారు. మాదిగలకు సీఎం రేవంత్ రెడ్డి తోనే పూర్తి న్యాయం జరుగుతుందని వారు స్పష్టం చేశారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ నేతలు గజ్జెల కాంతం, పిడమర్తి రవి, ఊట్ల వర్రప్రసాద్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో సమావేశమయ్యారు. భవిష్యత్తులో మాదిగ వర్గానికి చెందిన నాయకులకు పదవుల్లో సముచిత గౌరవం ఇస్తామని ఈ సందర్భంగా సీఎం వారికి హామీ ఇచ్చారు. అనివార్యమైన పరిస్థితుల్లో కొన్ని స్థానాలలో కాంగ్రెస్ టికెట్లు దక్కనప్పటికీ, పార్టీ విజయానికి తప్పకుండా కృషి చేయాలని సూచించారు.రాజ్యసభ, శాసనమండలితో పాటు నామినేటెడ్ పోస్ట్ ల్లో కచ్చితంగా అవకాశం కల్పిస్తామని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని సీఎం రేవంత్ రెడ్డి వారికి మరోసారి తేల్చి చెప్పారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వర్గీకరణకు అనుకూలంగా బిల్లు తీసుకువస్తామని సీఎం రేవంత్ రెడ్డి వారికి హామీ ఇచ్చారు.

**17 పార్లమెంటరీ నియోజకవర్గాల్లో ప్రచారం చేస్తా:** ఈ సందర్భంగా గజ్జెల కాంతం, పిడమర్తి రవి, ఉట్ల వర్రప్రసాద్ మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే ధ్యేయంగా 17 నియోజకవర్గాల్లో పెద్ద ఎత్తున ప్రచారం చేస్తామన్నారు. మాదిగలను ఐక్యం చేసి పార్టీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేస్తామని స్పష్టం చేశారు. తెలంగాణలో 70 లక్షల మంది మాదిగలు మొదటి నుంచి కాంగ్రెస్ వైపే ఉన్నారని, భవిష్యత్తులో కూడా పార్టీతోనే ఉంటారన్నారు. బీజేపీ నుంచే దళితులకు పెద్ద ప్రమాదం ఉందని వారు స్పష్టం చేశారు. మరోసారి బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేయడంతో పాటు రిజర్వేషన్లను ఎత్తివేసే ప్రమాదముందని నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీని నిలువరించడం కోసం తెలంగాణలో మాదిగలను ఏకం చేసి కాంగ్రెస్ విజయం కోసం పని చేస్తామని తెలిపారు.

# ఓటు నమోదుకు నేడు లాస్ట్ ఛాన్స్

- సోమవారంతో ముగియనున్న గడువు
- 2006 మార్చి 31లోపు జన్మించిన వారెవరైతే చాలు
- క్షణాల్లో పేరు నమోదు చేసుకొని ఓటు పొందే అవకాశం
- అధీకృత వెబ్సైట్ వాడుకోవాలన్నఎన్నికల కమిషన్

హైదరాబాద్ : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు సిద్ధమవుతున్నారా..? అయితే ముందుగా ఓటరు జాబితాలో పేరు ఉందో..? లేదో..? చూసుకోండి. ఒకవేళ ఓటు లేకపోతే మాత్రం ఓటరుగా నమోదు చేసుకునేందుకు ఇప్పటికీ మరో అవకాశం మిగిలే ఉంది. ఈ నెల 15వ తేదీ వరకు ఓటరుగా నమోదు చేసుకునే అవకాశాన్ని ఎన్నికల సంఘం కల్పిస్తోంది. ఈలోగా దరఖాస్తు చేసిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కును కల్పించనుంది. ఆ తరువాత నమోదు చేసుకునే వారికి మాత్రం రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటు వేసే అవకాశం లభించదు. జిల్లాల్లో ఎన్నికల అధికారులు ఓటరు నమోదు కార్యక్రమంలో నిమగ్నమై ఉన్నారు. వీలైనంత ఎక్కువ మందికి కొత్తగా ఓటు హక్కు కల్పించే లక్ష్యంతో ఎన్నికల అధికారులు క్షేత్రస్థాయిలో పని చేస్తున్నారు. అందుకు అనుగుణంగా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. గడువులోగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, విచారించిన అనంతరం వారిని అనుబంధ ఓటర్ల జాబితాలో చేర్చనున్నట్లు ఎన్నికల అధికారులు చెబుతున్నారు. ఓటరుగా పేరు నమోదు చేసుకోవడానికి ఏ కార్యాలయానికి, అధికారి వద్దకో తిరగాల్సిన అవసరం కూడా లేదు. ఇంటి వద్ద ఉంటూనే ఓటు నమోదు చేసుకోవచ్చు. కంప్యూటర్, ల్యాప్టాప్, సెల్ఫోన్.. ఏది ఉన్నా క్షణాల్లోనే పేరు నమోదు చేసుకోవడం ద్వారా ఓటు పొందవచ్చు. అందుకు అవసరమైన వివరాలను అందిస్తే సరిపోతుంది. ఓటు హక్కు పొందడానికి పూర్తి వివరాలు, ఫోటో, పుట్టిన తేదీని నిర్ధారించే పత్రాలు, చిరునామా, ఆ చిరునామాలో ఉంటున్నట్టుగా నిర్ధారించే పత్రాలు(డిజిల్ ఫార్మాట్లో ఉండాలి) ఉంటే సరిపోతుంది. 2006 మార్చి 31లోపు జన్మించిన వారెవరైనా కొత్త ఓటు పొందేందుకు అర్హులుగా అధికారులు చెబుతున్నారు. కొత్తగా ఓటు హక్కు నమోదు చేసుకోవడానికి ఫారం 6ను ఎంచుకోవాల్సి ఉంటుందని అధికారులు చెబుతున్నారు. ఓటు హక్కు నమోదు కోసం ఎన్నికల కమిషన్ అధీకృత వెబ్సైట్లోకి మాత్రమే వెళ్లాల్సి ఉంటుంది. అదే సమయంలో ఓటర్ హెల్ప్లైన్ యాప్లోనూ దరఖాస్తు చేసుకోవచ్చు. మీ మొబైల్లో లేదా కంప్యూటర్లో ఓటర్స్.ఈసిఐ.జీఓవి.ఇన్ టైప్ చేయాలి. వెబ్సైట్లో కుడివైపు పై భగంలో లాగిన్, సైన్ అప్ అనే రెండు ఆప్షన్లు ఉంటాయి. ఖాతా లేకపోతే సైన్ అప్ అనే ఆప్షన్ ఎంచుకోవాలి. ఖాతాను సృష్టించుకున్న తరువాత లాగిన్ కావాల్సి ఉంటుంది. ఇలా చేయడం ద్వారా ఓటు నమోదు ప్రక్రియను పూర్తి చేయవచ్చు. మొబైల్ నెంబర్ లేదా ఈ మెయిల్ ఐడీ, పాస్ వర్డ్, క్యాప్చా కొట్టిన తరువాత ఓటీపీ వస్తుంది. దానిని ఎంటర్ చేస్తే వెబ్పేజ్ ఓపెన్ అవుతుంది. దానిలో ఫాం 6ను క్లిక్ చేసి దరఖాస్తు పూర్తి చేయాలి. వివరాలు పూర్తి చేసే క్రమంలో పాస్పోర్టు సైజ్ ఫోటో, పుట్టిన తేదీని నిర్ధారించే పత్రాలు, చిరునామా ధృవీకరణ పత్రాలు డిజిటల్ ఫార్మాట్లో సమర్పించాల్సి ఉంటుంది. ఒక్కో ఫైల్ సైజు 2 ఎంబీనీ మించకుండా చూసుకోవాలి. దరఖాస్తులో అడిగిన వివరాలను పూర్తి చేస్తూ ముందుకు వెళితే సరిపోతుంది. మరోసారి పరిశీలించుకుని సబ్మిట్ కొడితే దరఖాస్తు నమోదు చేసుకున్నట్టే.. ఆ వెంటనే మీకు ఓ రిఫరెన్స్ నంబర్ వస్తుంది. మీ ఓటరు నమోదు ప్రక్రియ ఏ స్థాయిలో ఉందో తెలుసుకోవడానికి ఖాతాలోకి లాగిన్ అయిన తరువాత కుడివైపు పై భాగంలో ట్రాక్ అప్లికేషన్ కనిపిస్తుంది. దానిపై క్లిక్ చేసి వివరాలు పూర్తి చేసే దరఖాస్తు ఎక్కడ ఉందో తెలుసుకోవచ్చు. కాగా, అర్హులైన ఓటర్ల వివరాలతో ఈ నెల 25న అనుబంధ జాబితాను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించే అవకాశం ఉంది.

# పాలక పక్షం పంచన దిగ్గజ నేత

- కోరుట్లలో బిజెపి భారీ షాక్ ● పార్లమెంట్ ఎన్నికలవేళ కమలదళంకు కోలుకోలేని దెబ్బ
- అధికార కాంగ్రెస్ పార్టీలో చేరనున్న డాక్టర్ జె. ఎన్. వెంకట్
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక ఆసక్తి ● ఈనెల 16న చేరికకు రంగం సిద్ధం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: భారతీయ జనతా పార్టీకి మరో భారీ షాక్ తగలనున్నది. పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్న సమయంలో తాజా పరిణామం బిజెపికి అశనిపాతంగా పరిణమించింది అనడంలో సందేహం లేదు. కోరుట్ల అసెంబ్లీ నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ ఇన్చార్జిగా వ్యవహరిస్తున్న డాక్టర్ జె .ఎన్. వెంకట్ ఆ పార్టీకి రాజీనామా చేయబోతున్నారు. ఈనెల 16వ తేదీన అధికార కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు రంగం సిద్ధమైంది. ఈ మేరకు ఇప్పటికే రాష్ట్ర కాంగ్రెస్ కమిటీకి డాక్టర్ జె.ఎన్. వెంకట్ సంకేతాలు ఇచ్చినట్టు సమాచారం. డాక్టర్ వెంకట్ తో పాటు ఆయన అనుచరులు కూడా బిజెపికి గుడ్ బై చెప్పనున్నారు. 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన కోరుట్ల నుంచి బిజెపి అభ్యర్థిగా ఎమ్మెల్యేగా పోటీ చేశారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఇదే స్థానం నుంచి నిజామాబాద్ ఎంపీగా ఉన్న ధర్మపురి అరవింద్ పోటీ చేసి ఓడిపోయారు.

మారిన తాజా రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఎట్టకేలకు బిజెపిని వదిలి కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు డాక్టర్ వెంకట్ నిర్ణయం తీసుకోవడం ప్రాధాన్యతను సంతరించుకుంది. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో డాక్టర్ వెంకట్ రాకతో కాంగ్రెస్ శ్రేణుల్లో కథనకుతూహలం నెలకొనే అవకాశం లేకపోలేదు. ఈ మేరకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కూడా డాక్టర్ వెంకట్ కాంగ్రెస్ లోకి రావాలని ఆహ్వానించినట్లు తెలుస్తోంది. ఆ మేరకు సంభవించిన పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్ లో చేరికకు ముహూర్తం కూడా ఖరారైంది. డాక్టర్ జె ఎన్ వెంకట సతీమణి కూడా జడ్పిటిసి గా పనిచేశారు. కోరుట్ల నియోజకవర్గం లో బలమైన అనుచరవర్గం ఉన్న డాక్టర్ వెంకట్ రాకను తెలంగాణ కాంగ్రెస్ కమిటీ ప్రత్యేక ప్రాధాన్యతమైన అంశంగా పరిగణిస్తున్నది. ఇప్పటికే లెక్కకు మిక్కిలి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలతో డాక్టర్ జె ఎన్ వెంకట్ ప్రజలు మంచి గుర్తింపు పొందారు. అందరి అభిమానాన్ని చూరగొన్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో డాక్టర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డి తో భేటీ కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

# బీజేపీ బీసీ వ్యతిరేకి

- మేనిఫెస్టోలో బీసీల ప్రస్తావన ఏది..?
- దేశానికి స్వాతంత్రం వచ్చి 76 ఏళ్లు గడిచినా బీసీలను పట్టించుకోరా? ● ప్రధాని బీసీ అయినా.. బీసీలకు చేసింది ఏమీ లేదు ● బీసీల అభివృద్ధిపై మీ విధానం ప్రకటించాలి ● జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య



తెలంగాణ బ్యూరో ప్రతినిధిః బీజేపీ పార్టీ ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోలో బీసీల ప్రస్తావన లేకపోవడం పట్ల జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందులో బీసీల కులాల అభివృద్ధికి సంబంధించి చిన్న డిమాండ్ కూడా ప్రకటించలేదు. ప్రతిపక్ష పార్టీలైన కాంగ్రెస్ పార్టీ కులగణన చేసి విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లు 50 శాతం పెంచుతామని ప్రకటించారు. అలాగే స్థానిక సంస్థల రిజర్వేషన్లను 50శాతం పెంచుతామని ప్రకటించారు. బీసీ బిల్లు పెట్టి బీసీలకు అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల 50 శాతం రిజర్వేషన్లు పెడతామని ప్రకటించారు. అలాగే కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ పెట్టి బడ్జెటు పెంచి అనేక పథకాలు పెడతామని ప్రకటించారు. కానీ ప్రధానమంత్రి ఒక్క బీసీ కులానికి చెందిన వారై యుండి కూడా బీసీల అభివృద్ధికి ఒక చిన్న డిమాండ్ కూడా ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొనక పోవడం దేశంలోని 70 కోట్ల మంది బిసిలు జీర్ణించుకోలేక పోయారని విమర్శించారు. 76 సంవత్సరాల తర్వాత దేశంలో 70 కోట్ల మంది బీసీ ప్రజల వాటా బీసీలకు ఇవ్వరా? ఇది ప్రజాస్వామ్య దేశం – బీసీలు బిచ్చగాళ్లు కాదు వాటాదారులు వాటా ఇవ్వకపోతే తిరుగుబాటు తప్పదు. ఇదేమి న్యాయం. భరతమాత ముద్దుబిడ్డలం అందరికీ సమన్యాయం పాటించాలని కోరారు. బీసీలకు అన్యాయం చేస్తే తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. ఇప్పటికైనా బిజెపి పార్టీ బి.సి.ల అనుకూల వైఖరి అవలంబించి, బీసీలకు చట్టసభలలో 50% రిజర్వేషన్లు అమలు చేస్తామని ప్రకటించాలి. బీసీలకు జాతీయ స్థాయిలో ఫీజు రియంబర్స్ మెంట్ పథకం అమలు చేస్తామని, స్కాలర్షిప్ పథకం అమలు పెడతామని, ప్రత్యేక మంత్రిత్వ శాఖ కేంద్రం లో పెట్టి ఏటా రెండు లక్షల కోట్ల బడ్జెట్ బీసీల అభివృద్ధికి కేటాయిస్తామని ప్రకటించాలి. కేంద్రంలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని ఎన్ని రోజులు సెంటిమెంటుతో రాముని బొమ్మని చూపి బీసీలను మోసం చేసే చర్యలకు పాల్పడరాదని, మెజార్టీ ప్రజలైన బీసీలను అభివృద్ధి చేస్తేనే భారతదేశం అగ్ర దేశంగా రూపుదిద్దుతుందని అన్నారు. బిజెపి పార్టీలో ఉన్న బీసీ నాయకులు కేంద్రంపై ఒత్తిడి తేవాలని ఆర్.కృష్ణయ్య కోరారు.

# బీజేపీ తెలంగాణ అభివృద్ధిని పట్టించుకోలేదు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో (2024 ) బీజేపీకి చరమగీతం పాడాలని కాంగ్రెస్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పిలువునిచ్చారు. ఈ ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లాలోని వైరా నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన పార్లమెంటరీ సన్నాహక సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేసేందుకు పార్టీ కార్యకర్తలు, నాయకులు కష్టపడాలని కోరారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కులాలను, మతాలను రెచ్చగొట్టి.. రామ మందిరం పేరుతో రెండుసార్లు అధికారం చేపట్టిందని మండిపడ్డారు. అలాంటి బీజేపీని గద్దె దించాల్సిందేనని ఉద్ఘాటించారు. తెలంగాణ రాష్ట్రంలో తమ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాల్లో ఇప్పటికే ఐదింటిని తమ ప్రభుత్వం అమలు చేసిందని పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఈ పథకాలపై నేతలు విస్తృత ప్రచారం చేయాలని కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం.. తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిందన్నారు. నేతలపై ఫోన్ టాపింగ్ సైతం పెట్టి ఇబ్బందులకు గురి చేసినా.. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందన్నారు. ఫోన్ టాపింగ్ చేసిన నేతలపై రాబోయే రోజుల్లో చట్టపరమైన చర్యలు తప్పకుండా ఉంటాయని చెప్పారు. ప్రాజెక్టుల పేరుతో లక్షల కోట్లు దోచుకున్నారని, నీటిని స్టోరేజీ చేయటంలో విఫలమయ్యారని ఆరోపించారు. వేసవి కాలంలో నీటి సమస్యను తెరమీదకు తెచ్చి.. ప్రజల వద్దకు వచ్చే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. అయితే.. ఇప్పుడు వారి మాటల్ని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు.గత ప్రభుత్వంలో అధికారం చేపట్టిన మంత్రులు సైతం భూ కబ్జాలకు పాల్పడ్డారని, వారికి తగిన శాస్తి చూపిస్తామని హెచ్చరించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో అన్ని పార్లమెంటు స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు ఖాయమని నమ్మకం వెలిబుచ్చారు. కాగా.. ఈ సమావేశంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డితో పాటు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

# తెలంగాణ కాంగ్రెస్‌లో ముదురుతున్న ముసలం

- మీడియా మేనేజ్ మెంట్‌తో నెట్టుకొస్తున్న కాంగ్రెస్
- సీఎం రేవంత్‌పై సీనియర్ల గుర్రు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ కాంగ్రెస్ లో ముదురుతున్న ముసలం మీడియా మేనేజ్ మెంట్ తో ప్రస్తుతానికి కాంగ్రెస్ పార్టీ నెట్టుకు వస్తున్నా అది ఎన్ని రోజులు అన్నదానికి ఎవరి వద్దా సమాధానం లేదు. తెలంగాణ కాంగ్రెస్ లో ముదురుతున్న ముసలం తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అంతర్గత కలహాలతో అట్టుడుకుతున్నది. లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో బయటకు బలంగా కనిపిస్తున్నప్పటికీ ఎన్నికల తర్వాత ఈ కలహాలు ఎక్కడికి దారితీస్తాయో అన్న అనుమానం పార్టీ వర్గాలలో కలకలం రేవుతున్నది. ఆరేళ్ల క్రితం పార్టీలోకి వచ్చిన రేవంత్ రెడ్డి అనూహ్యంగా ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోవడం పార్టీలోని సీనియర్లకు జీర్ణం కావడం లేదు. దీంతో ప్రభుత్వంలో సమన్వయం కొరవడి ఎవరికి వారే యమునాతీరే అన్నట్లు పరిస్థితి ఉన్నది. మీడియా మేనేజ్ మెంట్ తో ప్రస్తుతానికి కాంగ్రెస్ పార్టీ నెట్టుకు వస్తున్నా అది ఎన్ని రోజులు అన్నదానికి ఎవరి వద్దా సమాధానం లేదు. పార్టీలో సీనియర్ నేత, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఖమ్మం లోక్ సభ స్థానానికి తన భార్య ఇందిరకు, అదే జిల్లాకు చెందిన మరో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన సోదరుడు ప్రసాద్ రెడ్డికి, మరో మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తన కుమారుడు యుగంధర్ కు టికెట్ ఆశించారు. మరో సీనియర్ నేత వీహెచ్ కూడా ఇదే టికెట్ ఆశించాడు. అయితే వీరెవ్వరికీ టికెట్ వస్తున్న దాఖలాలు కనిపించడం లేదు. రేవంత్ మీద మొదట ఆగ్రహం వ్యక్తం చేసిన వీహెచ్ తనను కలిసిన తర్వాత తనకు టికెట్ రాకుండా భట్టి అడ్డుకుంటున్నాడని ఆరోపించడం గమనార్హం. ఇక నల్లగొండ, భువనగిరి లోక్ సభ టికెట్లను కోమటిరెడ్డి సోదరుల కుటుంబం ఆశించింది. భువనగిరి రేవంత్ సన్నిహితుడు చామల కిరణ్ కుమార్ రెడ్డికి, నల్లగొండ టికెట్ జానారెడ్డి కుమారుడు రఘువీర్ రెడ్డిలకు కేటాయించడంతో కోమటిరెడ్డి సోదరులు గుర్రుగా ఉన్నారు. ఇక రేవంత్ కు మద్దతుగా నిరంతరం పనిచేసిన అద్దంకి దయాకర్ కు శాసనసభ, లోక్ సభ స్థానాలలో మొండిచేయి చూయించారు. పెద్దపల్లి ఎంపీ టికెట్ వివేక్ కుమారుడికి కేటాయించడం పట్ల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆగ్రహంగా ఉన్నారు. ఇక మాదిగలకు ఒక్క సీటు కూడా కేటాయించక పోవడంతో ఆ వర్గాలు, నేతలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ లో చేరిన దానంకు సికింద్రబాద్, సిట్టింగ్ ఎంపీ రంజిత్ రెడ్డికి చేవెళ్ల, జడ్పీ చైర్మన్ సునీతా మహేందర్ రెడ్డికి మల్కాజ్ గిరి టికెట్లు కేటాయించడం పట్ల కాంగ్రెస్ ను నమ్ముకుని పనిచేస్తున్న నేతలకు మింగుడు పడడం లేదు. ఈ మూడు స్థానాలలో కాంగ్రెస్ గెలువును ఆశించడం అత్యాశగానే భావించవచ్చు. రేవంత్ సొంత జిల్లా పాలమూరులో మహబూబ్ నగర్ వంశీచంద్ రెడ్డికి, నాగర్ కర్నూలు ఎస్సీ స్థానాన్ని మాల సామాజిక వర్గానికి చెందిన మల్లు రవికి కేటాయించడం జరిగింది. ఇక్కడ అనూహ్యంగా గెలుపొందిన నూతన ఎమ్మెల్యేలు ఎంత వరకు ఓట్లు రాబడతారు అన్నది ప్రశ్నార్థకమే. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని 14 శాసనసభ స్థానాలలో బీఆర్ఎస్ అభ్యర్థులకు వచ్చిన ఓట్లు 10 లక్షల 45 వేల 478. కాంగ్రెస్ పార్టీకి వచ్చిన ఓట్లు 11 లక్షల 43 వేల 397. కేవలం 97,919 ఓట్లు అధికంగా సాధించిన కాంగ్రెస్ 12 స్థానాలు కైవసం చేసుకోగా, బీఆర్ఎస్ పార్టీ గద్వాల, అలంపూర్ స్థానాలతో సరిపెట్టుకున్నది. ఈ నేపథ్యంలో పార్లమెంటు ఎన్నికలలో శాసనసభ ఎన్నికల మాదిరిగా కాంగ్రెస్ ఓట్లు రాబట్టుకోగలదా అన్నది కూడా ప్రశ్నార్థకమే. ఇటీవల కొడంగల్ పర్యటనలో తన నియోజకవర్గంలో మెజారిటీ రాకుండా చేసి తన మీద కుట్రలు చేస్తున్నారని రేవంత్ చెప్పడం కూడా అనుమానాలకు తావిస్తున్నది. ఆడలేక పాత గజ్జెలు అన్నట్లు రేవంత్ ముందే ఈ వాదనను బయటకు తెస్తున్నాడని, లోక్ సభ ఎన్నికలలో తేడా వస్తే తన ముఖ్యమంత్రి పదవికి ముప్పు అని భావించే ఇలా చెబుతున్నాడని భావిస్తున్నారు. ఏది ఏమైనా కాంగ్రెస్ అంతర్గత కలహాలు లోక్ సభ ఎన్నికల తర్వాత ముదిరి పాకాన పడడం ఖాయం అని మీడియా, రాజకీయ వర్గాలలో జోరుగా చర్చలు నడుస్తున్నాయి

# విభజన హామీలను ఎందుకు అమలు చేయడం లేదు?



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణకు ఇచ్చిన హామీలు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నెరవేర్చలేదని, విభజన హామీలు ఎందుకు అమలు చెయ్యలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ బీజేపీ ఎంపీ బండి సంజయ్‌ను ఉద్దేశించి ప్రశ్నించారు. పదేళ్ల విభజన హామీల అమలు నిర్లక్ష్యంపై మంత్రి పొన్నం ఆదివారం కరీంనగర్ డీసీసీ కార్యాలయంలో దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒక్క వైద్య కాలేజీ కూడా ఇవ్వడానికి మనసు రాలేదా? ఐదేళ్లు ఎంపీగా ఉండి ఏం చేశావ్ సంజయ్ అంటూ ప్రశ్నించారు. కరీంనగర్ ఎంపీ అంటే ఒకప్పుడు గౌరవం ఉండేదని.. బండి సంజయ్ వల్ల కరీంనగర్ పరువు పోయిందని మంత్రి పొన్నం అన్నారు. సంజయ్ అవినీతి చేయడం వల్లే.. అధ్యక్ష పదవి పోయిందన్నారు. బండి సంజయ్.. ప్రధాని మోదీ పేరుతో ఓట్లు అడగాలని.. రాముని పేరుతో కాదని అన్నారు. అభివృద్ధి చేయండి అంటే.. ఇంటింటికీ రాముని ఫోటోలు, అక్షింతలు పంపిస్తారా? అంటూ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# సీఎం రేవంత్‌పై బాల్క సుమన్ ఫైర్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః సీఎం రేవంత్ ఫ్యూడల్ మనస్తత్వంతో వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ నేత బాల్క సుమన్ ఆరోపించారు. మరి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఏంచేస్తున్నారని ప్రశ్నించారు. జయంతి రోజు అంబేద్కర్ విగ్రహాన్ని గాలికి వదిలేస్తే భట్టి పట్టించుకోరా? అని నిలదీశారు. ఈ విషయంపై దళిత సంఘాలు రేవంత్ రెడ్డిని ప్రశ్నించాలని బాల్కసుమన్ కోరారు. బీజేపీ దేశంలో దుర్మార్గపు విధానాలు అవలంభిస్తోందని మండిపడ్డారు. తెలంగాణకు బీజేపీ అన్యాయం చేసిందని ధ్వజమెత్తారు. లిక్కర్ కేసు అసలు కేసే కాదన్నారు. ఉత్తర భారతదేశంలో కొరకరాని కొయ్యగా మారారని మోదీ అండ్ కో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేశారని విరుచుకుపడ్డారు. దక్షిణ భారత దేశంలో బలమైన నేత కేసీఆర్ అని అందుకనే ఆయన కూతురు కవితను అరెస్ట్ చేసి జైల్లో పెట్టారని మండిపడ్డారు. బీజేపీతో కలవక పోతే ఈడీ, సీబీఐ, ఐటీలను వేట కుక్కల్లా ఉసిగొల్పుతున్నారని ఆరోపించారు. బీజేపీకి నచ్చితే జోడి లేదంటే ఈడీ అని ఎద్దేవా చేశారు. కేసీఆర్‌పై కక్షతో ఆయన కూతురు కవితని అరెస్ట్ చేశారని అన్నారు. దానం నాగేందర్ మాటలు విని ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. ఒక పార్టీలో గెలిచి మరో పార్టీ నుంచి ఎంపీగా పోటీ చేయడానికి ఆయనకు ఏమైనా సిగ్గుందా అని ప్రశ్నించారు. దానం బలమైన నేతవైతే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ఎంపీగా గెలవాలని బాల్క సుమన్ సవాల్ విసిరారు

# గొప్ప రాజ్యాంగాన్ని అందించిన ఘనత అంబేద్కర్ ది

- భారత ప్రజాస్వామ్యానికి రాజ్యాంగం ఓ వరం ● దళితులు, మైనార్టీ, ఆదివాసులను గౌరవించి రాష్ట్రపతి చేసిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వానిదే
- ఢిల్లీలో అంబేద్కర్ కన్వెన్షన్ సెంటర్ నిర్మించాం ● అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకొని మోదీ పాలన కొనసాగిస్తున్నారు
- అంబేద్కర్ గౌరవించే పార్టీ బిజెపి ● డాక్టర్ కే లక్ష్మణ్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: భారత రాజ్యాంగాన్ని రచించి చరిత్రలో అంబేద్కర్ నిలిచిపోయారని రాజ్యసభ సభ్యులు బిజెపి జాతీయ ఓబీసీ సెల్ కన్వీనర్ డాక్టర్ కే లక్ష్మణ్ అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు బంగారు శృతి, కాసం వెంకటేశ్వర్లు, ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్, తదితరులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ కె.లక్ష్మణ్ మాట్లాడుతూ... డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు పురస్కరించుకుని దేశ వ్యాప్తంగా ఉత్సవాలు ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. దేశ ప్రజలందరికి బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు.దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్. నరేంద్ర మోదీ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాలు, దళితులు, ఆదివాసీల అభ్యున్నతి కోసం గత పదేళ్లుగా నిర్విరామంగా కృషి చేస్తోంది.మోదీ అంబేద్కర్ ఆశయ సాధన కోసం కట్టుబడి, వారి ఆశయాలకు అనుగుణంగా పాలన అందిస్తున్నారు. సబ్ కా సాథ్, సబ్ కా వికాస్ నినాదంతో దళితులు, బడుగు బలహీన వర్గాలు, ఆదివాసీలకు సముచిత స్థానం కల్పిస్తున్నారు. 75 ఏళ్ల స్వాతంత్ర్య చరిత్రలో మొదటిసారిగా ఒక ఆదివాసీ మహిళ రాష్ట్రపతి అయ్యారు.ఏ వర్గాలను గత ప్రభుత్వాలు విస్మరించాయో.. ఆ వర్గాలకు న్యాయం చేస్తున్న ప్రభుత్వం నరేంద్ర మోదీ ప్రభుత్వం.దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న నిరుపేదలను గుర్తించి వారికి న్యాయం చేయడమే సామాజిక న్యాయంగా భావిస్తూ అంత్యోదయ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నారు.డాక్టర్ అంబేద్కర్ జీవితంగా ముడిపడిన చారిత్రాత్మక స్థలాలను భారత ప్రభుత్వం పంచతీర్థాలుగా ప్రకటించి అభివృద్ధి చేసింది. అంబేద్కర్ వారసత్వాన్ని పెంపొందించడం కోసం అంబేద్కర్ జన్మభూమి అయిన మధ్యప్రదేశ్లోని మవు ప్రాంతం (యుద్ధ సైనిక ప్రధాన కార్యాలయం), శిక్షా భూమి (లండన్), చైతన్య భూమి (ముంబై), దీక్షా భూమి (నాగపూర్), మహా పరివర్తన్ భూమి (ఢిల్లీ) అనే పంచతీర్థాలుగా అభివృద్ధి చేసింది. ఢిల్లీలో అంబేద్కర్ కన్వెన్షన్ సెంటర్ ను నిర్మించింది. దేశంలో కులం, వర్గం పేరుతో అసమానతలకు గురికావొద్దని రాజ్యాంగాన్ని ప్రసాదించారు. నరేంద్ర మోదీ రాజ్యాంగాన్ని కాపాడుతూ, రాజ్యాంగానికి లోబడి పాలన అందిస్తున్నారు. గత ముఖ్యమంత్రి కేసీఆర్ రాజ్యాంగాన్ని మార్చి, కొత్త రాజ్యాంగాన్ని తీసుకురావాలని ప్రజాస్వామ్యాన్ని అవమానించారు. ప్రజాపాలనకు తిలోదకాలు ఇచ్చారు. భారతదేశం ప్రజాస్వామ్యానికి మాతృమూర్తిగా కొనసాగుతుందంటే అంబేద్కర్ అందించిన రాజ్యాంగ ఫలమే. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పాలన అందిస్తూ అట్టడుగు వర్గాలకు అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పించి, వారి గౌరవాన్ని పెంచుతున్న నరేంద్ర మోదీ గారు అభినవ అంబేద్కర్ గా నిలిచారు.

# యువత అంబేద్కర్ బాటలో పయనించాలి

**టీడీపీ జాతీయ ప్రచార కార్యదర్శి జె.దశరథ్**



తెలంగాణ బ్యూరో ప్రతినిధిః రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ బాటలో యువత పయనించాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రచార కార్యదర్శి జె.దశరథ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం తెలుగు దేశం పార్టీ తరవున నగరంలోని పలు ప్రాంతాలలో తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రచార కార్య దర్శి. జె దశరథ్ ఆధ్వర్యంలో పలు ప్రాంతాలలో ఘనంగా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కం 133వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. నగరంలోని కాచి గూడ, అంబర్ పేట, గొల్నక తదితర ప్రాంతాలలో నిర్వహించిన జయంతి వేడుకల్లో తెలుగు దేశం పార్టీ నేతలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా దశరథ్ మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎంతో శ్రమించి రాజ్యాంగంలో పొందుపరిచారని తెలిపారు. ఈ.కార్యక్రమములో తెలుగు దేశం పార్టీ నేతలు తెలుగు యువత అధికార ప్రతినిధి కిరణ్ కుమార్ ఈ.బాను ప్రకాష్ వెంకటేష్ చౌదరీ కే.నరేందర్ అంబేద్కర్ అభ్యుదయ వాది సత్యనారాయణ హైకోర్టు అడ్వకేట్ . కే. పరుశురాం .పాల్గొన్నారు...

# ఘనంగా డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ జయంతి

- నివాళులు అర్పించిన వైయస్ఆర్ టిఎఫ్ నాయకులు

అమరావతి: అనంతవురం లో భారత దేశం రాజ్యాంగ నిర్మాత, భారత రత్న అవార్డు గ్రహీత డాక్టర్ బాబా సాహెబ్ బి. ఆర్ .అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహం కి ఆంధ్రప్రదేశ్ వైఎస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపకుడు, రాష్ట్ర అధికార ప్రతినిధి కె. ఓబులపతి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వైఎస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర, జిల్లా నాయకులు సురేష్ కుమార్, ఆదినారాయణ స్వామి, వెంకటరమణ, వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# మళ్లీ తెరపైకి

# ఒక దేశం - ఒక ఎన్నిక

## మేనిఫేస్టో విడుదల కార్యక్రమంలో ప్రధాని వ్యాఖ్యలు

## ఇప్పటికే కోవింద్ నేతృత్వంలోని కమిటీ నివేదిక

## 2029 నాటికి జమిలీ ఎన్నికలు జరిగే అవకాశం

**కేంద్రంలోని మోడీ సర్కార్ వన్ నేషన్ - వన్ ఎలక్షన్ వైపు అడుగులు వేస్తోందని తెలుస్తోంది. ఈ క్రమంలోనే ప్రధాని మోడీ బిజేపి మేనిఫేస్టో విడుదల సమయంలో ఈ అంశాన్ని పదే పదే ప్రస్తావించారు. ఇప్పటికే యునిఫామ్ సివిల్ కోడ్, మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించుకునన్న ఎన్డీఏ ప్రభుత్వం పార్లమెంటు చివరి సమావేశాలలో వన్ నేషన్ -వన్ ఎలక్షన్ బిల్లు ప్రవేశ పెట్టాల్సి ఉన్నా కేంద్ర ప్రభుత్వం మాత్రం ఆచి తూచి అన్నింటిని పరిశీలించేందుకు మాజీ రాష్ట్ర పతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో ఓ కమిటీని నియమించింది. తాజాగా ప్రధాని నోట మరోమారు వన్ నేషన్- వన్ ఎలక్షన్ మాట వెలువడటంలలో వచ్చే లోక్‌సభ ఎన్నికల నాటికి ఈ ప్రక్రియను వేగవంతం చేసే ఆస్కారం కనిపిస్తోంది. ఇక ప్రపంచ దేశాలలో ఈ తరహా ఎన్నికల వ్యవహారం ఎక్కడెక్కడ జరుగుతోందో ఓ సారి పరిశీలిస్తే..**

*దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు నిర్వహించేందుకు కేంద్రం అడుగులు వేస్తోంది. ఇందులో ఉన్న సమస్యలను అధిగమించడంతో పాటు దేశంలో అన్ని ఎన్నికలకూ ఒకే ఓటర్ల జాబితా ఉండేలా చర్యలు తీసుకుంటోంది. వన్ నేషన్ - వన్ ఎలక్షన్ ప్రకారం లోక్‌సభకు, రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకే సారి ఎన్నికలు నిర్వహించాలనేది ఆలోచన. గతంలో చాలా సార్లు ఈ అంశంపై సమాలోచనలు జరిగినప్పటికీ.. ఆచరణలో సాధ్యం కాలేదు. ప్రస్తుతం లోక్‌సభకు కానీ, రాష్ట్రాల అసెంబ్లీలకు వాటి కాల పరిమితి ముగిసిన తర్వాత ఎన్నికలు నిర్వహిస్తున్నారు. దీంతో ప్రతి ఏడాది కొన్ని రాష్ట్రాలకు ఎన్నికలు నిర్వహించాల్సిన పరిస్థితి. అయితే అన్ని రాష్ట్రాలకు, లోక్‌సభకు ఒకేసారి, ఒకే రోజులో ఓటింగ్ పూర్తి చేయాలన్నది వన్ నేషన్-వన్ ఎలక్షన్ ఉద్దేశం.*

ఇదే ఇక స్వాతంత్ర్యం వచ్చాక 1951-52లో దేశంలో ఫస్ట్ టైం ఎలక్షన్స్ జరిగాయి. అప్పుడు లోక్‌సభతో పాటు, అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు ఏకకాలంలో నిర్వహించారు. తర్వాత 1957, 1962, 1967లో కూడా ఎన్నికలు ఒకేసారి జరిగాయి. కానీ తర్వాత నుంచి క్రమం తప్పింది. మళ్లీ 1999లో లా కమిషన్ లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి జరిగితే బాగుంటుందని తన రిపోర్టులో అభిప్రాయ పడింది. ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని 2015లో చట్ట, న్యాయ అంశాల పార్లమెంటరీ కమిటీ సిఫారసు చేసింది. గతేడాది లోక్‌సభ ఎన్నికల ముందు మోడీ ప్రభుత్వం లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి నిర్వహించడం గురించి ఆలోచిస్తోందన్నారు. అయితే ఈ అంశంపై భిన్న వాదనలు వినిపిస్తున్నాయి.

ఒకే దేశం- ఒకే ఎన్నికలు.. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో, కేంద్రంలో కూడా ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం ద్వారా భారీగా వనరుల ఆదాకు కేంద్రం ఎప్పటి నుంచో కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే రాజకీయ పార్టీల అభిప్రాయాలు కూడా సేకరించింది. అఖిలపక్ష సమావేశం కూడా నిర్వహించింది. అయితే రాజకీయంగా చేయాల్సిన కసరత్తు కొంత మేర పూర్తయినప్పటికీ సాంకేతికంగా ఉన్న ఇబ్బందులను అధిగమించడం ఇప్పుడు తలకు మించిన భారమవుతోంది. ముఖ్యంగా దేశవ్యాప్తంగా ఒకే ఓటర్ల జాబితాను సిద్ధం చేయాల్సి రావడం కేంద్రానికి ఇబ్బందికరంగా మారిందన్న వాదన ప్రధానంగా వినిపిస్తోంది.

### ఒకే ఓటర్ల జాబితా...



దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలంటే అన్ని రాష్ట్రాల్లో కలిపి ఒకే ఓటర్ల జాబితా తయారు చేయాల్సి ఉంటుంది. లేకపోతే ఎన్నికల నిర్వహణలో ఇబ్బందులు తప్పవు. దీంతో ఇప్పుడు కేంద్రం ఒకే ఓటర్ల జాబితా తయారీపై దృష్టిపెట్టినట్లు తెలుస్తోంది. అంటే లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలు, స్థానిక సంస్థలకు కలిపే ఒకేసారి ప్రజాతీర్పు కోరుతున్నప్పుడు వాటన్నింటికీ కలిపి ఒకే జాబితా సిద్ధం చేయాల్సి ఉంటుంది. దీంతో కేంద్రం దీనిపై భారీ కసరత్తే చేయాల్సిన పరిస్థితి. ఇందులో రెండు అంశాలు కీలకంగా మారాయి. ఒకటి రాష్ట్రాలన్నీ ఒకే ఓటర్ల జాబితా రూపొందించాలంటే రాజ్యాంగ సవరణ తప్పనిసరి. అలాగే ఈ జాబితాను అన్ని రాష్ట్రాలు స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ వినియోగించుకోవడం తప్పనిసరి.

## అడుగులు అటువైపే



లోక్‌సభకు, రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించే దిశగా భారత్ అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తోంది. 'ఒకే దేశం, ఒకే ఎన్నికలు' సాధ్యాసాధ్యాలను అన్వేషించడానికి మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆధ్వర్యంలో కమిటీని ఏర్పాటు చేసింది. గత ఏడాది కాన్సెప్ట్ చుట్టూ చర్చలు ఊపందుకున్నప్పుడు 'వన్ నేషన్ వన్ ఎలక్షన్' యొక్క సాధ్యత మరియు వర్తింపుపై అనేక ప్రశ్నలు తలెత్తాయి. ఇప్పుడు, మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ నేతృత్వంలోని ఉన్నత స్థాయి ప్యానెల్ "ఒక దేశం ఒకే ఎన్నికలు" తెచ్చే కొన్ని సవాళ్లను పరిష్కరించడానికి ప్రయత్నించింది. ఈ క్రమంలోనే కోవింద్ కమిటీ గురువారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు 'ఒక దేశం ఒకే ఎన్నిక'పై తన నివేదికను సమర్పించింది. మొదటి దశలో లోక్‌సభ మరియు రాష్ట్రాల అసెంబ్లీలకు ఏకకాల ఎన్నికల ఆలోచనకు మద్దతు ఇచ్చింది. ప్యానెల్ సిఫార్సుల ప్రకారం, 100 రోజులలోపు సమకాలీకరించబడిన స్థానిక సంస్థల ఎన్నికలను అనుసరించాలి. ప్రధాన హైకోర్టుల మాజీ ప్రధాన న్యాయమూర్తులలో, తొమ్మిది మంది ఏకకాల ఎన్నికలకు మద్దతు ఇవ్వగా, ముగ్గురు దీనికి సంబంధించిన ఆందోళనలు లేదా అభ్యంతరాలను లేవనెత్తారు. కమిటీ చేసిన సిఫార్సులలో ప్రధానంగా మొదటి దశలో లోక్‌సభ (ప్రజల సభ) మరియు రాష్ట్ర శాసనసభలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాలి రెండవ దశలో, ప్రజల సభలు మరియు రాష్ట్ర శాసనసభలకు ఎన్నికలు జరిగిన 100 రోజులలోపు మున్సిపాలిటీలు మరియు పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించబడతాయి.

**రాజ్యాంగ విరుద్ధం :** కాగా రాజ్యాంగ నిపుణుడు సుభాష్ కశ్యప్ నివేదికలో, "రాజ్యాంగ నిర్మాతలు ప్రజల సభలకు మరియు రాష్ట్ర శాసనసభలకు ఏకకాల ఎన్నికలను మాత్రమే ఊహించారు" అని చూపించడానికి తగిన ఆధారాలు ఉన్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర అసెంబ్లీలకు, ప్రజల సభలకు తొలి నాలుగు ఎన్నికలు దాదాపు ఒకే రాజ్యాంగం కిందనే జరిగాయన్నారు. "అవి రాజ్యాంగ విరుద్ధమైనవిగా పరిగణించబడవు," అని ఆయన అన్నారు, "1967 తర్వాత పెద్ద ఎత్తున ఫిరాయింపులు మరియు ప్రభుత్వాలను తరచుగా పడగొట్టడం యొక్క ఉప ఉత్పత్తిగా మాత్రమే మధ్యంతర ఎన్నికలు చాలా వరకు బలవంతం చేయబడ్డాయి".

**ప్రభుత్వాలు పడిపోతే :** అయితే ఏకకాల ఎన్నికల సమయంలో హంగ్ అసెంబ్లీ ప్రభుత్వాలు ఇంకా గడువు మధ్యలో పడిపోవచ్చు , ఈ హంగ్ పార్లమెంట్/అసెంబ్లీ సమస్యను పరిష్కరించేందుకు ఎలాంటి నిబంధనలు రూపొందించలేదని కొందరి వాదన అయితే ఈ సమస్యను పరిష్కరించడానికి అలాంటి ఏదైనా సంఘటన జరిగినప్పుడు కొత్త సభను ఏర్పాటు చేయడానికి తాజా ఎన్నికలు నిర్వహించవచ్చని కమిటీ సిఫార్సు చేసింది. అయితే ఆ సభ గడువు ముగిసేంత వరకు వీలుగా ఈ ఎన్నికల ఉండొచ్చని నివేదిక పేర్కొంది.

**నిబంధనలను మార్చడం ఉల్లంఘనే..** అసెంబ్లీ స్థిర నిబంధనలను మార్చడం రాజ్యాంగ ప్రాథమిక నిర్మాణానికి విరుద్ధం ఏకకాల ఎన్నికలను ప్రవేశపెట్టడానికి రాష్ట్ర శాసనసభలను ముందస్తుగా రద్దు చేయవలసి ఉంటుంది. పార్లమెంటు మరియు రాష్ట్ర శాసనసభల కోసం నిర్ణీత నిబంధనలను మార్చడం రాజ్యాంగం యొక్క ప్రాథమిక నిర్మాణాన్ని ఉల్లంఘిస్తుందని వాదించబడింది, దీని వ్యవధి "త్వరగా రద్దు చేయకపోతే" ఐదేళ్లపాటు ఉంటుంది. ఆర్టికల్ 83 మరియు 172 లను జాగ్రత్తగా రూపొందించారు, పదవీకాలం ఐదేళ్లు మరియు ఇకపై ఉండకూడదు - దానిని ఐదేళ్లుగా నిర్ణయించడం లేదా కనీసం ఐదేళ్లుగా చేయడం లేదు. ఆర్టికల్ 368 పార్లమెంట్ రాజ్యాంగాన్ని సవరించడానికి అనుమతిస్తుంది. ప్రజాప్రాతినిధ్య చ ట్టం, 1951ని సవరించాల్సిన అవసరం ఉంది. అసెంబ్లీల నిర్ణీత కాల వ్యవధిని మార్చడానికి సవరణలు అవసరం.

దీనిని దృష్టిలో ఉంచుకుని, ప్రజల సభలు మరియు రాష్ట్ర శాసనసభల సాధారణ ఎన్నికలతో పాటు పంచాయతీలు మరియు మునిసిపాలిటీలలో ఏకకాల ఎన్నికలను అనుమతించడానికి ఆర్టికల్ 324%ూ%ని ప్రవేశపెట్టాలని కమిటీ సిఫార్సు చేసింది. సింగిల్ ఎలక్టోరల్ రోల్ మరియు సింగిల్ ఎలక్టర్ ఫోటో ఐడెంటిటీ కార్డ్‌ని ఎనేబుల్ చేయడం కోసం ఆర్టికల్ 325కి సవరణను కూడా సిఫార్సు చేసింది.

భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 368(2) ప్రకారం రాష్ట్రాల ఆమోదం అవసరం. అయితే, హౌస్ ఆఫ్ పీపుల్ మరియు రాష్ట్ర శాసనసభలకు ఏకకాల ఎన్నికలైన మొదటి దశను అమలు చేయడానికి రాష్ట్రంచే ఆమోదించాల్సిన అవసరం లేదు, "అని ప్యానెల్ తన నివేదికలో పేర్కొంది. ఆర్టికల్ 83 (పార్లమెంటు సభల వ్యవధి) మరియు ఆర్టికల్ 172 (రాష్ట్రాల శాసనసభల వ్యవధి)ని సవరిస్తూ రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టాల్సి ఉంటుందని కూడా పేర్కొంది. "ఈ రాజ్యాంగ సవరణకు రాష్ట్రాల ఆమోదం అవసరం లేదు" అని పేర్కొంది.అలాగే లోక్‌సభ మరియు రాష్ట్రాల అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికల నిర్వహణకు లాజిస్టికల్ ఏర్పాట్లను చేయడానికి భారత ఎన్నికల సంఘం ఒక ప్రణాళికను రూపొందించాలని కమిటీ సిఫార్సు చేసింది. ఈవీఎంలు లు మరియు వివిప్యాట్ లు, పోలింగ్ సిబ్బంది మరియు భద్రతా బలగాల మోహరింపు మరియు ఇతర అవసరమైన ఏర్పాట్ల వంటి పరికరాల సేకరణ కోసం కమిషన్ ముందుగానే అంచనా వేయవచ్చు. మున్సిపాలిటీలు మరియు పంచాయితీల ఎన్నికల విషయంలో రాష్ట్ర ఎన్నికల సంఘం(లు)కి కూడా ఇదే సిఫార్సులు చేసింది.



## ఇతర దేశాలలో

### వరుసగా నాలుగు సార్లు భారతదేశంలో జమిలీ

భారతదేశం అలా జరిగితే, ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించే ప్రపంచంలో నాలుగో దేశం మాత్రమే అవుతుంది. వాస్తవానికి దేశంలో 1951, 1952, 1957, 1962, 1967లో జమిలి ఎన్నికలు జరిగాయి. 1968, 69లో పలు అసెంబ్లీలు నిర్ణీత గడువు కంటే ముందే రద్దు కావడంతో జమిలి ఎన్నికలకు అంతరాయం కలిగింది.



బెల్జియం, స్వీడన్ మరియు దక్షిణాఫ్రికా ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించే ఇతర మూడు దేశాలు. స్వీడన్ కౌంటీ మరియు మునిసిపల్ కౌన్సిల్‌లకు సాధారణ ఎన్నికలతో (రిక్స్‌డాగ్ ఎన్నికలు) ప్రతి నాలుగు సంవత్సరాలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహిస్తారనే వాస్తవం సాధారణంగా తెలియదు.

### స్వీడన్‌లో



రిక్స్‌డాగ్, ప్రాంతీయ లేదా కౌంటీ కౌన్సిల్ అసెంబ్లీలు మరియు మునిసిపల్ కౌన్సిల్‌లకు సాధారణ ఎన్నికలు స్వీడన్‌లో ప్రతి నాలుగు సంవత్సరాలకు ఒకసారి జరుగుతాయి. సాధాం´ణం గా ఎన్నికలు సెప్టెంబర్‌లో జరుగుతాయి. స్వీడన్‌లో దామాషా ఎన్నికల విధానం ఉంది, అంటే రాజకీయ పార్టీలు తమ ఓటు వాటా ఆధారంగా ఎన్నికైన అసెంబ్లీలో అనేక సీట్లు కేటాయించబడతాయి. బెల్జియంలో, ప్రాంతీయ ఎన్నికలపై ప్రభావం చూపే ఐరోపా ఎన్నికలతో సమకాలీకరణలో ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ఫెడరల్ పార్లమెంట్ ఎన్నికలు జరుగుతాయి.

### 2017లో నేపాల్ ఏకకాల ఎన్నికలు



, నేపాల్‌కు 2017లో ఒకసారి జాతీయ మరియు రాష్ట్ర ఎన్నికలను ఒకేసారి నిర్వహించిన అనుభవం ఉంది.ఆగస్టు 21, 2017 న నేపాల్ ప్రభుత్వం దేశవ్యాప్తంగా జాతీయ మరియు రాష్ట్ర ఎన్నికలను ఏకకాలంలో నిర్వ హించాలని ఆదేశించింది. 2015లో దేశం కొత్త రాజ్యాంగాన్ని ఆమోదించిన తర్వాత నేపాల్‌కు ఇది మొదటి ఎన్నికలు కావటం విశేషం. కానీ నేపాల్ ఎన్నికల సంఘం దేశవ్యాప్తంగా ఇటువంటి ఏకకాలిక ఎన్నికలను నిర్వహించడం కష్టమని ఆందోళన వ్యక్తం చేసింది. ఆ తర్వాత ప్రభుత్వం గ్యాప్ పీరియడ్‌తో రెండు దశల ఎన్నికలకు వెళ్లింది. ఫలితంగా నేపాల్‌లో రెండు దశలుగా ఎన్నికలు జరిగాయి. మొదటి దశ నవంబర్ 26, 2017 న జరిగింది, తరువాత రెండవ దశ అదే సంవత్సరం డిసెంబర్ 7 న జరిగింది.

### దక్షిణాఫ్రికా కేస్ స్టడీ



దక్షిణాఫ్రికా. ప్రాంతాల వారీగా పరిశీలిస్తే బెల్జియం, నేపాల్ మరియు స్వీడన్ చిన్న దేశాలు, అక్కడ ఏకకాలంలో పోల్స్ నిర్వహించడం పెద్ద లాజిస్టికల్ సవాలు కాదు. అయితే దక్షిణాఫ్రికా వైశాల్యంలో, జనాభా పరంగా 24వ స్థానంలో ఉంది. దక్షిణాఫ్రికాలో ప్రావిన్షియల్ మరియు జాతీయ ఎన్నికలు ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకేసారి జరుగుతాయి. ఆఫ్రికన్ దేశంలో తొమ్మిది ప్రావిన్సులు ఉన్నాయి. జాతీయ మరియు ప్రాంతీయ శాసనసభలకు ఓటు వేయడానికి ప్రత్యేక ఓటింగ్ పత్రాలు ఓటర్లకు అందించబడతాయి. దక్షిణాఫ్రికా ఎన్నికల వ్యవస్థ పార్లమెంటు మరియు ప్రావిన్షియల్ లెజిస్లేచర్ల సభ్యులను ఎన్నుకోవటానికి అనుపాత ప్రాతినిధ్య ఫ్రేమ్‌వర్క్‌పై ఆధారపడి ఉంటుంది. జాతీయ పార్లమెంటులో 400 మంది ఎంపీలు ఉన్నారు, అయితే తొమ్మిది ప్రావిన్షియల్ లెజిస్లేచర్‌ల అలంకరణ ప్రావిన్స్‌లోని జనాభాపై ఆధారపడి 30 నుండి 90 సీట్ల వరకు ఉంటుంది.



## రోహిత్ శర్మ కోసం నా జీవితాన్నే పణంగా పెడుతా!

పంజాబ్ కింగ్స్ కో ఓనర్ ప్రీతీ జింటా సంచలన వ్యాఖ్యలు చేసింది. ముంబై ఇండియన్స్ మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ.. ఐపీఎల్ 2025 మెగా వేలంలోకి వస్తే అతన్ని తీసుకునేందుకు తన జీవితాన్నే పణంగా పెడుతానని తెలిపింది. ఐపీఎల్ 2024 సీజన్లో భాగంగా రాజస్థాన్ రాయల్స్తో ఉత్కంఠగా సాగిన మ్యాచ్లో పంజాబ్ కింగ్స్ 3 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది.
తమ జట్టు వరుస పరాజయాలతో తీవ్ర నిరాశకు గురైన ప్రీతీ జింటా.. అధికారిక బ్రాడ్కాస్టర్ స్టార్ స్పోర్ట్స్తో మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. తమ జట్టుకు నిలకడగా ఆడుతూ.. ఛాంపియన్ మైండ్ సెట్ కలిగిన కెప్టెన్ అవసరం ఉందని ప్రీతీ జింటా అభిప్రాయపడింది. వచ్చే ఏడాది జరిగే మెగా వేలంలోకి రోహిత్ శర్మ వస్తే.. అతన్ని తీసుకునేందుకు తన జీవితాన్నే బెట్ కాస్తానని తెలిపింది. 'రోహిత్ శర్మ మెగా వేలంలోకి వస్తే అతన్ని కొనుగోలు చేసేందుకు నా సర్వస్వం బెట్ కాస్తాను. జట్టులో నిలకడను తీసుకురావడంతో పాటు ఛాంపియన్ మైండ్ సెట్ కలిగిన సారథిని మేం మిస్సవుతున్నాం.'అని తెలిపింది.ముంబై ఇండియన్స్ సారథ్య బాధ్యతల నుంచి తనను తప్పించడంపై రోహిత్ శర్మ అసంతృప్తిగా ఉన్నాడనే, ఆ జట్టును వీడాలనుకుంటున్నాడని జోరుగా ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలోనే లక్నో సూపర్ జెయింట్స్, ఢిల్లీ క్యాపిటల్స్ ఇప్పటికే రోహిత్ శర్మ కోసం తాము ప్రయత్నాలు మొదలుపెట్టినట్లు చెప్పాయి.ఐపీఎల్ 2024 సీజన్లో 6 మ్యాచ్లో 2 మాత్రమే గెలిచింది. ముఖ్యంగా గత రెండు మ్యాచ్లో విజయం ముంగిట బోల్తా పడింది. తమ కెప్టెన్ శిఖర్ ధావన్ గాయంతో రాజస్థాన్ రాయల్స్తో జరిగిన మ్యాచ్కు దూరమయ్యాడు. అతని గైర్హాజరీలో సామ్ కరణ్ జట్టును నడిపించాడు. అయితే శిఖర్ ధావన్ మరో వారం రోజుల పాటు ఆడలేడని ఆ జట్టు పేర్కొంది.రాజస్థాన్ రాయల్స్తో జరిగిన మ్యాచ్లో పంజాబ్ జట్టు 8 వికెట్లకు 147 పరుగులు చేసింది.

# లక్నోపై కోల్‌కతా చారిత్రక విజయం



కోల్కతా నైట్ రైడర్స్ ఆల్రౌండ్ షోతో అదరగొట్టింది. ఈడెన్ గార్డెన్స్ వేదికగా లక్నో సూపర్ జెయింట్స్తో జరిగిన మ్యాచ్లో కేకేఆర్ ఎనిమిది వికెట్ల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన లక్నో నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్లకు 161 పరుగులు చేసింది. నికోలస్ పూరన్ (45; 32 బంతుల్లో, 24, 46), కేఎల్ రాహుల్ (39; 27 బంతుల్లో, 34, 26) రాణించారు. మిచెల్ స్టార్క్ (3/28) మూడు వికెట్లతో మెరిశాడు.
అనంతరం ఛేదనలో కోల్కతా నైట్ రైడర్స్ 15.4 ఓవర్లలో రెండు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఓపెనర్ ఫిలిప్ సాల్ట్ (89★; 47 బంతుల్లో, 144, 36) అర్ధశతకంతో సత్తాచాటాడు. శ్రేయస్ అయ్యర్ (38★; 38 బంతుల్లో, 64) నిలకడగా ఆడాడు. కాగా, ఐపీఎల్ చరిత్రలో లక్నోపై కేకేఆర్కు ఇదే తొలి విజయం. అంతకుముందు ఆడిన మూడు మ్యాచ్లో లక్నో చేతిలో కేకేఆర్ ఓడింది.
అయితే ఛేదనలో కేకేఆర్కు శుభారంభం దక్కలేదు. 42 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయింది. సునీల్ నరైన్ (6; 6 బంతుల్లో)ను, రఘువంశీ (7; 6 బంతుల్లో)ను మోహ్సిన్ ఖాన్ తన వరుస ఓవర్లలో ఔట్ చేశాడు. ఈ దశలో క్రీజులోకి వచ్చిన శ్రేయస్ అయ్యర్తో కలిసి ఫిలిప్ సాల్ట్ ఇన్నింగ్స్ చక్కదిద్దాడు. ఆదిలో శ్రేయస్ ఆచితూచి ఆడినా ఫిలిప్ దూకుడుగా పరుగులు సాధించాడు. దీంతో కోల్కతా పవర్ప్లేలో 58 పరుగులు చేసింది.
అరంగేట్ర బౌలర్ షామర్ జోసెఫ్ తొలి ఓవర్లో ఏకంగా 22 పరుగులు సమర్పించుకున్నాడు. కుదురుకున్న తర్వాత శ్రేయస్ కూడా గేర్ మార్చడంతో స్కోరుబోర్డు పరుగులు పెట్టింది. మరోవైపు సాల్ట్ కూడా బౌండరీలు, సిక్సర్లతో హోరెత్తించాడు. 26 బంతుల్లో అర్ధశతకం సాధించాడు. రవి బిష్ణోయ్ బౌలింగ్లో ఫిలిప్ సాల్ట్ బౌండరీ బాది జట్టును విజయతీరాలకు చేర్చాడు.

### మెరిసిన పూరన్



టాస్ ఓడి తొలుత బ్యాటింగ్కు దిగిన లక్నో సూపర్ జెయింట్స్కు శుభారంభం దక్కలేదు. ఇన్నింగ్స్ను రెండు వరుస బౌండరీలతో ఆరంభించిన డికాక్ (10; 8 బంతుల్లో, 24)ను రెండో ఓవర్లో ఔటయ్యాడు. వైభవ్ అరోరా బౌలింగ్లో నరైన్ చేతికి చిక్కాడు. విఫలమవుతున్న దేవదత్ పడిక్కల్ స్థానంలో జట్టులోకి వచ్చిన దీపక్ హుడా (8, 10 బంతుల్లో, 14) కూడా ఎక్కువసేపు క్రీజులో నిలవలేకపోయాడు. స్టార్క్ బౌలింగ్లో రమణ్దీప్ స్టన్నింగ్ క్యాచ్ ఫలితంగా వెనుదిరిగాడు.
వికెట్లు పడుతున్నా మరో ఎండ్లో కెప్టెన్ కేఎల్ రాహుల్ (39; 27 బంతుల్లో, 34, 26) దూకుడుగా ఆడటంతో లక్నో పవర్ప్లేలో 49 పరుగులు చేసింది. ఆయుష్ బదోనితో కలిసి రాహుల్ ఇన్నింగ్స్ చక్కదిద్దడానికి ప్రయత్నించాడు. మూడో వికెట్కు 39 పరుగులు జోడించాడు. కానీ వీరిద్దరు నిలకడగా బ్యాటింగ్ చేయడంతో లక్నో రనట్ క్రమంగా తగ్గింది. అయితే కుదురుకున్న రాహుల్ను రసెల్ బోల్తాకొట్టించాడు.
ఆ తర్వాత స్టొయినిస్ (10; 5 బంతుల్లో), ఆయుష్ పెవిలియన్కు చేరారు. ఈ దశలో క్రీజులోకి వచ్చిన క్రునాల్ పాండ్య (7; 8 బంతుల్లో)తో కలిసి పూరన్ స్కోరుబోర్డును ముందుకు నడిపించాడు. కానీ కేకేఆర్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో ఓ దశలో లక్నో 17 ఓవర్లకు 126 పరుగులే చేసింది. కానీ ఆఖర్లో పూరన్ చెలరేగడంతో లక్నో 161 పరుగులు చేసింది. కేకేఆర్ బౌలర్లలో మిచెల్ స్టార్క్ మూడు వికెట్లు, వైభవ్, నరైన్, వరుణ్ చక్రవర్తి, రసెల్ తలో వికెట్ తీశారు.

# ఐపీఎల్ చరిత్రలోనే చెత్త రికార్డు



ఐపీఎల్లో ప్రతి టీమ్ పవర్ఫుల్గా కనిపిస్తుంటుంది. ఏ జట్టును తక్కువగా అంచనా వేయలేం. స్టార్ ప్లేయర్లతో టీమ్స్ అన్నీ కలకలలాడుతుంటాయి. కానీ లీగ్లో హోమ్ గ్రౌండ్లో ఆడే జట్టు మాత్రం కాస్త ఫేవరేట్గా ఉంటుంది. తమ సొంతమైదానానికి అనుగుణంగా సత్తాచాటే ఆటగాళ్ల కోసం ఫ్రాంచైజీలు రూ.కోట్లు కుమ్మరిస్తుంటారు.సీజన్లో దాదాపు సగం మ్యాచ్లు హోంగ్రౌండ్లోనే జరుగుతుంటాయి. వాటిలో పైచేయి సాధించి, ప్రత్యర్థి కోటలో కనీసం ఓ రెండు మ్యాచ్లు గెలిచినా ప్లేఆఫ్స్కు సునాయాసంగా చేరుకోవచ్చని ప్రణాళికతో ఉంటుంటారు. ఐపీఎల్ చరిత్ర కూడా ఇదే చెబుతోంది. అయితే పంజాబ్ కింగ్స్ మాత్రం దీనికి మినహాయింపుగా ఉంది. అన్ని జట్లు హోమ్ గ్రౌండ్లో చెలరేగుతుంటే పంజాబ్ మాత్రం పరాజయాల్లో చెత్త రికార్డు నమోదు చేసింది. ఐపీఎల్లో సొంతమైదానంలో, తటస్థ వేదికలో అత్యధిక ఓటములు చవిచూసిన జట్టుగా పంజాబ్ కింగ్స్ పేలవమైన రికార్డు నెలకొల్పింది. ఈ వేదికల్లో 73 మ్యాచ్లో ప్రత్యర్థి చేతిలో పంజాబ్ ఓడింది. రాజస్థాన్ రాయల్స్ చేతిలో ఓటమిఅనంతరం ఈ కోరుకోని ఘనత సాధించింది. గతంలో ఈ రికార్డు ఢిల్లీ క్యాపిటల్స్ పేరిట ఉండేది. ఢిల్లీ 72 మ్యాచ్లోఓటమిపాలైంది.ముల్లాన్పూర్ వేదికగా శనివారం రాజస్థాన్ రాయల్స్తో ఉత్కంఠ భరితంగా సాగిన మ్యాచ్లో పంజాబ్ కింగ్స్ మూడు వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. తొలుత బ్యాటింగ్ చేసిన పంజాబ్ నిర్ణీత 20 ఓవర్లలో ఎనిమిది వికెట్లకు 147 పరుగులు చేసింది. అశుతోష్ శర్మ (31★; 16 బంతుల్లో, 14, 36) టాప్ స్కోరర్. లివింగ్స్టన్ (21; 14 బంతుల్లో, 24, 16) దూకుడుగా ఆడాడు. మహరాజ్, అవేశ్ ఖాన్ చెరో రెండు వికెట్లు తీశారు.అనంతరం రాజస్థాన్ 19.5 ఓవర్లలో ఏడు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది.హెట్మెయిర్ (27★; 10 బంతుల్లో, 14, 36) విజయంలో కీలకపాత్ర పోషించాడు. యశస్వీ జైస్వాల్ (39; 28 బంతుల్లో, 44) టాప్ స్కోరర్. పంజాబ్ బౌలర్లలో కగిసో రబాడ, సామ్ కరన్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు.

## వరల్డ్ కప్‌కు హార్దిక్ ఎందుకు? - హర్షా భోగ్లే



మరో నెలన్నర రోజుల్లో టీ20 ప్రపంచకప్ జరగనుంది. ఈ మెగాటోర్నీకి యుఎస్ఏ, వెస్టిండీస్ సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్నాయి. దాదావు అన్ని దేశాలు ఇప్పటికే జట్టు కూర్పు గురించి ఓ క్లారిటీకి వచ్చాయి. మరోవైపు ఐపీఎల్ ప్రదర్శన ఆధారంగా భారత జట్టును ప్రకటించాలని టీమిండియా సెలక్టర్లు భావిస్తున్నారు. అయితే ఈ క్రమంలో స్టార్ ఆల్రౌండర్ హార్దిక్ పాండ్య గురించి ప్రముఖ వ్యాఖ్యాత హర్షా భోగ్లే కీలకవ్యాఖ్యలు చేశాడు.
టీ20 వరల్డ్ కప్కు హార్దిక్ ఎంపిక అవ్వడం కష్టమే అని హర్షా భోగ్లే అభిప్రాయపడ్డాడు. ప్రస్తుతం హార్దిక్ సంపూర్ణ ఆల్రౌండర్గా కొనసాగకపోవడమే దానికి కారణమని వివరించాడు. వన్డే వరల్డ్ కప్ అనంతరం ఐపీఎల్తో తిరిగి రీఎంట్రీ ఇచ్చిన హార్దిక్ బౌలింగ్ పూర్తి సామర్థ్యంతో చేయట్లేదని, బ్యాటింగ్లోనూ మునపటిలా ధనాధన్ ఇన్నింగ్స్ ఆడట్లేదని హర్షా భోగ్లే గుర్తుచేశాడు. టీమిండియాలో బ్యాటర్ల మధ్య నెలకొన్న పోటీతో హార్దిక్ ప్రపంచకప్కు ఎంపికవ్వడం కష్టతరమే అని తెలిపాడు.
"హార్దిక్ పాండ్య బౌలింగ్ చేయలేకపోతే టీ20 ప్రపంచకప్లో భారత జట్టుకు ఎంపిక అవుతాడా? అతడు బౌలింగ్ చేయకుండా టీమిండియా టాప్-6 బ్యాటర్లలో స్థానం సంపాదించుకోగలడా? నేను దానికి అంగీకరించలేను. ఎందుకంటే అతను పవర్ఫుల్గా బ్యాటింగ్ చేయట్లేదు. పైగా బౌలింగ్ కూడా చేయకపోతే, అతడు బ్యాటుతో కచ్చితంగా సత్తాచాటాలి. జట్టులో తీవ్రపోటీ ఉంది" అని హర్షా భోగ్లే తెలిపాడు.
వన్డే ప్రపంచకప్లో గాయపడిన హార్దిక్ కోలుకుని ఐపీఎల్తో రీఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. గుజరాత్ టైటాన్స్తో జరిగిన తొలి మ్యాచ్లో హార్దిక్ పాండ్య మొదటి ఓవర్ బౌలింగ్ చేశాడు. ఆ తర్వాత సన్రైజర్స్ హైదరాబాద్తో జరిగిన మ్యాచ్లోనూ పవర్ప్లేలోనే బంతిని అందుకున్నాడు. కానీ తర్వాత రాజస్థాన్ రాయల్స్, ఢిల్లీ క్యాపిటల్స్తో జరిగిన మ్యాచ్లో హార్దిక్ బౌలింగ్కు రాలేదు. ఆర్సీబీతో జరిగిన మ్యాచ్లో ఓ ఓవర్ మాత్రమే బౌలింగ్ చేశాడు. మొత్తంగా బౌలింగ్ విభాగంలో విఫలమయ్యాడు. అలాగే ఆర్సీబీ మ్యాచ్ మినహా బ్యాటింగ్లోనూ హార్దిక్ ఆకట్టులకోలేకపోయాడు.

### ధోనీ మార్క్ వికెట్ కీపింగ్...

## సంజూ శాంసన్ స్టన్నింగ్ రనౌట్!



రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ సంజూ శాంసన్ కళ్లు చెదిరే రనౌట్తో ఔరా అనిపించాడు. ఐపీఎల్ 2024 సీజన్లో భాగంగా పంజాబ్ కింగ్స్తో జరుగుతున్న మ్యాచ్లో సంజూ శాంసన్.. వెటరన్ వికెట్ కీపర్ మహేంద్ర సింగ్ ధోనీ మార్క్ వికెట్ కీపింగ్తో ఆకట్టుకున్నాడు.
అచ్చం ధోనీ స్టైల్లోనే నోలుక్ రనౌట్తో అందర్నీ ఆశ్చర్య పరిచాడు. సంజూ శాంసన్ స్టన్నింగ్ రనౌట్కు పంజాబ్ కింగ్స్ డేంజరస్ బ్యాటర్ లియామ్ లివింగ్ స్టోన్ నిరాశగా పెవిలియన్ చేరాడు. ప్రస్తుతం ఈ రనౌట్కు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్గా మారింది.
పంజాబ్ కింగ్స్ ఇన్నింగ్స్ సందర్భంగా యుజ్వేంద్ర చాహల్ వేసిన 18వ ఓవర్లో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ఓవర్ ఐదో బంతిని ఫుల్ టాస్గా వేయగా.. అషుతోష్ శర్మ డీప్ మిడ్ వికెట్ దిశగా ఆడాడు. లివింగ్ స్టోన్ క్విక్ డబుల్కు ప్రయత్నించగా.. ఫీల్డర్ బంతిని అందుకోవడం చూసిన అషుతోష్ శర్మ నిరాకరించాడు.
దాంతో హాఫ్ పిచ్ వరకు వచ్చిన లివింగ్ స్టోన్ యూటర్న్ తీసుకోగా.. తనూష్ కోటియన్ త్రోను అద్భుతంగా అందుకున్న సంజూ శాంసన్.. ధోనీ తరహాలో బంతిని వికెట్లవైపు విసిరేసాడు. కనీసం చూడకుండా బంతిని వికెట్లను హిట్ చేశాడు. లివింగ్ స్టోన్.. క్రీజు బయటే ఉండటంతో రనౌట్గా వెనుదిరిగాల్సి వచ్చింది.
సంజూ శాంసన్ స్టన్నింగ్ రనౌట్కు ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. మరో ధోనీ అంటూ కితాబిస్తున్నారు. ఈ రనౌట్ పంజాబ్ కింగ్స్ కొంపముంచింది. అప్పటికే దూకుడుగా ఆడిన లివింగ్ స్టోన్ కాసేపు క్రీజులో ఉంటే రాజస్థాన్ రాయల్స్ బౌలర్లపై విరుచుకుపడేవాడు.

## కళ్లు చెదిరే క్యాచ్.. బిత్తరపోయిన హుడా



ఈడెన్గార్డెన్స్ వేదికగా జరుగుతున్న కోల్కతా నైట్ రైడర్స్ - లక్నో సూపర్ జెయింట్స్ ఆసక్తికరంగా సాగుతోంది. టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న కేకేఆర్.. లక్నో బ్యాటర్లను కట్టడి చేస్తోంది. పవర్ప్లేలో లక్నోను 49/2కు పరిమితం చేసింది. క్వింటన్ డికాక్ (10; 8 బంతుల్లో), దీపక్ హుడా (8; 10 బంతుల్లో) పెవిలియన్కు చేరారు.
అయితే లక్నోకు డికాక్ అదిరే ఆరంభాన్ని ఇచ్చాడు. ఇన్నింగ్స్ తొలి రెండు బంతుల్ని బౌండరీలు సాధించి స్టార్క్కు తన స్టైల్లో డికాక్ స్వాగతం చెప్పాడు. దీంతో మొదటి ఓవర్లో లక్నో పది పరుగులు సాధించింది. కానీ రెండో ఓవర్లో డికాక్ను వైభవ్ అరోరా ఔట్ చేసి లక్నోను దెబ్బకొట్టాడు.
అనంతరం వన్డౌన్లో వచ్చిన దీపక్ హుడా ఎక్కువసేపు క్రీజులో నిలవలేకపోయాడు. రమణ్దీప్ సింగ్ అద్భుతమైన క్యాచ్కు వెనుదిరిగాడు. స్టార్క్ బౌలింగ్లో హుడా షాట్కు యత్నించగా బ్యాక్వర్డ్ పాయింట్లో ఉన్న రమణ్దీప్ నేలకు సమాంతరంగా డైవ్ చేస్తూ కళ్లుచెదిరే క్యాచ్ను అందుకున్నాడు. దీంతో పవర్ప్లేలోపే లక్నో రెండు కీలక వికెట్లు కోల్పోయింది.

# సూర్య సినిమా

# జూన్ టు డిసెంబర్ జాతరే జాతర

### 'బాక్' నుంచి తమన్నా, రాశి ఖన్నా

## గ్లామర్ షోలో ప్రోమో సాంగ్



అత్యంత విజయవంతమైన హారర్ కామెడీ సిరీస్ అరణ్మనై నుంచి నాల్గవ చిత్రం అరణ్మనై 4, తెలుగులో బాక్ పేరుతో వస్తోంది. సుందర్ సి దర్శకత్వంతో పాటు ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ చిత్రంలో తమన్నా భాటియా, రాశి ఖన్నా హీరోయిన్స్. మేకర్స్ ఇటీవల అన్ని ప్రధాన పాత్రలు ఫస్ట్ లుక్ పోస్టర్లను విడుదల ద్వారా ప్రచార కార్యక్రమాలను ప్రారంభించారు. ఈరోజు 'పంచుకో'అనే ప్రోమో సాంగ్ తో వచ్చారు. హిప్హాప్ తమిళ కొన్ని లైట్లీ బీట్లతో ఫుట్-ట్యాపింగ్ నంబర్ను స్కోర్ చేశారు. సాహితీ ఫన్నీ లిరిక్స్ రాస్తే, రాఘవి హస్కీ వాయిస్ మెస్మరైజ్ చేస్తోంది. తమన్నా, రాశీఖన్నాల గ్లామర్ ఈ పాటను మరింత అందంగా తీర్చిదిద్దింది. వారి గ్రేస్ ఫుల్ మూమెంట్స్, ముఖ్యంగా హిప్ మూమెంట్స్ చూడటానికి ఒక ట్రీట్గా వున్నాయి. ట్రెండీ అవుట్ ఫిట్స్ ధరించి, హీరోయిన్లిద్దరూ అదరగొట్టారు. ప్రోమో సాంగ్లో సినిమాలోని కొన్ని ఎక్సయిటింగ్ సన్నివేశాలను కూడా చూపించారు. అవ్నీ సినిమాక్స్ ప్రైవేట్ లిమిటెడ్ పతాకంపై ఖుష్బు సుందర్, ఏసిఎస్ అరుణ్ కుమార్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో వెన్నెల కిషోర్, శ్రీనివాసులు, ఢిల్లీ గణేష్, కోవై సరళ కీలక పాత్రల్లో కనిపించనున్నారు.

## జూన్‌లో భారతీయుడు 2



ఇండియన్ సినీ రంగంలో యూనివర్సల్ స్టార్ కమల్ హాసన్ తనదైన ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. వైవిధ్యమైన సినిమాలు, పాత్రలతో ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేశారు. ఇక స్టార్ డైరెక్టర్ శంకర్ గురించి చెప్పాలంటే కమర్షియల్గా భారీ చిత్రాలను అద్భుతం అని అందరూ మెచ్చుకునేలా తెరకెక్కించటంలో సుప్రసిద్ధుడు. ఆయన సినిమాల్లో గొప్ప సామాజిక సందేశం కూడా ఉంటుంది. వీరిద్దరూ చేతులు కలిపారంటే అద్భుతమైన సినిమా మన ముందుకు వస్తుందనటంలో సందేహం లేదు. భారతీయుడు (ఇండియన్) సినిమాతో అది నిరూపితమైంది. ఇప్పుడు మరోసారి వీరిద్దరూ కలిసి భారతీయుడు 2తో సిల్వర్ స్క్రీన్పై మాయ చేయబోతున్నారు. భారతీయుడు బ్లాక్ బస్టర్ తర్వాత వీరిద్దరూ కాంబోలో రాబోతున్న ఈ సినిమా కోసం అందరూ ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. అవినీతికి వ్యతిరేకంగా పోరాటం చేసిన సేనాపతిగా భారతీయుడు చిత్రంలో కమల్ హాసన్ తిరుగులేని విజయాన్ని సాధించారు. ఈ చిత్రానికి సీక్వెల్గా భారతీయుడు 2 రానుండటంతో మూవీపై భారీ ఎక్స్పెక్టేషన్స్ నెలకొన్నాయి. గ్రిప్పింగ్ కథనంతో ఈ మూవీ మరింతగా ప్రేక్షకులను మెప్పించనుంది. ప్రస్తుతం సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. సేనాపతిగా మరోసారి కమల్ హాసన్ బాక్సాఫీస్ రికార్డులను తిరగరాయబోతున్నారంటూ అభిమానులు, సినీ ప్రేమికులు, ట్రేడ్ వర్గాలు సహా అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. భారతీయుడు 2 సినిమాపై ముందు నుంచి భారీ ఎక్స్పెక్టేషన్స్ నెలకొన్నాయి. దానికి అనుగుణంగానే ప్రమోషనల్ ప్లానింగ్తో సినిమాపై అంచనాలను పెంచుతూ వస్తున్నారు. ఇప్పటికే చిత్రీకరణను పూర్తి చేసిన శంకర్ ఇప్పుడు నిర్మాణానంతర కార్యక్రమాలను పూర్తి చేయటంపై దృష్టి సారించారు. మే నెలాఖరున పవర్ప్యాక్డ్ ట్రైలర్ను చిత్ర యూనిట్ ప్లాన్ చేస్తోంది. జూన్లో భారీ చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు. భారతీయుడు 2 సినిమాను అనౌన్స్ చేసినప్పటి నుంచి, మూవీ ఎలా ఉండబోతుందా అని అందరూ ఎదురుచూస్తున్నారు. తాజాగా విడుదల చేసిన పోస్టర్లో జీరో టాలరెన్స్ లైన్ ఈ అంచనాలను నెక్స్ట్ లెవల్కు తీసుకెళ్లాయి. కమల్ హాసన్ టైటిల్ పాత్రలో నటిస్తోన్న ఈ చిత్రంలో సిద్ధార్థ్, కాజల్ అగర్వాల్, రకుల్ ప్రీత్ సింగ్, ప్రియా భవానీ శంకర్, ఎస్.జె.సూర్య, బాబీ సింహ తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.













వేసవిని స్టార్ హీరోలంతా లైట్ తీసుకుంటారు. పండగ రిలీజ్ కి ఇచ్చిన ప్రాధాన్యత వేసవి సెలవులుక ఇవ్వరు. రాను రాను ఈ ఒరవడి మరింత పెరుగుతుంది. చిన్న సినిమాలు సైతం పండగ ముందుతం... లేదా తర్వాత అటు ఇటుగా రిలీజ్ చేస్తున్నారు తప్ప....విద్యార్థులకు సెలవులైన సమ్మర్ ని మాత్రం వాళ్లు టార్గెట్ చేయడం లేదు. ఈ ఏడాది మే లో పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హడావుడి కనిపిస్తుందని భావించారు గానీ చివరి నిమిషంలో అది క్యాన్సిల్ అయింది. ఏపీలో ఎన్నికల నేపథ్యంలో రిలీజ్ వాయిదా వేసారు. అయితే జూన్ నుంచి మాత్రం వరుసగా అగ్ర హీరోలంతా క్యూలో కనిపిస్తున్నారు. ఒకరి తర్వాత ఒకరు వెంట వెంటనే రిలీజ్ కి రెడీ అవుతున్నారు. జూన్ నుంచి డిసెంబర్ వరకూ ఇదే జాతర షురూ అవుతుంది. 'కల్కి 2898'ని జూన్ లో రిలీజ్ చేసే అవకాశం ఉంది. ఇక అదే నెలలో విశ్వ నటుడు కమలహాసన్ నటిస్తోన్న 'భారతీయుడు-2' కూడా రిలీజ్ అవుతుంది. ఈ సినిమా ముందే రిలీజ్ తేదీ ఫిక్స్ అయింది. దీంతో ఈ రెండు చిత్రాల మధ్య జూన్ లో తగ్గాప్ వార్ తప్పదు. 'భారతీయుడు -2 'లో కమల్ లీడ్ రోల్ పోషిస్తుంటే... 'కల్కి'లో అదే కమల్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ రెండు సినిమాలు విజయం సాధిస్తే కమల్ ఇమేజ్ మరింత రెట్టింపు అవుతుంది. మలయాళం స్టార్ మమ్ముట్టి నటిస్తోన్న ' టర్బో' కూడా జూన్లో రిలీజ్ అవుతుంది. ఈసినిమాపై భారీ అంచనాలే ఉన్నాయి. అలాగే చియన్ విక్రమ్ నటిస్తోన్న ప్రయోగాత్మక చిత్రం 'తంగలాన్' వీటన్నింటికంటే ముందే మేలో రిలీజ్ అవుతుంది. ఈ సినిమాతో విక్రమ్ బౌన్స్ బ్యాక్ అవుతాడనే అంచనాలున్నాయి. అదే జరిగితే బాక్సాఫీస్ వద్ద విక్రమ్ ఊచ కొత్త తప్పదు. ఇక మరో మలయాళం స్టార్ దుల్కర్ సల్మాన్ నటిస్తోన్న 'లక్కీ బాస్కర్' జూలైలో విడుదలకు రెడీ అవుతోంది. ఇక ఆగస్టు లో 'పుష్ప-2' రాక దాదావు ఖాయమైనట్లే. స్వాతంత్ర్యదినోత్సవం పురస్కరించుకుని ఈ సినిమా భారీ అంచనాల మధ్య పాన్ ఇండియాలో రిలీజ్ అవుతుంది. ఇటీవల రిలీజ్ అయిన టీజర్ కి మంచి రెస్పాన్స్ వచ్చిన సంగతి తెలిసిందే. అలాగే పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తోన్న 'ఓజీ' సెప్టెంబర్ లో రిలీజ్ అవుతుంది. పవన్ రాసి పెట్టుకోమని హింట్ కూడా పంపిచేసారు. ఎన్నికలు అనంతరం పీకే డైరెక్ట్ గా ఆ సినిమా సెట్స్ కే వెళ్తాడు. పీకే హడావుడి ముగిసిన వెంటనే యంగ్ టైగర్ ఎన్టీఆర్ లైన్ లోకి వచ్చేస్తాడు. ఆయన హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న 'దేవర' మొదటి భాగాన్ని అక్టోబర్ లో రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారు.

ఇంకా రజనీకాంత్ 'వేట్టైయాన్' - అజిత్ కుమార్ నటిస్తోన్న 'విదా ముయార్చి' కూడా అక్టోబర్లోనే రిలీజ్ అవుతున్నాయి. ఇదే నెలలో మెగా పవర్ స్టార్ రామ చరణ్- శంకర్ కాంబోలో తెరకెక్కుతోన్న 'గేమ్ ఛేంజర్' కూడా రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు. సూర్య పీరియాడికల్ డ్రామా 'కంగువ' - ఎన్బీకే 109 చిత్రాలు కూడా అదే నెలలో రిలీజ్ కి రెడీ అవుతున్నాయి.



### 8 స్క్రీన్స్‌లో ప్రేక్షకులకి లవ్ మౌళి

## ట్రైలర్ చూపించిన నవదీప్ అండ్ టీమ్



సూపర్ టాలెంటెడ్ యాక్టర్ నవదీప్ కొంత విరామం తరువాత హీరోగా, సరికొత్తగా నవదీప్ గా 2.గా కనిపించబోతున్న చిత్రం లవ్,మౌళి. విభిన్నమైన, వైవిధ్యమైన ఈ చిత్రానికి అవనీంద్ర దర్శకుడు. ఈ చిత్రాన్ని నైరా క్రియేషన్స్ మరియు శ్రీకర స్టూడియోస్ బ్యానర్స్ తో కలిసి నిర్మాణ పనులు టాలీవుడ్ టాలెంటెడ్ టెక్నీషియన్స్ కి అడ్డాగా మారిన సి స్పేస్ భాధ్యతలు తీసుకుంది. ఈ చిత్రం నుంచి వచ్చిన ప్రతి అప్డేట్ వినూత్నంగా అందరిని ఆకట్టుకుంటున్న సంగతి తెలిసిందే.కాగా ఈ చిత్రం ట్రైలర్ను ఇటీవల మాస్ కాదాస్ విశ్వక్సేన్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఇక ట్రైలర్కు వస్తున్న స్పందన ఎంతో అద్భుతంగా వుంది. ఇటీవల ఇలాంటి వైవిధ్యమైన ట్రయిలర్ను చూడలేదని అందరూ కొనియాడుతున్నారు. కాగా మొదటిగా హైదరాబాద్ లో లవ్,మౌళి ట్రైలర్ ని లాంచ్ చేసి, అదేరోజు సాయంత్రం విశాఖపట్నం లొ సంగం థియేటర్ ఇంటర్వెల్ లొ ప్రేక్షకులకి ట్రైలర్ ని స్క్రీనింగ్ చేసి వారితో సినిమా విశేషాలు పంచుకున్నారు, తరువాత రోజు పిఠాపురం వెళ్ళి దత్త పీటాన్ని దర్శించుకుని ఈ ఎలక్షన్స్ లో నిజాయితి గా వున్న వారిని గెలిపించండి.. నిజాయితిగా తీసిని సినిమా ని ఆదరించండి అంటూ అక్కడి ప్రజలకి తెలియజేశారు. అక్కడి నుంచి కాకినాడ థియోటర్ పద్మప్రియా కి , రాజమండ్ర అనుశ్రీ దియోటర్స్ లో తన ట్రైలర్ తొ హంగామా చేశారు. తదనంతరం రాజమండ్ర లో ఫేమస్ అయిన రొజ్ మిల్క్ సెంటర్ లో అభిమానుల్ని, ప్రేక్షకుల్ని కలిసి వారితో లవ్ మౌళి కబుర్లు చెప్పుకుంటూ వారితో కలిసి రొజ్ మిల్క్ ని తాగారు.. మూడవరోజు ఏలూరు ఎస్ వి సి మల్టిప్లెక్స్ లో ట్రైలర్ డైలాగ్స్ ని ప్రింట్ చేసిన టీషర్ట్స్ పంచుతూ వారికి లవ్,మౌళి ట్రైలర్ చూపించి వారి అభిప్రాయాల్ని సేకరించారు. అక్కడినుంచి గుంటూరు మైత్రి మూవీస్ వారి మల్టిప్లెక్స్ లొ హల్ చల్ చేశారు.. అక్కడి ప్రేక్షకుల కొరికతొ రెండు స్క్రీన్స్ లొ ట్రైలర్ ని ప్రదర్శించారు. అక్కడి వారితో మాట్లాడుతూ ప్రేమ గురించి వివరించారు. చివరిగా విజయవాడ రాజ్ యువరాజ్ కాంప్లెక్స్ లో ట్రైలర్ ని ప్రదర్శించి మీడియా తొ మాట్లాడుతూ.. మొట్టమొదటి సారిగా మూడు రోజులు, ఏడు సిటీస్ లో ఎనిమిది స్క్రీన్స్ లో వేరొక సినిమా ఇంటర్వెల్ లొ మా ట్రైలర్ ప్రదర్శించి రియల్ సినిమా ఆడియన్స్ ని కలిసి ట్రైలర్ మీద వారి అభిప్రాయాలు తెలుసుకునాము. దీనికి కొపరేట్ చేసిన అందరికి దన్యవాదాలు తెలిపారు హీరో నవదీప్, ఈ టూర్ హీరో నవదీప్ తో పాటు హీరోయిన్స్ ఫంకూరి గిద్వాని, భావన మరియు ఈ చిత్రం లొని పాటలకి రచన అందించిన ఫేమస్ లిరిక్ రైటర్ అనంత్ శ్రీరామ్ గారు హజరయ్యారు.

### బిగ్ బాస్ సెవెన్ గౌతమ్ కృష్ణ బర్త్ డే సెలబ్రేషన్స్



బిగ్ బాస్ 7 కంటెస్టెంట్ గౌతమ్ కృష్ణ హీరోగా వస్తున్న సోలో బాయ్. సెవెన్ హిల్స్ ప్రొడక్షన్స్ పై సెవెన్ హిల్స్ సతీష్ కుమార్ నిర్మాతగా పి. నవీన్ కుమార్ దర్శకత్వంలో వస్తున్న సినిమా సోలో బాయ్. ఇటీవలే ఈ సినిమాకి సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్ ని విడుదల చేశారు. జుడా షాండి మ్యూజిక్ అందిస్తున్న ఈ సినిమాకి ఆట సందీప్ కొరియోగ్రాఫర్ గా వ్యవహరిస్తున్నారు. నేడు గౌతమ్ కృష్ణ పుట్టినరోజు సందర్భంగా మూవీ టీం పుట్టినరోజు వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఈవెంట్లో హీరో గౌతమ్ కృష్ణ, హీరో ఫాదర్ మనోజ్ గారు, సెవెన్ హిల్స్ సతీష్ గారు, డైరెక్టర్ నవీన్ కుమార్ గారు, అనిత చౌదరి గారు, కమెడియన్ భద్రం, పింగ్ పాంగ్( సూర్య ) పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనిత చౌదరి గారు మాట్లాడుతూ : నన్ను అమ్మగా, అక్కగా, చెల్లిగా, వదినగా అన్ని పాత్రల్లోనూ ఆదరించిన ప్రేక్షకులకు ప్రత్యేక కృతజ్ఞతలు. ముందుగా గౌతమ్ కృష్ణకి పుట్టినరోజు శుభాకాంక్షలు. ఈ సినిమాలో గౌతమ్ కి తల్లి పాత్రలో చేస్తున్నాను. ప్రేక్షకుల సినిమా ఆదరించి మంచి సక్సెస్ చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. హీరో గౌతమ్ కృష్ణ మాట్లాడుతూ : నా పుట్టినరోజు పూట మూవీ టీం ఇలా ఈవెంట్ చేయడం చాలా ఆనందంగా ఉంది. అన్న ఇలా నాకు ఒక టీం ఉంది నవీన్ అనే ఒక కొత్త డైరెక్టర్ ఉన్నాడు అనగానే కథ విని సింగిల్ సిట్టింగ్లో కథను ఓకే చేశారు సెవెన్ హిల్స్ సతీష్ కుమార్ అన్న. ఈ టీమ్ అందరూ కూడా సినిమా మీద ఇష్టంతో పని చేసినవారే. బడ్జెట్ విషయంలో కూడా ఎక్కడ కాంప్రమైజ్ అవ్వకుండా మంచి కంటెంట్ ని తీసుకొస్తున్నాం. అదేవిధంగా అనితా చౌదరి గారు, పోసాని కృష్ణ మురళి గారు ఈ సినిమాలో నటించడానికి ఒప్పుకోవడం వారికి కూడా ప్రత్యేక కృతజ్ఞతలు. నా ఫస్ట్ సినిమా నుంచి, బిగ్ బాస్ జర్నీ నుంచి ఇప్పటివరకు నన్ను సపోర్ట్ చేస్తున్న అందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. అతి త్వరలో టీజర్, ట్రైలర్, సాంగ్స్ తో మీ ముందుకు వస్తాం. ప్రేక్షకులు అందరూ ఈ సినిమాని ఆదరించి మంచి సక్సెస్ చేయాలని కోరుకుంటున్నాను అన్నారు.



## అక్క, వదిన ఏ పాత్ర అయినా ఓకే?

శరత్ కుమార్ కుమార్తె వరలక్ష్మి కోలీవుడ్ లో పెద్ద హీరోయిన్ అవ్వాలని ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. కానీ పరిశ్రమ ఆమెని విలనీగా గుర్తించింది. హీరోయిన్ గా కంటే ప్రతి నాయకురాలిగా ఆమె గొప్పగా సూటవు తుందని భావించి పరిశ్రమ ఆ రకమైన అవకాశాలతో ప్రోత్సహిస్తుంది. అమ్మడికి హీరోయిన్ గా కంటే ఎక్కువ గుర్తింపు ఆ తరహా పాత్రలతోనే వచ్చిందన్నది వాస్తవం. దీంతో టాలీవుడ్ లోనూ మొన్నటివకూ అదే తరహా పాత్రలు పోషించింది. అయితే ఈ మధ్య కాలంలో పంథా మార్చినట్లు కనిపిస్తోంది. పాజిటివ్ రోల్స్...మెయిన్ లీడ్స్ లోనూ నటిస్తోంది. అయితే ఇలాంటి పాత్రలు ప్రతీసారి రావడం కష్టం. ఇవన్నీ వరలక్ష్మి ఇమేజ్ మీద ఆధారపడి చేసే పాత్రలు. ఫాంలో ఉన్నంత కాలం బండి బాగానే ముందుకెళ్తుంది. అవకాశాలు తగ్గిన సమయంలో పరిస్థితి ఏంటి? అంటే వరలక్ష్మి అన్ని రకాలుగా సిద్దపడే టాలీవుడ్ లో లాంచ్ అయినట్లు తెలుస్తోంది. అక్క..వదిన అలాంటి పాత్రలైనా ఎలాంటి సమస్యా లేదంటోంది. 'ఇప్పటి వరకూ అలాంటి పాత్రలు రాకపోవడం వల్లే చేయలేదు గానీ.. వస్తే ఎందుకు వదలుకుంటాను. అలాంటి పాత్రలు చేయటానికి కూడా నాకు అభ్యంతరం లేదు. నా దృష్టిలో ఏదైనా పనే! అది చిన్నది కావచ్చు.. పెద్దది కావచ్చు.. ఎప్పుడూ నటిగా నా పరిధిని పెంచుకోవటానికి ప్రయత్నిస్తూ ఉంటా. భాష గురించి ఏ రోజు ఆలోచించలేదు అంది. ఇంట్రెస్టింగ్ గా అనిపించే పాత్ర ఏ భాష నుంచి వచ్చినా చేసుకుంటూ వెళ్లిపోతున్నా. హిందీ నుంచి చాలా అవకాశాలు వచ్చాయి. కానీ ఏదీ ఆసక్తిగా అనిపించకపోవడంతో అక్కడ ఇంకా సినిమాలు చేయలేదు' అని అంది. ఇప్పటికే 'హనుమేన్' సినిమాలో అక్క పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. ఆ సినిమా పాన్ ఇండియాలో సంచలన విజయం సాధించింది. 300 కోట్ల వసూళ్లతో బాక్సాఫీస్ ని షేక్ చేసిన చిత్రం. ఆ రకంగా వరలక్ష్మి కెరీర్ లో తొలి పాన్ ఇండియా చిత్రమదే అనడంలో ఎలాంటి సందేహం లేదు.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044